# భారత శక్తి®


Published from Hyderabad, Kadapa, Guntur, Kurnool, Khammam, Vijayawada & Warangal

సంపుటి - 20 | సంచిక - 95 | హైదరాబాద్ | శనివారం 27-09-2025 | పేజీలు : 12 | వెల : 1.00




11లో

జూబ్లీహిల్స్‌లో మనం భారీ మెజార్టీతో గెలుపొందే అవకాశం: కేసీఆర్



12లో

## రోడ్లపై పరుగులు తీస్తున్న
# దోపిడీ చక్రాలు
### సామాన్యుల గుండెల్లో రగులుతున్న ఆవేదనా మంటలు..

ప్రజల జీవితాల్లో ప్రయాణం ఒక భాగమై పోయింది.. చుట్టాలింటికే వెళ్లాలన్నా, సొంత ఊళ్లకు వెళ్లాలన్నా, తీర్థయాత్రలకు వెళ్లాలన్నా ప్రయాణ సాధనాలు ఎంతో ముఖ్యం.. పూర్వాశ్రమంలో నడుస్తూనే మైళ్లకు మైళ్ళు ప్రయాణం చేసేవారంట.. కొంతమంది బండ్లు కట్టుకుని ప్రయాణాలు సాగించేవాళ్ళు.. ఆ తరువాత ఇతరత్రా ప్రయాణ సాధనాలు అందుబాటులోకి వచ్చాక.. జర్నీ అనేది సులభమైపోయింది.. ఈ క్రమంలో ప్రభుత్వ ఆధ్వర్యంలో నడిచే ఆర్.టి.సి. సంస్థ పేదోళ్ల ప్రయాణ సాధనంగా గణతికెక్కింది.. తక్కువ ఖర్చుతో ఎక్కడికైనా ప్రయాణం చేసే వెసులుబాటు కలిగింది.. రైళ్లు, ఫ్లైట్స్ లు ఉన్నా.. ఆర్.టి.సి. అనేది ఒక ఆత్మీయబంధంగా మారిపోయింది.. కాలానుగుణంగా ప్రైవేట్ సంస్థలు బస్సులు నడపడం మొదలుపెట్టాయి.. ఈ ప్రైవేట్ సంస్థలకు అనుమతులు ఇవ్వడం మొదలుపెట్టింది ప్రభుత్వం.. బాగానే వుంది.. కొన్ని విధి విధానాలు పాటిస్తూ.. చట్టబద్ధంగా నడుపుకుంటే పర్వాలేదు.. కానీ రాను రాను ప్రైవేట్ ట్రావెల్స్ దోపిడీ పర్వానికి తెరలేపాయి.. కారణం ఏమిటంటే తగినన్ని ప్రభుత్వ బస్సులు అందుబాటులో లేకపోవడంతో ప్రయాణీకులు ప్రైవేట్ ట్రావెల్స్ వైపు మొగ్గుచూపసాగారు.. దీనిని ఆసరాగా తీసుకుని ఇష్టమొచ్చినట్లుగా ప్రైవేట్ యాజమాన్యం ప్రయాణికులను దోచుకోవడం మొదలు పెట్టారు.. మరి పండుగ సీజన్ లో అయితే ఈ దోపిడీ గురించి ఎంత చెప్పకున్నా తక్కువే అవుతుంది..

## నేటి భారతం

- తప్పు చేయాలి అనుకున్న వారు దేనినీ లెక్కచేయరు..
- చట్టం, న్యాయం, నిబంధనలు అన్న పదాలు వీరి నిఘంటువులో ఉండవు..
- అక్రమంగా సంపాదించించడం.. జీవితాన్ని ఎంజాయ్ చెయ్యడం..
- ఎదుటివారు ఏమైనా వీరికి సంబంధం ఉండదు..
- సమాజం నాశనం అయినా వీరికి పట్టింపు ఉండదు.. తనవారు అనే భావన కూడా ఉండదు..
- ఎందుకంటే దేవుడు ఉన్నాడు అనే విషయం కూడా వీరు గుర్తుపెట్టుకోరు..
- అందుకే పాప పుణ్యాలు, స్వర్గం, నరకం, మోక్షం, లాంటివి వీరు నమ్మరు..
- పోతే పోతాం.. ఉంటే ఉంటాం.. బ్రతికినన్నాళ్ళు ఖుషీగా బ్రతికేద్దాం.. ఇదే వీరి ఎజెండాగా ఉంటుంది..
- దైవాన్ని నమ్మని వాళ్లకి పాపభీతి కూడా ఉండదు..
- కానీ వీరికి తెలియని విషయం ఏమిటంటే నరకం అనేది ఎక్కడో ఉండదు..
- వీళ్ళు చేసిన పాపాలకు ఇక్కడే అనుభవిస్తారు.. అదే దైవం అంటే.. ఈ నిజం గ్రహించాలి..

- కొండల్ వేముల

## రాష్ట్ర హోదా కోసం
# లడఖ్‌లో అల్లర్లు..

- వాంగ్‌చుక్ ప్రకటనలతో లేహ్‌లో హింసాత్మక ఘటనలు జరిగాయన్న కేంద్రం
- వాంగ్‌చుక్‌కు చెందిన 'ది స్టూడెంట్స్ ఎడ్యుకేషనల్ అండ్ కల్చరల్ మూవ్‌మెంట్ ఆఫ్ లడఖ్' రిజిస్ట్రేషన్ రద్దు
- లడఖ్ ఆందోళనలకు తానే కారణమని కేంద్రం చెప్పడాన్ని ఖండించిన వాంగ్‌చుక్



11లో



11లో

# వర్క్ ఫ్రమ్ హోమ్ ఇవ్వండి
### హైదరాబాద్ ఐటీ కంపెనీలకు పోలీసుల సూచన

- బంగాళాఖాతంలో అల్పపీడనంతో హైదరాబాద్‌లో భారీ వర్షాలు
- నిన్న రాత్రి నుంచి నగరంలో ఎడతెరిపిలేని వాన
- చెరువులను తలపిస్తున్న ప్రధాన రహదారులు, భారీగా ట్రాఫిక్ జామ్‌లు

రేపు దేశవ్యాప్తంగా బీఎస్ఎన్ఎల్
## 4జీ సేవలు ప్రారంభం

- సేవలను ప్రారంభించనున్న ప్రధాని నరేంద్ర మోదీ
- ఇది క్లౌడ్ ఆధారిత నెట్ వర్క్ అని కేంద్ర మంత్రి వెల్లడి
- భవిష్యత్ అవసరాలకు తగినట్లు 5జీకి సులువుగా అప్ గ్రేడ్ కావొచ్చన్న మంత్రి





11లో

# ఏపీలో ఉద్యోగాల జాతర
## మౌలిక వసతుల్లో మేం నంబర్ 2
### అసెంబ్లీలో చంద్రబాబు ప్రసంగం

- కూటమి ప్రభుత్వంలో 15 నెలల్లో 4.71 లక్షల ఉద్యోగాలు ఇచ్చామన్న సీఎం చంద్రబాబు
- రాష్ట్రంలో రూ.1.5 లక్షల కోట్ల విలువైన హైవే పనులు
- 2026 ఆగస్టు నాటికి భోగాపురం ఎయిర్‌పోర్టు నిర్మాణం పూర్తి
- ఉద్యోగాల వివరాలతో త్వరలో ప్రత్యేక పోర్టల్ ఏర్పాటు



11లో



## ముఖ్యమంత్రి మహిళా రోజ్‌గార్ యోజన
### బటన్ నొక్కి నిధులు విడుదల చేసిన ప్రధాని మోదీ

- బీహార్‌లో ముఖ్యమంత్రి మహిళా రోజ్‌గార్ యోజన ప్రారంభం
- తొలి దశలో 75 లక్షల మంది మహిళలకు ఆర్థిక సాయం

11లో

# దసరా ఎఫెక్ట్...
### హైదరాబాద్-విజయవాడ హైవేపై పెరిగిన రద్దీ

- దసరా సెలవులతో ఊరి బాటపట్టిన హైదరాబాద్ వాసులు
- సొంతూళ్లకు జనం.. వాహనాలతో కిక్కిరిసిన జాతీయ రహదారి
- పంతంగి టోల్ ప్లాజా వద్ద నెమ్మదిగా కదులుతున్న వాహనాలు
- చౌటుప్పల్, పెద్దకాపర్తి, చిట్యాల వద్ద అధిక రద్దీ
- ప్రయాణికులతో కిటకిటలాడుతున్న నగరంలోని ప్రధాన బస్టాండ్లు



11లో

# సంపాదకీయ

## ఇజ్జత్ తీసుకుంటున్న ట్రంప్

2024లో జరిగిన అమెరికా అధ్యక్ష ఎన్నికల తర్వాత డొనాల్డ్ ట్రంప్ మరోసారి అధ్యక్షుడిగా ఎన్నికయ్యాడు. దీంతో అమెరికన్ల పరిస్థితి పెనం పైనుంచి పొయ్యిలో పడినట్లయింది. పాలన పిచ్చోడి చేతిలోకి చేరింది. ఎప్పుడు ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటాడో తెలియడం లేదు. అమెరికా ఫస్ట్ అంటూ వారికి మేలు కన్నా కీడే ఎక్కువ చేస్తున్నాడు. అమెరికన్ల ఉద్యగాలు భారతీయులు కొట్టేస్తున్నారన్న అక్కసుతో మొదట భారతీయులను ఉద్యోగాల్లోకి తీసుకోవద్దని కంపెనీలకు హుకూం జారీ చేశారు. తాజాగా హెచ్?1బీ వీసాల చార్జీలు లక్ష డాలర్లకు పెంచాడు. మరుసటి రోజే ఈ రూల్ కొత్తవారికే అని సవరించాడు. తాజాగా హెచ్?1బీ లాటరీ విధానంలోనూ మార్పు చేయడానికి సన్నాహాలు చేస్తున్నాడు. ఈ కొత్త ప్రతిపాదనలు ఉన్నత నైపుణ్యం ఉన్న విదేశీ నిపుణుల ఎంపికకు ప్రాధాన్యం ఇవ్వడంతోపాటు, స్థానిక అమెరికన్ ఉద్యోగులకు మెరుగైన అవకాశాలు కల్పించే లక్ష్యంతో రూపొందుతున్నాయి. ఈ సంస్కరణలు లాటరీ విధానాన్ని సమూలంగా మార్చడం, వేతన స్థాయి ఆధారంగా దరఖాస్తులను వర్గీకరించడం వంటి కీలక అంశాలను కలిగి ఉన్నాయి. డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ (డీహెచ్‌ఎస్) ప్రస్తుత లాటరీ విధానాన్ని తొలగించి, ఉన్నత నైపుణ్యం గల విదేశీ నిపుణులను ఆకర్షించేందుకు కొత్త విధానాన్ని ప్రవేశపెట్టాలని యోచిస్తోంది. ఈ కొత్త విధానం కింద దరఖాస్తుదారుల వేతన స్థాయిని ఆధారంగా చేసుకుని నాలుగు వర్గాలుగా (లెవల్?1 నుంచి లెవల్4) విభజించి, ఉన్నత వేతనం పొందే అభ్యర్థులకు ప్రాధాన్యం ఇవ్వనున్నారు. ఈ చర్య ద్వారా అమెరికన్ ఉద్యోగులకు పోటీని తగ్గించి, అధిక నైపుణ్యం గల విదేశీయులను మాత్రమే ఆకర్షించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. కొత్త నిబంధనలు 2026 ఆర్థిక సంవత్సరం నుంచి అమల్లోకి వస్తే, హెచ్?1బీ ఉద్యోగులకు చెల్లించే వేతన వ్యయాలు గణనీయంగా పెరుగుతాయని డీహెచ్‌ఎస్ అంచనా వేసింది. 2026లో ఈ వ్యయం 502 మిలియన్ డాలర్లకు చేరుతుందని, ఆ తర్వాత 2027లో 1 బిలియన్ డాలర్లు, 2028లో 1.5 బిలియన్ డాలర్లు, 2029లో 2 బిలియన్ డాలర్లకు పెరిగే అవకాశం ఉందని అంచనా వేసింది. ఈ పెరుగుదల అమెరికా ఆర్థిక వ్యవస్థపై, ముఖ్యంగా టెక్నాలజీ, ఇంజనీరింగ్ రంగాలపై గణనీయమైన ప్రభావం చూపనుంది. ఈ సంస్కరణలను 2026 నుంచి అమలు చేయడానికి ప్రణాళికలు రూపొందుతున్నాయి. అయితే, ఈ మార్పులు అమల్లోకి రావడానికి ముందు ఫెడరల్ రిజిస్ట్రార్ ద్వారా ప్రజల నుంచి అభిప్రాయాలు సేకరించడం, రాజకీయ, ఆర్థిక సవాళ్లను అధిగమించడం అవసరం. ముఖ్యంగా, ఈ సంస్కరణలు అమెరికన్ కంపెనీలు, విదేశీ నిపుణుల ఆకర్షణపై ఎలాంటి ప్రభావం చూపుతాయనేది కీలక చర్చనీయాంశంగా ఉంది. హెచ్?1బీ వీసా సంస్కరణలు అమెరికా ఆర్థిక వ్యవస్థలో నైపుణ్యం ఆధారిత ఉద్యోగాలను మెరుగుపరచడం, స్థానిక ఉద్యోగులకు ప్రాధాన్యం ఇవ్వడం లక్ష్యంగా కనిపిస్తున్నాయి. అయితే, ఈ మార్పులు అమలు చేయడంలో వేతన వ్యయాల పెరుగుదల, కంపెనీలపై ఆర్థిక భారం, విదేశీ నిపుణుల ఆకర్షణలో సమతుల్యతను కాపాడటం కీలకం. ఈ ప్రతిపాదనలు విజయవంతంగా అమలైతే, అమెరికా శ్రామిక శక్తిలో నైపుణ్యం ఆధారిత మార్పులకు బాటలు వేయవచ్చు. మరో వైపు మెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, సెప్టెంబర్ 19, 2025న హెచ్?1బీ వీసాలకు ఏడాదికి లక్ష డాలర్ల ఫీజు విధించే ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌పై సంతకం చేశారు. ఇది ముఖ్యంగా టెక్ రంగంలోని భారతీయ ?రఐటీ కంపెనీలపై దెబ్బ తీసింది. అయితే, 24 గంటల్లోనే వైట్ హౌస్ ప్రకటన విడుదల చేసి, ఈ ఫీజు కేవలం కొత్త అప్లికేషన్లకు మాత్రమే వర్తిస్తుందని, ఇప్పటికే ఉన్న వీసాలు లేదా రెన్యూవల్స్‌కు కాదని వివరించింది. తర్వాత ఒక్కసారి చెల్లిస్తే సరిపోతుందని పేర్కొంది. ఈ మార్పు టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) వంటి కంపెనీలు అమెరికాలో ఆధారంగా ఉన్న హెచ్?1బీ ప్రోగ్రామ్‌పై ఆధారపడటం వల్ల వచ్చిందని అంచనా. టీసీఎస్ 2025లో 5 వేలకి పైగా హెచ్?1బీ వీసాలు పొందింది, ఇది అమెరికన్ టెక్ జాయింట్స్‌తో పోటీ పడుతున్నది. ట్రంప్ హెచ్?1బీ వీసా చార్జీల నిర్ణయం తర్వాత, టాటా గ్రూప్‌కు చెందిన ఎయిర్ ఇండియా, 46 బిలియన్ డాలర్ల విలువైన బోయింగ్ 787 డ్రీమ్‌లైనర్‌ల కొనుగోలు ఒప్పందాన్ని రద్దు చేసింది. ఇది 10 లక్షల మందికి ఉద్యోగాలు సృష్టించేదని అంచనా. రద్దుకు మూడు కారణాలు చూపింది. మొదటిది సేఫ్టీ ? జూన్ 2025లో జరిగిన బోయింగ్ 787 ప్రమాదం (అహ్మదాబాద్‌లో 240 మంది మరణాలు) తర్వాత డ్రిమ్‌లైనర్‌ల సురక్షితతపై సందేహాలు పెరిగాయి. రెండోది క్వాలిటీ ? బోయింగ్‌లో డీఐఈ (డైవర్సిటీ, ఈక్వాలిటీ, ఇంక్లూజన్) పాలసీలు క్వాలిటీని దెబ్బతీస్తున్నాయని టాటా వాదన. మూడోది జియోపాలిటిక్స్ ? ట్రంప్ 50% టారిఫ్‌లు విధించడం, అమెరికా వ్యాపారం భారత్‌కు లాభదాయకం కాదని. ఇది అమెరికాకు పెద్ద దెబ్బ, ఎందుకంటే ఇతర కంపెనీలు కూడా ఇదే కారణాలు చెప్పి ఒప్పందాలు రద్దు చేయవచ్చు. ఇదే సమయంలో అమెరికాలోని అమెజాన్, గూగుల్, ఆపిల్, మైక్రోసాఫ్ట్ వంటి టెక్ దిగ్గజాలు హెచ్?1బీ మార్పుకు వ్యతిరేకంగా స్పందించాయి. అమెజాన్ 10 వేలకుపైగా హెచ్?1బీ వీసాలు పొందిన అగ్రస్థానంలో ఉంది. ఈ కంపెనీలు ఉద్యోగులకు 'సెప్టెంబర్ 21 ముందు అమెరికాకు తిరిగి వచ్చేయండి' అని మెమోలు జారీ చేశాయి, లేకపోతే రీ?ఎంట్రీ డినైల్ అవుతుందని హెచ్చరించాయి. వాటి భారతీయ ఉద్యోగులు దేశం వదిలేసి భారత్‌లోనే జీసీసీ(గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్స్) పెట్టుకుంటామని హానికర పరిణామాలు హెచ్చరించాయి. ఇది ట్రంప్‌కు దిగిరాక తప్పలేదు, ఎందుకంటే ఈ కంపెనీలు అమెరికా ఎకానమీకు కీలకంట్రంప్‌లు భారత్‌తో వాణిజ్య సంబంధాలు బలోపేతం చేయాలని ఆహ్వానించినప్పటికీ, పీయూష్ గోయల్‌ను పంపకుండా కేంద్రం అతడినే పంపింది. తాత్కాలికంగా భారత్‌కు దెబ్బ తగినప్పటికీ, దీర్ఘకాలంలో అమెరికాకే నష్టం. భారత్ ఏ?1ఆపై ఆధారపడకుండా ఆత్మనిర్భర్‌గా మారుతోంది, ఇది ట్రంప్ పునరాలోచనకు కారణం. ఆత్మనిర్భర్ భారత్ చొరవలో భారత్ స్వయం సమృద్ధి వైపు అడుగులు వేస్తోంది. డీఆర్డీవో 'ప్రాజెక్ట్ కుశా' (ఎస్?500 లెవెల్ ఎయిర్ డిఫెన్స్) అభివృద్ధి చేస్తోంది, 2028 నాటికి డెప్లాయ్ అవుతుంది. డ్రోన్స్.. భార్గవాస్త్ర (స్వార్మ్ డ్రోన్ న్యూట్రలైజేషన్) 2025లో టెస్ట్ అవ్వగా, డీ4 అంటీ?డ్రోన్ సిస్టమ్ పాకిస్తాన్ కాన్ఫ్లిక్ట్‌లో విజయవంతమైంది. యాంటీ?డ్రోన్ టెక్, లేజర్ వెపన్స్ టీపీసీఆర్?2025లో భాగం. సబ్‌మెరైన్స్: 80% ఇండిజినస్ టెక్‌తో అభివృద్ధి. ఎలక్ట్రో మాగ్నటిక్ ఏర్‌క్రాఫ్ట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ (ఈఎంఏఎల్ ) యుద్ధ నౌకలకు. శాటిలైట్ టెక్‌తో అమెరికా ఆధిపత్యాన్ని సవాల్ చేస్తోంది. ఇవి అమెరికా ఆంక్షలు విధిస్తే అమెరికాకే తీవ్ర నష్టం కలిగిస్తాయి. ట్రంప్ హెచ్?1బీ మార్పు భారత?అమెరికా సంబంధాల్లో ఒక మలుపు తిరిగింది, కానీ ఇది భారత్ ఆత్మనిర్భరతను వేగవంతం చేస్తోంది. టాటా రద్దు, టెక్ హెచ్చరికలు అమెరికా ఎకానమీకు హెచ్చరిక.

# అఖండ ఆన్ ఫైర్

విజయవాడ, సెప్టెంబర్ 26, (భారత శక్తి):
హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఏదో కొంత ఫ్రస్టేషన్ లో ఉన్నట్లు కనిపిస్తుంది. ఆయన సినీ ఇండ్రస్ట్రీలో తనకంటే జనసేన అధినేత పవన్ కల్యాణ్ కు ఎక్కువ ప్రాధాన్యత లభిస్తుందని ఆయన కొంత అసహనం వ్యక్తం చేస్తున్నట్లు అనిపిస్తుంది. ఎందుకంటే నందమూరి బాలకృష్ణ అసెంబ్లీ సమావేశాలకు హాజరు కావడం చాలా తక్కువ. ఆయనకు రాజకీయాలకంటే సినిమాలకే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తారు. అయితే గత కొద్ది రోజుల నుంచి నందమూరి బాలకృష్ణ శాసనసభ సమావేశాలకు హాజరవుతున్నారు. ఆయనలో ఉన్న కోపాన్ని సమావేశాల్లో వెళ్లగక్కారు. తనలో దాచిపెట్టుకున్న అసహనాన్ని సభలో వెళ్లగక్కేందుకు బాలకృష్ణ ఏమాత్రం వెనకాడ లేదు. నిజానికి నందమూరి బాలకృష్ణ ఏదున్నాసూటిగా మాట్లాడతారంటారు. ఆయన అభిమానుల విషయంలోనూ అదే రేంజ్ లో తన అభిమానాన్ని కానీ, తన అసహనాన్నివ్యక్తం చేస్తారు. కొన్నిసార్లు అభిమానులపై చేయి చేసుకుని వివాదలో చిక్కుకున్నారు. అలాంటి నందమూరి బాలకృష్ణ ఈరోజు అసెంబ్లీ సమావేశాల్లో చిరంజీవి, జగన్ పై తీవ్ర వ్యాఖ్యలుచేయడం కూడా అదే కారణమని తెలుగుదేశం పార్టీ నేతలు అభిప్రాయపడుతున్నారు. అందుకే జనసేనకు చెందిన మంత్రి కందుల దుర్గేష్



పై కూడా ఆయన మండిపడ్డారు. అలాగే కామినేని శ్రీనివాస్ తీరుపై కూడా నందమూరి బాలకృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు. అందుకు కారణాలు కూడా ఉన్నాయి. నందమూరి బాలకృష్ణ రాజకీయంగా ఎలాంటి పదవి కోరుకోరు. కానీ తనకు ప్రాధాన్యత కోరుకోవడంలో మాత్రం ముందుంటారు. అదే ఈరోజు జరిగింది. శాంతి భద్రతల విషయంలో అసెంబ్లీలో జరిగిన చర్చలో కామినేని శ్రీనివాస్ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో నాటి ముఖ్యమంత్రి జగన్ ను సినీ ప్రముఖులు కలిసేందుకు వచ్చారని, అయితే అప్పుడు జగన్ అపాయింట్ మెంట్ ఇవ్వకపోవడంతో ఇంటికి వచ్చిన సినీ ప్రముఖులు నాటి సినీ ఫొటోగ్రఫీ మంత్రి పేర్ని నానికి చెప్పారు. తర్వాత తాను ఇంతమందిని తీసుకు వస్తే ఎందుకు ఆయన కలవడం లేదని గట్టిగా అడిగిన తర్వాత జగన్ అపాయింట్ మెంట్ ఇచ్చారని కామినేని శ్రీనివాస్ తఅన్నారు. దీనికి నందమూరి బాలకృష్ణ మాట్లాడుతూ కామినేనిశ్రీనివాస్ అసెంబ్లీలో అబద్ధాలు చెబుతున్నారన్నారు. చిరంజీవి గట్టిగా మాట్లాడితే నాడు సైకో జగన్ అపాయింట్ మెంట్ ఇచ్చారనడం అబద్ధమని తెలిపారు. చిరంజీవి కాదు గదా ఎవరూ అడగలేదని నందమూరి బాలకృష్ణ గట్టిగా అన్నారు. చుక్కలు చూపిస్తున్నారుగా తొమ్మిదో ప్లేస్ లోనా? అలాగే ఫిలిం డెవలెప్ మెంట్ కోసం జాబితాను తయారు చేయాలని తనకు ఒక ఆహ్వాన పత్రం వచ్చిందని, అందులో తన పేరును తొమ్మిదో సంఖ్యలో ఉందని నందమూరి బాలకృష్ణ అన్నారు. నా పేరును తొమ్మిదో ప్లేస్ లో చేర్చిందెవరు? మమ్మల్ని గౌరవించరా? అంటూ ప్రస్తుత టూరిజం సినిమా టోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ ను నేరుగా సభలో ప్రశ్నించారు. బాలయ్య సభలో ఇలా వ్యవహరించడానికి తనలో ఇన్నాళ్లు దాచుకున్న బాధను అసెంబ్లీలో వెళ్లగక్కారన్నారు. తాను పవన్ కల్యాణ్ కంటే రాజకీయంగా, సినీరంగలో సీనియర్ నని నందమూరి బాలకృష్ణ చెప్పీ చెప్పకుండానే సభలో ఉన్న అందరికీ చెప్పే ప్రయత్నం చేశారని సభలో ఉన్న ఎమ్మెల్యేలు చర్చించుకుంటును?నారు.

# కొత్తగా కారవాన్ పార్క్

విశాఖపట్టణం, సెప్టెంబర్ 26, ( (భారత శక్తి):
రాష్ట్రంలో పర్యాటక రంగం అభివృద్ధి కోసం ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. అందులో భాగంగా ఏజెన్సీ ప్రాంతాలలో కారవాన్ పార్కుల ఏర్పాటుకు ఆలోచనలు చేస్తోంది. ఈ క్రమంలోనే అల్లూరి జిల్లా లంబసింగి వద్ద కారవాన్ పార్క్ ఏర్పాటు కోసం ప్రయత్నాలు మొదలయ్యాయి. ఇప్పటికే తాజంగి సమీపంలో భూమిని గుర్తించగా.. పర్యాటక శాఖ సీనియర్ అధికారులు ఇటీవల ఈ ప్రాంతంలో పర్యటించి కారవాన్ పార్కు ఏర్పాటు సాధ్యాసాధ్యాలను పరిశీలించారు. కారవాన్ పార్కుల ద్వారా పర్యాటకులను ఆకర్షించడమే కాకుండా స్థానికంగా ఉపాధి అవకాశాలు పెంచాలనేది ప్రభుత్వం ఉద్దేశం. ఏపీలో పర్యాటక రంగం అభివృద్ధి కోసం ప్రభుత్వం కొత్త ఆలోచనలు చేస్తోంది. అందులో భాగంగా కారవాన్ పార్కుల ఏర్పాటు తెరపైకి వచ్చింది. ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాలలో కారవాన్ పార్కుల ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. ఇక ఆంధ్రా కశ్మీర్‌గా పేరొందిన లంబసింగి కి పెద్ద సంఖ్యలో పర్యాటకులు వస్తుంటారు. ముఖ్యంగా ఈ వానకాలంలో లంబసింగి అందాలు కొత్త రూపు సంతరించుకుంది. ఈ అందాలను చూడటానికి, ఆస్వాదించడానికి ప్రకృతి ప్రేమికులు ఎక్కడెక్కడి నుంచో వస్తుంటారు. ఈ నేపథ్యంలో లంబసింగిని మరింత అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది. అందులో భాగంగా లంబసింగిలో పర్యాటకులను ఆకర్షించేందుకు కారవాన్ పార్కు ఏర్పాటు చేయాలని ప్రణాళికలు రచించింది.
ఈ నేపథ్యంలో కలెక్టర్ దినేష్ కుమార్ ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. లంబసింగిలో కారవాన్ పార్క్ ఏర్పాటు కోసం తాజంగి సమీపంలోని ఒక ఎకరా ప్రభుత్వ భూమిని అధికారులు కేటాయించారు. ఈ నేపథ్యంలో ప్రతిపాదిత స్థలాన్ని ఏపీ పర్యాటక శాఖ సీనియర్ ప్రాజెక్టు అధికారులు ఇటీవల పరిశీలించారు. కారవాన్ పార్కు ఏర్పాటుకు ఉన్న సాధ్యాసాధ్యాలను పరిశీలించారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఎంపిక చేసిన ప్రాంతాల్లో కారవాన్ పార్కులు ఏర్పాటు చేయాలనే ఆలోచనలో ఉన్నారు. ఏజెన్సీలో కారవాన్ పార్కుల ఏర్పాటు కోసం మొత్తం ఐదు ప్రాంతాలను గుర్తించినట్లు కలెక్టర్ వెల్లడించారు. పాడేరు డివిజన్‌లో మూడు చోట్ల, రంపచోడవరంలో



రెండుచోట్ల కారవాన్ పార్కుల ఏర్పాటు కోసం స్థలాలు గుర్తించామని తెలిపారు. అలాగే అల్లూరి జిల్లాలో మొత్తం 147 హోంస్టేలు ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ వివరించారు. మరోవైపు వివిధ రాష్ట్రాలలో అమలవుతున్న కారవాన్ టూరిజం పాలసీలను అధ్యయనం చేసిన తర్వాత ఏపీ ప్రభుత్వం కారవాన్ టూరిజం పాలసీ తేసుంది. కారవాన్ టూరిజం పాలసీలో భాగంగా కారవాన్ పార్కులు ఏర్పాటు చేయనున్నారు. అరకు , భీమిలి వంటి ఏజెన్సీ ప్రాంతాల్లో వీటిని ఏర్పాటు చేస్తారు. గతంలో ఎన్నడూ చూడని ప్రాంతాలకు కూడా సందర్శకులను తీసుకువెళ్లేలా ఈ కారవాన్ పార్కులు ఉపయోగపడతాయని అధికారులు చెప్తున్నారు. కావాలనుకున్నప్పుడు విశ్రాంతి తీసుకునేలా ఈ వాహనాలు ఏర్పాటు చేస్తారు. ఇందులో వసతి సౌకర్యాలు, పార్కింగ్ స్థలం ఏర్పాటు చేయనున్నారు. వాకింగ్ ట్రాక్‌లు, సిట్-అవుట్, బ్యాడ్మింటన్ కోర్టులు వంటి ప్రదేశాలు, తాగునీరు, విద్యుత్ వంటి ప్రాథమిక సౌకర్యాలు అందుబాటులో ఉంచుతారు. అడవులలోని సుందరమైన ప్రదేశాలు, ప్రాంతాలకు సమీపంలో ఈ కారవాన్ పార్కులను అభివృద్ధి చేస్తారు.

# కోళ్లలతో నిండిపోయిన పోలీస్ స్టేషన్

ఏలూరు, సెప్టెంబర్ 26, (భారత శక్తి):
పశ్చిమగోదావరి జిల్లా ఆకివీడు పోలీస్ స్టేషన్ కోడిపుంజులతో నిండిపోయింది. కోడిపుంజుల కొక్కొరొక్కో శబ్ధాలతో ఆకివీడు పోలీస్ స్టేషన్ మార్మోగింది. దీంతో స్టేషన్‌కు వచ్చిన వారంతా ఈ దృశ్యాన్ని స్టేషన్‌కు వెళ్తే మాత్రం కోడిపుంజులు దర్శనమిస్తున్నాయి. కొక్కొరొక్కో అనే శబ్ధాలతో పోలీస్ స్టేషన్ ప్రాంగణం మార్మోగుతోంది.. అదేంటీ పోలీస్ స్టేషన్‌లో కోడిపుంజులు ఏం చేస్తున్నాయనేదీ తెలుసుకోవాలంటే పూర్తి కథనంలోకి వెళ్లాల్సిందే. పశ్చిమగోదావరి జిల్లా.. అతిథి గౌరవాలకు, సంక్రాంతి పండగ శోభకు పెట్టింది పేరు. ఇక కోడిపందేల గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. సంక్రాంతి పండుగ మూడు రోజులు బరిలోకి దిగి కోడి తొడకొట్టాల్సిందే. ఈ నేపథ్యంలో ఈ ప్రాంతంలో కోడిపుంజుల పెంపకం ఎక్కువ. అయితే ఈ మధ్యకాలంలో జిల్లాలో కోడిపుంజుల చోరీలు మొదలయ్యాయి. ఆకివీడు , చెరుకుమిల్లి, అయిభీమవరం, పెదకాపవరం, కాళ్ల ఉండి మండలాల పరిధిలో గత కొన్ని రోజులుగా మేలు జాతి రకపు కోడి పుంజులు దొంగతనానికి గురయ్యాయి. ఈ నేపథ్యంలో కోడి పుంజుల పెంపకందారులు తమ కోడిపుంజులను




ఆసక్తిగా గమనించారు. అయితే గత కొంతకాలంగా ఈ ప్రాంతంలో కోడిపుంజుల చోరీలు జరుగుతున్నాయి. దీనిపై కోడిపుంజుల పెంపకందారులు ఫిర్యాదు చేశారు. ఈ కేసు విచారణ చేపట్టిన పోలీసులు ఓ దొంగను అదుపులోకి తీసుకుని అతని వద్ద నుంచి 27 కోడిపుంజులు స్వాధీనం చేసుకున్నారు. వాటిని ఇలా స్టేషన్‌లో ఉంచారు. సాధారణంగా పోలీస్ స్టేషన్‌కు వెళ్తే ఏం కనిపిస్తాయ్.. పోలీసులు, ఖాకీ చొక్కాలు, ఖైదీలు, నిందితులు, బాధితులు ఇలా వీరంతా కనిపిస్తారు.. తమ సమస్యలు చెప్పుకునేందుకు కొందరు.. తమను ఇబ్బంది పెడుతున్న వారి గురించి ఫిర్యాదులు చేసేందుకు మరికొందరు.. న్యాయం కావాలని కొందరు, అన్యాయం చేస్తున్నారని మరికొందరు.. పోలీస్ స్టేషన్లను ఆశ్రయిస్తూ ఉంటారు. సివిల్, క్రిమినల్ కేసులను పరిష్కరిస్తూ సమాజంలో శాంతిభద్రతలను పర్యవేక్షిస్తుంటారు పోలీసులు.. కానీ అదేం విచిత్రమో.. ఆ పోలీస్ ఎవరో దొంగలు చోరీ చేశారంటూ పోలీసులను ఆశ్రయించారు. సుమారుగా 50 కోడిపుంజులను దొంగతనం చేశారంటూ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు ఈ కోడిపుంజుల దొంగల మీద ప్రత్యేక దృష్టి సారించారు. ఆకివీడు ఎస్సై నాగరాజు ఈ కేసును విచారించారు. ఈ క్రమంలోనే కోడిపుంజులను చోరీ చేస్తు?న్న ఓ వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద నుంచి 27 కోడిపుంజులు స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న ఈ 27 కోడిపుంజులను ఆకివీడు పోలీస్ స్టేషన్ ఆవరణలో ఉంచారు. దీంతో పోలీస్ స్టేషన్ ప్రాంగణమంతా కోడిపుంజుల కొక్కొరొక్కోలతో మార్మోగుతోంది. పోలీస్ స్టేషన్‌కు వచ్చిపోయే వారు కూడా వీటిని ఆసక్తిగా చూస్తున్నారు. స్వాధీనం చేసుకున్న కోడిపుంజుల యజమానులకు తిరిగి వాటిని అప్పగించే వరకూ ఈ బాధలు తప్పేట్లు లేవని పోలీసులు అనుకుంటున్నారట.

# ఏపీకి క్యూ కడుతున్న ఐటీ సంస్థలు

విశాఖపట్టణం, సెప్టెంబర్ 26, (భారత శక్తి):
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మరో అంతర్జాతీయ సంస్థ రానుందా అంటే అవుననే సమాధానాలు వస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఇప్పటికే పలు ఐటీ సంస్థలు ముందుకు వచ్చిన సంగతి తెలిసిందే. విశాఖ వేదికగా గూగుల్ డేటా సెంటర్, టీసీఎస్ క్యాంపస్, కాగ్నిజెంట్ వంటి సంస్థలు




పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చాయి. తాజాగా మరో అంతర్జాతీయ ఐటీ సంస్థ ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపిస్తున్నట్లు తెలిసింది. యాక్సెంచర్ సంస్థ ఏపీలో కొత్త క్యాంపస్ ఏర్పాటు చేయడానికి ఆసక్తి చూపుతున్నట్లు ప్రముఖ వార్తా సంస్థ రాయిటర్స్ వెల్లడించింది. ఈ క్యాంపస్ ఏర్పాటు ద్వారా 12 వేల మందికి ఉద్యోగ అవకాశాలు దక్కుతాయని వెల్లడించింది. విశాఖపట్నం వేదికగా యాక్సెంచర్ కొత్త క్యాంపస్ ఏర్పాటు చేయాలనే ఆలోచనలో ఉన్నట్లు రాయిటర్స్ సంస్థ పేర్కొంది. ఈ ప్రతిపాదనలు ప్రస్తుతం చర్చల దశలోనే ఉన్నాయని.. అనుమతులు లభించడానికి మరికొంత సమయం పడుతుందని తెలిపింది. మరోవైపు టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి సంస్థలు కూడా విశాఖలో పెట్టుబడులు పెడుతున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే ఏపీ ప్రభుత్వం వాటికి 99 పైసలకే ఎకరం చొప్పున భూములు కేటాయించింది. ఈ నేపథ్యంలోనే యాక్సెంచర్ సంస్థ కూడా విశాఖలో కొత్త క్యాంపస్ ఏర్పాటుకు ప్రతిపాదనలు చేసినట్లు సమాచారం. క్యాంపస్ ఏర్పాటు కోసం విశాఖలో పది ఎకరాలు భూమి కావాలని ప్రభుత్వాన్ని కోరినట్లు తెలిసింది. యాక్సెంచర్ ప్రతిపాదనలను ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు సమాచారం. అయితే దీనిపై యాక్సెంచర్ సంస్థ నుంచి ఇంకా ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. మరోవైపు విశాఖకు టీసీఎస్, కాగ్నిజెంట్ సంస్థల రాకతో 20 వేల ఉద్యోగాలు లభిస్తాయని అధికారులు చెప్తున్నారు. కాగ్నిజెంట్ 183 మిలియన్ డాలర్లు, టీసీఎస్ 154 మిలియన్ డాలర్లు పెట్టుబడులు పెడుతున్నాయి. అటు తర్లువాడలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు చేయనున్న సంగతి తెలిసిందే. ఆసియాలోనే అతిపెద్ద డేటా సెంటర్‌ను గూగుల్ తర్లువాడలో ఏర్పాటు చేయనుంది. ఆ రకంగా విశాఖపట్నానికి ఐటీ సంస్థలు తరలి వస్తున్నాయని అధికారులు చెప్తున్నారు. ఇక గూగుల్ డేటా సెంటర్ కోసం సింగపూర్ నుంచి సముద్రంలో కేబుల్స్ తీసుకురావాలనే ఆలోచనలో అధికారులు ఉన్నారు. మొత్తానికి ఏపీ ఆర్థిక రాజధానిగా విశాఖను తీర్చిదిద్దాలనే ప్రభుత్వ లక్ష్యం దిశగా అడుగులు పడుతున్నాయి.

# కుత్బుల్లాపూర్‌లో అడ్డగోలు రిజిస్ట్రేషన్లు

రంగారెడ్డి, సెప్టెంబర్ 26 (భారత శక్తి):
ఏడాదిన్నర కాలంగా కుత్బుల్లాపూర్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో ఇంటి పన్ను రసీదుల ఆధారంగా జరిగే రిజిస్ట్రేషన్లను నిలిపివేశారు. నియోజకవర్గం పరిధిలోని కొంపల్లి, డి.పోచంపల్లి, బహదూర్‌పల్లిలోని కొన్ని ప్రాంతాలు మినహా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని అన్ని ప్రాంతాలలోని భూములు, ఇండ్ల స్థలాలు, ప్లాట్లకు సంబంధించిన రిజిస్ట్రేషన్లు కుత్బుల్లాపూర్ సబ్ రిజిస్ట్రర్ కార్యాలయంలోని జరుగుతున్నాయి. హౌస్ టాక్స్‌లపై రిజిస్ట్రేషన్లు గందరగోళంగా మారడంతో ఏడాదిన్నర కాలంగా ఇక్కడ ఇంటి పన్ను పత్రాల ఆధారంగా రిజిస్ట్రేషన్లను నిలిపివేశారు. గత ఏడాది కిందట ఇక్కడ సబ్ రిజిస్టర్‌గా పని చేసిన జ్యోతి ఓ తప్పుడు రిజిస్ట్రేషన్ చేశారన్న నెపంతో ఆమెను విధుల్లోంచి తప్పించిన ప్రభుత్వం..ఆమెను జైలుకు కూడా పంపింది.

# మంత్రులను నిలదీస్తున్న ఎమ్మెల్యేలు

విజయవాడ, సెప్టెంబర్ 26, (భారత శక్తి):
ఏపీలో ఆసక్తికర రాజకీయ పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. ప్రస్తుతం శాసనసభ సమావేశాలు జరుగుతున్నాయి. మరోవైపు శాసనమండలిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గట్టిగానే వాయిస్ వినిపిస్తోంది. శాసనసభకు మాత్రం వైసీపీ ఎమ్మెల్యేలు హాజరు కావడం లేదు. తమకు ప్రతిపక్ష హోదా ఇస్తేనే సభలో అడుగు పెడతానని జగన్మోహన్ రెడ్డి తేల్చి చెబుతున్నారు. ఈ తరుణంలో విపక్షం లేకపోవడంతో శాసనసభ అంత రక్తి కట్టించడం లేదు. అయితే గత రెండు రోజులుగా జరుగుతున్న సమావేశాల తీరు చూస్తుంటే మాత్రం.. అధికార కూటమిలోనే కొన్ని పార్టీలు ప్రతిపక్ష పాత్ర పోషిస్తుండడం విశేషం. ముఖ్యంగా తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేలు జనసేన మంత్రులను.. టిడిపి మంత్రులను జనసేన ఎమ్మెల్యేలు ప్రశ్నలు సంధిస్తున్నారు. శాఖల పరమైన వైఫల్యాలను ఎండగడుతున్నారు. నిలదీసినంత పని చేస్తున్నారు.

అయితే ప్రజా సమస్యల రూపంలోనే ఈ ప్రశ్నలు లేవనెత్తుతుండగా.. ఈ ప్రభావం కూటమిపై పడుతుందన్న ఆందోళన అన్ని పార్టీల్లో ఉంది. కూటమి అధికారంలోకి వచ్చి 15 నెలలు అవుతోంది. మరో 15 ఏళ్ల పాటు కూటమి ఇలానే కొనసాగుతుందని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తేల్చి చెబుతున్నారు. అయితే దీనిపై ఎక్కడైనా జనసేన నేతలు మాట్లాడితే చర్యలకు ఉపక్రమిస్తున్నారు. కూటమి ధర్మానికి విఘాతం కల్పించిన చాలామంది ఇన్చార్జిలపై వేటు వేశారు కూడా. అయితే క్షేత్రస్థాయిలో పరిస్థితిని అదుపులోకి తెచ్చినా.. శాసనసభలో వ్యవహారం చూస్తుంటే మాత్రం రెండు పార్టీల మధ్య సమన్వయం దెబ్బతింటుందన్న కామెంట్స్ వినిపిస్తున్నాయి.

ఒకరిపై ఒకరు ప్రశ్నలు వేసుకుంటూ సమాధానాలు రాబెడుతున్నారు. ఈ క్రమంలో కొంతమంది ఎమ్మెల్యేల తడబాటు కూడా కనిపిస్తోంది. అయితే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు లేకపోవడంతో.. కూటమి ఎమ్మెల్యేలే ప్రతిపక్ష పాత్ర పోషిస్తుండడం విశేషం. రెండు రోజుల కిందట శాసనసభలో తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు సంచలన వ్యాఖ్యలు చేశారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డుపై విమర్శలు చేశారు. ఏదైనా పనిపై పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారులను సంప్రదిస్తే.. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కార్యాలయం నుంచి ఆదేశాలు రావాలని చెబుతున్నారని.. ఇదేం తీరు అని ప్రశ్నించారు. అయితే దీనిపై పవన్ కళ్యాణ్ సైతం సానుకూలంగా స్పందించారు. సరైన జవాబు ఇచ్చారు. అయితే టిడిపి ఎమ్మెల్యే ఏకంగా డిప్యూటీ సీఎం ను ప్రశ్నించడం ఏంటనేది జనసైనికుల నుంచి వినిపిస్తున్న మాట. బోండా ఉమా ఉద్దేశపూర్వకంగానే ప్రశ్నించారని.. గతంలో కూడా పవన్ కళ్యాణ్ పై ఆయన అనుచిత వ్యాఖ్యలు చేసిన సందర్భాలను గుర్తు చేస్తున్నారు జనసైనికులు. టిడిపి సీనియర్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరిరేషన్ మాఫియా పై మాట్లాడారు. పౌర సరఫరాల శాఖ పనితీరు మెరుగు పడలేదని ఆక్షేపించారు. రేషన్ బియ్యం విషయంలో ప్రభుత్వం గత ప్రభుత్వ వైఖరిని అనుసరిస్తోందని పరోక్ష వ్యాఖ్యలు చేశారు. పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ దీంతో ఇరకాటంలో పడ్డారు.

వాస్తవానికి పౌరసరఫరాల శాఖ మంత్రిగా నాదెండ్ల మనోహర్ దూకుడుగా వ్యవహరిస్తున్నారు. రేషన్ బియ్యం మాఫియాను కట్టడి చేసేందుకు కఠిన చర్యలు ఉపకమిస్తున్నారు. అయినా సరే సీనియర్ ఎమ్మెల్యే గా ఉన్న గోరంట్ల బుచ్చయ్య చౌదరి అలా వ్యాఖ్యలు చేయడం ఏంటని జనసైనికులు ప్రశ్నిస్తున్నారు. ఉద్దేశపూర్వకంగానే చేశారని అనుమానిస్తున్నారు. ఇంకోవైపు తాడేపల్లిగూడెం జనసేన ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ టిడిపి మంత్రులకు భిన్న ప్రశ్నలు వేశారు. వారి శాఖల పనితీరుపై అసహనం వ్యక్తం చేశారు.

తన నియోజకవర్గంలో రహదారులు బాగా లేవని.. కాంట్రాక్టర్ను అడిగితే గతంలో పెండింగ్లో ఉన్న బిల్లులు చెల్లిస్తే రోడ్ల మరమ్మత్తులు చేపడతామని అన్నారని.. మన ప్రభుత్వం రహదారులను బాగు చేయకపోతే ప్రజల్లో చెడ్డ పేరు తెచ్చుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. తద్వారా రాష్ట్రవ్యాప్తంగా రహదారులు మెరుగు పడటం లేదని జనసేన ఎమ్మెల్యే వ్యాఖ్యానించి ప్రభుత్వాన్ని ఇరకాటం లో పెట్టారు.

అయితే ఇవి ప్రజా సమస్యలుగా చూస్తే పర్వాలేదు.. కానీ మిత్రపక్ష మంత్రులపై నిలదీసినంత పని చేస్తుండడం అనుమానాలకు తావిస్తోంది. ఇది ఎంతవరకు వెళ్తుందో నన్న అనుమానం కలుగుతోంది. మరి ఏం జరుగుతుందో చూడాలి.

# ఏపీలో 23వేల ఎకరాల్లో ఇండస్ట్రియల్ పార్క్

అనంతపురం సెప్టెంబర్ 26, (భారత శక్తి):
సత్యసాయి జిల్లాలో 23 వేల ఎకరాల్లో భారీ ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు కానుంది. కొడికొండ చెక్‌పోస్టు వద్ద లేపాక్షి నాలెడ్జ్ హబ్‌కు కేటాయించిన భూములను కలుపుతారు. 16 రకాల పరిశ్రమల కోసం జోన్లుగా విభజిస్తారు. లీ అండ్ అసోసియేట్స్ మాస్టర్‌ప్లాన్ రూపొందిస్తోంది. బెంగళూరుకు దగ్గరగా ఉండటంతో ఐటీ పరిశ్రమలకు అనుకూలంగా ఉంటుందని భావిస్తున్నారు. భూసేకరణకు ప్రభుత్వం రూ.2 వేల కోట్లు మంజూరు చేసింది.ఆంధ్రప్రదేశ్‌లో మరో భారీ ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుకానుంది. ఏకంగా 23వేల ఎకరాల్లో ఈ మెగా పార్క్‌ను అభివృద్ధి చేయనున్నారు. శ్రీసత్యసాయి జిల్లాలో కొడికొండ చెక్‌పోస్టు సరిహద్దులో ఈ పార్కు ప్లాన్ చేస్తుండగా.. లేపాక్షి నాలెడ్జ్ హబ్‌కు గతంలో కేటాయించిన భూములను కూడా ఇందులో కలుపుతారు. మొత్తం 16 రకాల పరిశ్రమల కోసం జోన్లుగా విభజిస్తారు. లీ అండ్ అసోసియేట్స్ సంస్థ ఈ పార్కుకు మాస్టర్‌ప్లాన్ తయారు చేస్తోంది. లేపాక్షికి గతంలో ఇచ్చిన 8,844 ఎకరాలు పోగా మిగిలిన భూమిని సేకరిస్తున్నారు. టేకులోడు దగ్గర 2 వేల ఎకరాల భూమిని సేకరించేందుకు ఏపీఐఐసీ ప్రక్రియను మొదలుపెట్టింది. ఈ పార్కులో స్పేస్, ఏరోస్పేస్, ఎలక్ట్రానిక్స్, డ్రోన్, ఐటీ వంటి పరిశ్రమలు ఉంటాయి. అధికారులు ఈ మేరకు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. విశాఖ నగరానికి మాస్టర్‌ప్లాన్ అందించిన లీ అండ్ అసోసియేట్స్ సంస్థకు మాస్టర్ ప్లాన్ బాధ్యతను అప్పగించారు. ఈ భారీ పారిశ్రామిక పార్కు కోసం దాదాపు 14 వేల ఎకరాల భూమిని సేకరించాలని ఏపీఐఐసీ భావిస్తోంది. భూమి సేకరణకు రూ.800 కోట్లు అవసరం అవుతాయని అంచనా వేస్తున్నారు. దీనికోసం ఏపీఐఐసీ వివిధ ఆర్థిక సంస్థల నుంచి రుణం తీసుకోవడానికి ప్రయత్నిస్తోంది. ప్రభుత్వం కూడా రూ.2 వేల కోట్ల రుణం తీసుకోవడానికి అనుమతి ఇచ్చింది. భూమి సేకరణ బాధ్యతను ఏపీఐఐసీకి అప్పగించారు. ఒక్కో ఎకరాకు రూ.7 లక్షల నుంచి రూ.14 లక్షల వరకు పరిహారం చెల్లించాలని అనుకుంటున్నారు. భూముల ధరలు ఆ ప్రాంతాన్ని బట్టి మారుతూ ఉంటాయి. శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ దీనికి సంబంధించిన ప్రతిపాదనను ఏపీఐఐసీకి పంపారు. త్వరలోనే భూసేకరణ ప్రక్రియ మొదలు కానుంది.
============

## యూఎన్వోలో ట్రంప్ కి ఘోర అవమానం..! వరుసగా 3 సార్లు..

న్యూయార్క్ , సెప్టెంబర్ 26 (భారత శక్తి):
అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు ఈసారి ఐక్యరాజ్య సమితిపై కోపం వచ్చింది. తనకు ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యాలయంలో ఘోర అవమానం జరిగిందని, దీనిపై దర్యాప్తు చేపట్టాలని జఔా ప్రధాన కార్యదర్శికి లేఖ రాసినట్లు ట్రూత్ సోషల్‌లో పోస్టు పెట్టారు. యూఎన్వో కార్యాలయంలో వరుసగా 3 సార్లు అవమానం జరిగినట్లు అందులో వెల్లడించారు. మొదట ఎస్కలేటర్‌పై కాలు పెట్టగానే అది ఆగిపోయింది. భార్య మెలనియాతో మెట్లు ఎక్కి వెళ్లామన్నారు. ఆ తర్వాత 15 నిమిషాల పాటు టెలిప్రాంప్టర్ ఆగిపోయింది. ఇక మూడోది ఆడిటోరియంలోని సౌండ్ సిస్టమ్. తన ప్రసంగం సమయంలో తన భార్య మెలనియాకు ఒక్క ముక్క కూడా వినిలేదట. ఇవి యాదృచ్ఛికం కాదు. ఖచ్చితంగా నాకు జరిగిన అవమానమే అని తన పోస్టులో వెల్లడించారు.
====================

## తెలంగాణలో భారీ వర్షాలు.. సీఎం రేవంత్ కీలక ఆదేశాలు

హైదరాబాద్ , సెప్టెంబర్ 26 (భారత శక్తి):
తెలంగాణలో భారీ వర్షాల నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి అధికారులను నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించాలని సూచించారు. అవసరమైతే లోతట్టు ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాలని స్పష్టం చేశారు. కాగా.. హైదరాబాద్లో గురువారం అర్ధరాత్రి నుంచి వర్షం దంచికొడుతోంది.
==========================

## పలు జిల్లాలకు ఆరెంజ్, ఎల్లో అలర్ట్

ఏపీ, తెలంగాణకు వాయుగుండం ముప్పు పొంచి ఉందని వాతావరణ కేంద్రం తెలిపింది.బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం నేడు వాయుగుండంగా బలపడి.. 27వ తేదీన దక్షిణ ఒడిశా, ఉత్తర కోస్తా తీరాన్ని దాటే అవకాశముందని అంచనా వేసింది. ఈ మేరకు రెండు రాష్ట్రాల్లోని పలు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్, ఎల్లో అలర్ట్ జారీ చేసింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది. మత్స్యకారులు చేపల వేటకు వెళ్లవద్దని సూచించింది.
================================

## అన్నవరం ఆలయ పరిసరాల్లో అగ్నిప్రమాదం

అన్నవరం , సెప్టెంబర్ 26 (భారత శక్తి):
కాకినాడ జిల్లా అన్నవరం ఆలయ రత్నగిరిపై పడమటి రాజగోపురం వద్ద శుక్రవారం తెల్లవారుజామున అగ్నిప్రమాదం జరిగింది. దుకాణ సముదాయంలో మంటలు చెలరేగి ఫ్యాన్సీ దుకాణంతో పాటు మరో ఐదు దుకాణాలకు వ్యాపించాయి. భద్రతా సిబ్బంది అగ్నిమాపక పరికరాలతో మంటలను అదుపులోకి తెచ్చారు. ఘటనకు విద్యుదాఘాతం కారణమని అధికారులు అనుమానిస్తున్నారు. ఈ ఘటనలో భారీగా ఆస్తి నష్టం సంభవించినట్లు సమాచారం.
=============================

## తిరుమల కొండపైకి టూ వీలర్స్ కు నో ఎంట్రీ

తిరుమల , సెప్టెంబర్ 26 (భారత శక్తి):
తిరుమలో బ్రహోత్సవాల నేపథ్యంలో టై వీలర్ వాహనాలను మూడు రోజుల పాటు అనుమతించబోమని టీటీడీ బోర్డు వెల్లడించింది. తిరుమలలో 27 రాత్రి 9గం.నుంచి 29వ తేదీ ఉదయం 6గంటల వరకు టూ వీలర్స్ రాకపోకలకు అనుమతి లేదని వాహనాదారులకు సూచించింది. శ్రీవారి గరుడ సేవ కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నట్టు వెల్లడించింది.
==============================

## 14 రోజులుగా మూతపడి ఉన్న ఏడు పాయల వనదుర్గ భవాని ఆలయం

మెదక్ , సెప్టెంబర్ 26 (భారత శక్తి):
ఏడుపాయల వనదుర్గ భవాని ఆలయం పద్నాలుగు రోజులుగా మూసివేసారు. ఆలయం ఎదుట వరద ఉధృతి క్రమంగా పెరుగుతోంది. వరద ఎఫెక్ట్ తో రాజగోపురంలోనే అమ్మవారి దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. రాజగోపురంలో మహాలక్ష్మి దేవిగా అమ్మవారు దర్శనమిచ్చారు.

## అమరావతిలో సీఆర్డీఏ సొంత భవనం



అమరావతి సెప్టెంబర్ 26, (భారత శక్తి):
అమరావతి సరికొత్త సంచలనాలకు వేదికగా మారుతోంది. అమరావతి లోని సచివాలయ ప్రాంగణంలో 16,000 మందికి పైగా ఉపాధ్యాయులకు నియామక పత్రాలను అందజేయనున్నారు. ఇప్పటికే రాష్ట్రం నలుమూలల నుంచి ఉపాధ్యాయులుగా ఎంపికైన వారు, వారి కుటుంబ సభ్యులు అమరావతి చేరుకున్నారు. అమరావతిలో జరుగుతున్న నిర్మాణాలను ఎక్కువమంది పరిశీలించారు. ఈ కార్యక్రమంతో అమరావతి పునర్నిర్మాణ పనుల గురించి, అక్కడ ప్రగతి గురించి మరింత ప్రచారం జరగనుంది. సాధారణంగా విద్యాధికులు, ఉద్యోగులు కూటమి ప్రభుత్వం పట్ల సానుకూలంగా ఉన్నట్లు తెలుస్తోంది. మరోవైపు భారీ డీఎస్సీ నియామకంతో అభ్యర్థులు సైతం సంతృప్తితో ఉన్నారు. కచ్చితంగా వారు అమరావతి రాజధాని నిర్మాణం విషయంలో సానుకూల ప్రచారం చేస్తారని కూటమి ప్రభుత్వం భావిస్తోంది. అందుకే అమరావతి కేంద్రంగా నియామక పత్రాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలుస్తోంది.ప్రస్తుతం అమరావతిలో సిఆర్డిఏ కార్యాలయంఅందుబాటులోకి వచ్చింది. దసరాకు ఈ నూతన కార్యాలయ భవనాన్ని ప్రారంభించేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. అడుగడుగునా ఆధునిక నిర్మాణ శైలి, ఆకట్టుకునే ఇంటీరియర్స్, సిబ్బంది కోసం వర్క్ స్టేషన్లు.. ఇలా సకల సౌకర్యాలతో సిఆర్డిఏ ప్రధాన కార్యాలయం సిద్ధమవుతోంది. సీడ్ యాక్సిస్ రోడ్డు పక్కన.. రాయపూడి సమీపంలో ఈ భవనం దాదాపు పూర్తయింది. అమరావతిలో నియామక పత్రాలు అందుకునేందుకు వచ్చిన అభ్యర్థులు, వారి కుటుంబ సభ్యులు సీఆర్డీఏ ప్రధాన కార్యాలయాన్ని చూసి ఆశ్చర్యపోతున్నారు. మిగతా నిర్మాణాలను సైతం చూస్తున్నారు.అమరావతి రాజధాని నిర్మాణ పనులను పర్యవేక్షించేది సిఆర్డిఏ. అటువంటి విభాగానికి ప్రత్యేక భవనం ఉండాలని భావించింది టిడిపి ప్రభుత్వం. సిఆర్డిఏ ప్రాజెక్టు కార్యాలయ పనులు ప్రారంభించింది. వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ భవన నిర్మాణ పనులు ఆగిపోయాయి. కానీ 2024 ఎన్నికల కు ముందు వైసీపీ ప్రభుత్వం హడావిడి చేసింది. కానీ పూర్తి చేయలేకపోయింది. టిడిపి కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత అమరావతి పునర్నిర్మాణ పనులకు సీఎం చంద్రబాబు ఎక్కడి నుంచే శ్రీకారం చుట్టారు. పది నమూనాలు తయారు చేసి వెబ్సైట్లో ఉంచారు. ప్రజల నుంచి ఓటింగ్ కోరారు. ఎక్కువమంది ఏ నమూనాకు ఓటు వేశారో దాని ప్రకారం భవనం ఎలివేషన్ రూపొందించారు. కార్యాలయ ముఖద్వారానికి సంబంధించి లైటింగ్ డిజైన్ సైతం ఓటింగ్ పెట్టారు. అయితే సి ఆర్ డి ఏ భవనం లో ప్రతి విభాగం ప్రత్యేకమైనదే. కార్యాలయం ముందు భాగంలో ఎత్తైన జాతీయ జెండా పోస్ట్ ఏర్పాటు చేశారు. శబ్దాన్ని నియంత్రించేందుకు అంతర్గతంగా బాఫిల్ సీలింగ్ నిర్మించారు. ప్రస్తుతం ఈ భవనం అమరావతిలో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. ఈ దసరాకు భవనం ప్రారంభించేలా ప్రభుత్వం చర్యలు చేపడుతున్నట్లు తెలుస్తోంది. అమరావతిలో ఉపాధ్యాయ నియామక పత్రాలు అందుకునేందుకు వెళ్తున్నవారు భవనాన్ని చూసి ఆశ్చర్యపోతున్నారు.


## నెగ్గిన రేవంత్ పంతం.. నవీన్ జూబ్లీహిల్స్ టికెట్!

హైదరాబాద్, సెప్టెంబర్ 26, (భారత శక్తి):
జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అనారోగ్యంతో కన్నుమూయడంతో.. ఆ నియోజకవర్గంలో ఉపఎన్నిక అనివార్యమైంది. స్థానిక ఎన్నికల కంటే ముందే అక్కడే ఉప ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తోంది. అందువల్లే వేగంగా అడుగులు వేస్తోంది. జూబ్లీహిల్స్ లో భారత రాష్ట్ర సమితి తరఫునుంచి మాగంటి గోపీనాథ్ భార్య మాగంటి సునీత పోటీలో ఉన్నారు. సహజంగా ఇక్కడ పోటీ కాంగ్రెస్, గులాబీ పార్టీ మధ్య ఉందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. దానికి తగ్గట్టుగానే అక్కడ ఈ రెండు పార్టీల అభ్యర్థులే జోరు చూపిస్తున్నారు.గులాబీ పార్టీ అభ్యర్థి ఖరారు కాగా.. కాంగ్రెస్ పార్టీ నుంచి ఎవరు అనే ఉత్కంఠ ఇప్పటివరకు కొనసాగింది.

అయితే ఈ నియోజకవర్గం నుంచి పోటీ చేయాలని అనేకమంది ఆశావహులు రంగంలో ఉన్నారు. క్రికెటర్ అజారుద్దీన్, ఇంకా కొంతమంది తమ తమ ప్రయత్నాలు చేశారు. అదే అజరుద్దీన్ ను తెలివిగా ముఖ్యమంత్రి తప్పించారు. ఆయనకు ఎమ్మెల్సీ పదవి ఇచ్చి పోటీ నుంచి లేకుండా చేశారు. ఇక మిగతా వారిపై కూడా అదే స్థాయిలో రేవంత్ తన స్టైల్ రాజకీయం ప్రదర్శించారు. దీంతో రేవంత్ కు తిరుగులేకుండా పోయిందిప్రస్తుతం అందుతున్న సమాచారం ప్రకారం జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ తరఫునుంచి నవీన్ యాదవ్ కు టికెట్ లభించినట్టు తెలుస్తోంది. అధికారికంగా మరికొద్ది క్షణాల్లోనే ప్రకటిస్తారని సమాచారం. నవీన్ యాదవ్ గతంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఇదే నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ తరఫున పోటీ చేశారు. స్థానికంగా ఈయనకు మంచి పేరు ఉంది. పైగా విద్యాధికుడు. రేవంత్ రెడ్డికి అత్యంత సన్నిహితుడు కావడం.. కలిసి వస్తాయని తెలుస్తోంది. దీనికి తోడు కవిత కూడా తన తరఫున అభ్యర్థిని పోటీలో ఉంచుతారని ప్రచారం జరుగుతోంది. ఏది ఏమైనప్పటికీ జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ పరిపాలనకు రెఫరెండం అని గులాబీ పార్టీ నాయకులు అంటున్నారు. మరోవైపు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత కంటోన్మెంట్ నియోజకవర్గానికి ఎన్నిక జరిగింది. ఆ ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించింది. ఇక పార్లమెంట్ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ మెజారిటీ స్థానాలను సాధించడం విశేషం.

# చిరంజీవి వర్సెస్ బాలకృష్ణ





విజయవాడ, సెప్టెంబర్ 26, (భారత శక్తి):
వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి నందమూరి బాలకృష్ణ అవకాశం ఇచ్చారా? లేకుంటే మెగాస్టార్ చిరంజీవి అప్పటి ఘటనపై క్లారిటీ ఇచ్చారా? వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ దీనిని అవకాశంగా తీసుకుందా? టిడిపి, జనసేన మధ్య విద్వేషం రెచ్చగొడుతోందా? కాపు, కమ్మ సామాజిక వర్గం మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నం చేస్తోందా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. అసెంబ్లీలో బాలకృష్ణ ప్రసంగంపై వివాదం రేగిన సంగతి తెలిసిందే. అయితే దీనిపై చిరంజీవి క్లారిటీ ఇచ్చారు. కేవలం తన ప్రస్తావన తీసుకొచ్చినందుకు మాత్రమే తాను స్పందించినట్లు చెప్పారు. తన సినిమాలతో పాటు ఇతరుల సినిమాల టిక్కెట్లు విషయంలో కూడా తాను మాట్లాడిన విషయాన్ని ప్రస్తావించారు. చిరంజీవి స్పందించిన నాటి నుంచి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఈ వివాదాన్ని తనకు అనుకూలంగా మలుచుకోవాలని ప్రయత్నాలు చేసింది. సహజంగానే మెగా ఫ్యామిలీ, నందమూరి కుటుంబాల మధ్య సినీ ఆధిపత్యం అనేది సహజం. దశాబ్దాలుగా అభిమానులు విడిపోతూ వచ్చారు. కానీ అనూహ్య పరిస్థితుల్లో పవన్ కళ్యాణ్.. తెలుగుదేశం పార్టీతో పొత్తు పెట్టుకున్న క్రమంలో రెండు కుటుంబాల మధ్య స్నేహం పెరిగింది. అది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి శాపంగా మారింది. ఇప్పుడు నందమూరి బాలకృష్ణ శాసనసభలో ఆ వ్యాఖ్యలు చేయడం.. చిరంజీవి స్పందించడంతో తమకు అనుకూలంగా మార్చుకోవాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆరాటపడుతోందిప్రభుత్వ హయాంలో సినీ ప్రముఖులకు అవమానం జరిగింది అన్నది బిజెపి ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ చేసిన వ్యాఖ్య. ఏ రాజకీయ పార్టీలతో సంబంధం లేని ప్రభాస్, మహేష్ బాబు, రాజమౌళి లాంటి వారిని పిలిచి జగన్మోహన్ రెడ్డి అవమానించారని.. అపాయింట్మెంట్ ఇచ్చి.. చాలా దూరం నడిపించారని.. ముందుగా సినిమాటోగ్రఫీ మంత్రి పేర్ని నానితో మాట్లాడాలని సూచించారని.. టిక్కెట్ల ధర పెంపు కోసం అప్పట్లో చాలా అవమానించారని కామినేని అన్నారు. దీనిపై బాలకృష్ణ స్ట్రాంగ్ గా రియాక్ట్ అయ్యారు. అప్పట్లో కాదు.. ఇప్పుడు కూడా తనకు అవమానం జరిగిందని చెప్పుకొచ్చారు. అంతే తప్ప మెగాస్టార్ చిరంజీవి ప్రస్తావన ప్రత్యేకంగా తీసుకురాలేదు. అసెంబ్లీలో బాలకృష్ణ వ్యాఖ్యలను నిశితంగా గమనిస్తే.. అప్పట్లో సీఎం జగన్మోహన్ రెడ్డికి కలిసేందుకు తనను పిలిచారని.. తాను రానని చెప్పానని.. ఆ సైకోను కలవడం తనకు ఇష్టం లేదని వ్యాఖ్యానించారు బాలకృష్ణ. వెళ్లిన వారికి అవమానం జరిగిందని చెబుతూనే.. తనకు ఇటీవల ఫిలిం ఛాంబర్ వారు సీఎం చంద్రబాబు తో పాటు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ను కలిసేందుకు పిలిచారని.. ఓ జాబితా తయారు చేశారని.. ఆ జాబితాలో తొమ్మిదో పేరుగా చేర్చి తనను తీవ్రంగా అవమానించారని గుర్తు చేశారు బాలకృష్ణ. తాను ఇదే విషయంపై సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ ను ఫోన్ చేసి అడిగానని కూడా చెప్పుకొచ్చారు. అయితే అసెంబ్లీలో బాలకృష్ణ చిరంజీవి ప్రస్తావన తీసుకొచ్చేసరికి.. ఆయన స్పందించారు. అప్పట్లో సినీ పరి శ్రమకు అవసరమైన విన్నపాలు చేసేందుకు జగన్మోహన్ రెడ్డిని కలిసేందుకు నిర్ణయిం చామని.. అపాయింట్మెంట్ కోరితే.. కరోనా నిబంధనలతో కొద్దిమంది మాత్రమే రావాలని కోరారని.. అందుకే ఆ కొద్ది మందితో వెళ్లి కలిసామని క్లారిటీ ఇచ్చారు.ఎప్పుడైతే చిరంజీవి ఆ ప్రకటన చేశారో.. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తనకు అనుకూలంగా మార్చుకోవాలని చూసింది. అప్పట్లో చిరంజీవి చేతులు జోడిస్తూ జగన్మోహన్ రెడ్డికి చేసిన విజ్ఞప్తికి సంబంధించిన ఫోటోలతో పాటు వీడియోలను లీక్ చేసింది వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం. అది 2024 ఎన్నికల్లో కూడా ప్రభావం చూపింది. పవన్ కళ్యాణ్ సైతం దీనిని చాలా సందర్భాల్లో ఖండించారు. ఒక ముఖ్యమంత్రి స్థాయి గల మెగాస్టార్ చిరంజీవితో దండం పెట్టించుకున్న కుసంస్కారి జగన్ అంటూ చాలా సందర్భాల్లో డైరెక్ట్ గా మాట్లాడారు.. పరోక్ష వ్యాఖ్యలు చేశారు. అయితే జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తెలుగుదేశం పార్టీతో సుదీర్ఘ మైత్రి ఉంటుందని ప్రకటన చేశారు. మరోవైపు కాపు, కమ్మ సామాజిక వర్గం రెండు కలిసి పని చేస్తున్నాయి. ఇటువంటి పరిస్థితుల్లో ఆ రెండు పార్టీల మధ్య పొత్తు విచ్ఛిన్నం కావాలి. రెండు కులాల మధ్య కుంపట్లు రేపాలి. ఇప్పుడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అదే పనిలో ఉంది. కానీ దీనికి విరుగుడుగా పవన్ కళ్యాణ్ చర్యలు తప్పకుండా ఉంటాయని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# కేసీఆర్ ను కడిగిపారేసిన కాగ్

హైదరాబాద్, సెప్టెంబర్ 26, (భారత శక్తి): కేసీఆర్.. తెలంగాణ ఉద్యమ నాయకుడిగా, ప్రత్యేక రాష్ట్ర సాధకుడిగా ప్రజల్లో మంచి గుర్తింపు ఉంది. ఇక పదేళ్ళు తెలంగాణ ముఖ్యమంత్రిగా సమసర్థవంతంగా పనిచేశారు. అనేక పథకాలు ప్రవేశపెట్టారు. రైతుబంధు, రైతుబీమా, పింఛన్లకు మంచి గుర్తింపు ఉంది. అయితే కేసీఆర్ పాలన అంతా మేడిపండు చందమే అని కాగ్‌స్పష్టం చేసింది. తొమ్మిదేళ్ల పాలనలోని డొల్ల తనాన్ని బయట పెట్టింది. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను అస్తవ్యస్తం చేసిన నిర్ణయాలు, అప్పుల ఊబిలో కూరుకుపోయిన నిర్వహణ, ప్రజోపయోగ ప్రాజెక్టులపై నిర్లక్ష్యం వంటివి ఈ నివేదికలో ప్రధానంగా వెల్లడయ్యాయి .తొమ్మిదేళ్లలో తెలంగాణ బడ్జెట్‌లో రెవెన్యూ వ్యయం రూ.9.12 లక్షల కోట్లకు చేరింది, ఇందులో జీతభత్యాలు, పరిపాలన ఖర్చులు, రుణాల వడ్డీలు, చెల్లింపులు ప్రధాన భాగం. అకేసీఆర్.. తెలంగాణ ఉద్యమ నాయకుడిగా, ప్రత్యేక రాష్ట్ర సాధకుడిగా ప్రజల్లో మంచి గుర్తింపు ఉంది. ఇక పదేళ్ళు తెలంగాణ ముఖ్యమంత్రిగా సమసర్థవంతంగా పనిచేశారు. అనేక పథకాలు ప్రవేశపెట్టారు. రైతుబంధు, రైతుబీమా, పింఛన్లకు మంచి గుర్తింపు ఉంది. అయితే కేసీఆర్ పాలన అంతా మేడిపండు చందమే అని కాగ్ స్పష్టం చేసింది. తొమ్మిదేళ్ల పాలనలోని డొల్ల తనాన్ని బయట పెట్టింది. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను అస్తవ్యస్తం చేసిన నిర్ణయాలు, అప్పుల ఊబిలో కూరుకుపోయిన నిర్వహణ, ప్రజోపయోగ ప్రాజెక్టులపై నిర్లక్ష్యం వంటివి ఈ నివేదికలో ప్రధానంగా వెల్లడయ్యాయి.తొమ్మిదేళ్లలో తెలంగాణ బడ్జెట్‌లో రెవెన్యూ వ్యయం రూ.9.12 లక్షల కోట్లకు చేరింది, ఇందులో జీతభత్యాలు, పరిపాలన ఖర్చులు, రుణాల వడ్డీలు, చెల్లింపులు ప్రధాన భాగం. అదే సమయంలో, రాష్ట్ర అభివృద్ధికి కీలకమైన కేపిటల్ వ్యయం కేవలం రూ.2.55 లక్షల కోట్లతో సరిపెట్టారు. ఈ అసమతుల్యత రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ దీర్ఘకాలిక అభివృద్ధిపై దృష్టి లేనట్లు చూపిస్తుంది. రెవెన్యూ వ్యయంలో 85% జీతాలు, సబ్సిడీలు, నిర్వహణ ఖర్చులకే సరిపోయింది, కొత్త ఆస్తుల సృష్టి పూర్తిగా నిర్లక్ష్యానికి గురైంది.కేసీఆర్ ప్రభుత్వం ఆర్థిక క్రమశిక్షణను పాటించలేదు. దీంతో రాష్ట్ర అప్పులు భారీగా పెరిగాయి. 2014లో రూ.79,880 కోట్లుగా ఉన్న రాష్ట్ర అప్పు, 2023 నాటికి బడ్జెటరీ అప్పులు రూ.3.56 లక్షల కోట్లకు, బడ్జెటేతర అప్పులు రూ.1.98 లక్షల కోట్లతో కలిపి మొత్తం రూ.5.07 లక్షల కోట్లకు చేరింది. జీఎస్‌డీపీలో గ్యారంటీ అప్పులు 10% మించకూడదనే నిబంధనను ఉల్లంఘిస్తూ, తెలంగాణ 15% దాటిన ఏకైక రాష్ట్రంగా నిలిచింది. ఈ అప్పులు కేవలం అభివృద్ధి కోసం కాక, నిర్వహణ ఖర్చుల కోసం కూడా తీసుకోవడం గాడితప్పిన ఆర్థిక వ్యవస్తకు నిదర్శనం.కేసీఆర్ పాలనలో కాళేశ్వరం సింహభాగం నిధులను మింగేసింది. మొత్తం కేపిటల్ వ్యయంలో రూ.లక్ష కోట్లు నీటిపారుదలకు, ప్రధానంగా కాళేశ్వరంపై ఖర్చు చేశారు. సీతారామ, పాలమూరు వంటి ఇతర ప్రాజెక్టులకు నామమాత్రంగా నిధులు కేటాయించారు. దక్షిణ తెలంగాణలో పెండింగ్ ప్రాజెక్టులు పూర్తిగా నిర్లక్ష్యానికి గురయ్యాయి. కాళేశ్వరం బరాజు నిర్మాణంలో అవినీతి, నాణ్యతా లోపాలు రాష్ట్రానికి భారమయ్యాయి.కేసీఆర్ పాలనలో విద్య, వైద్య రంగాలు తీవ్ర నిర్లక్ష్యానికి గురయ్యాయి. తొమ్మిదేళ్లలో విద్యపై కేవలం రూ.2,550 కోట్లు ఖర్చు చేయగా, వైద్య రంగంలో సంవత్సరానికి రూ.700 కోట్లు కూడా కేటాయించలేదు. తమిళనాడు, కర్ణాటక, కేరళ వంటి రాష్ట్రాలు కొత్త పాఠశాలలు, ఆసుపత్రులు, మెడికల్ కాలేజీల నిర్మాణంలో భారీ పెట్టుబడులు పెట్టాయి, కానీ తెలంగాణ వెనుకబడిపోయింది. గురుకుల విద్యాసంస్థలకు సొంత భవనాలు నిర్మించే ప్రయత్నం కూడా గాలికొదిలేశారు.తెలంగాణలో పరిశ్రమలు, పెట్టుబడులపై దృష్టి సన్నగిల్లింది. గుజరాత్, మహారాష్ట్ర, తమిళనాడు వంటి రాష్ట్రాలు పరిశ్రమల ప్రోత్సాహం ద్వారా ఉద్యోగాలు సృష్టించాయి, కానీ తెలంగాణలో నిజాం సుగర్స్, రేయాన్స్ వంటి సంస్థలు దుర్వినియోగంతో కుదేలయ్యాయి. ఇక రవాణా రంగంలో కేవలం రూ.19,948 కోట్లు ఖర్చు చేశారు, ఇది ఆంధ్రప్రదేశ్, గుజరాత్ వంటి రాష్ట్రాలతో పోలిస్తే చాలా తక్కువ. రహదారులు, పోర్టులు, లాజిస్టిక్స్ వంటి భవిష్యత్తు ఉపయోగకరమైన మౌలిక వసతులపై పెట్టుబడులు గణనీయంగా తగ్గాయి.మిషన్ భగీరథ కింద రూ.38 వేల కోట్లు, హౌసింగ్ కోసం రూ.13 వేల కోట్లు ఖర్చు చేసినట్లు చూపించినా, ఫలితాలు అంతంతమాత్రంగానే ఉన్నాయి. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పథకం గొప్పలు చెప్పినా, అమలు నిరాశాజనకంగా సాగింది. ఇలాంటి పథకాలు ప్రచారానికి మాత్రమే పరిమితమయ్యాయి. విద్యుత్ రంగంలో రూ.21 వేల కోట్లు ఖర్చు చేసినట్లు చెప్పినా, అదనపు విద్యుత్ సామర్థ్యం చాలా తక్కువగా ఉంది. పవర్ ప్రాజెక్టులు, కారిడార్‌లు వంటివి పెద్దగా ఫలితాలను ఇవ్వలేదు.కేసీఆర్ పాలన తెలంగాణను ఆర్థిక గందరగోళంలోకి నెట్టింది. కాళేశ్వరం ప్రాజెక్టుపై అతిగా దృష్టి సారించడం, విద్య, వైద్యం, పరిశ్రమలు, రవాణా వంటి కీలక రంగాలను నిర్లక్ష్యం చేయడం, అప్పుల భారంతో రాష్ట్రాన్ని ఊబిలోకి నెట్టడం తదితర అంశాలను కాంగ్ స్పంగా వెల్లడించింది. తెలంగాణ స్వప్నం ఆర్థిక అస్తవ్యస్తతలో చిక్కుకున్న ఈ దశాబ్దం, రాష్ట్రానికి ఒక హెచ్చరికగా నిలిచింది.

## ఐడీఓసీలో జిమ్ ప్రారంభించిన కలెక్టర్



రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 26 (భారత శక్తి) : జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఉద్యోగుల కోసం ఏర్పాటు చేసిన జిమ్ ను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా శుక్రవారం ప్రారంభించారు. ఐడీఓసీలోని మొదటి అంతస్తులో జిమ్ ను ఏర్పాటు చేయగా,కలెక్టర్ ప్రారంభించారు.అనంతరం పలువురు ఉద్యోగులతో సరదాగా టేబుల్ టెన్నిస్ ను కలెక్టర్ ఆడారు. అన్ని జిమ్ పరికరాలను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు వెంకటేశ్వర్లు,రాధాభాయ్,డీవైఎస్ఓ రాందాస్, ఆయా శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఏసిబి వలకు చిక్కిన ఎస్సై రంజిత్

మణుగూరు, సెప్టెంబర్ 26 (భారతశక్తి): మణుగూరు పోలీస్





స్టేషన్లలో ఏసిబి రైడ్ లో సబ్ ఇన్స్పెక్టర్ బత్తిని రంజిత్ పట్టుబడడంతో మండలంలో కలకలం రేపుతోంది. ఇంచార్జ్ యాంటీ కరప్షన్ బ్యూరో కరీంనగర్ డిఎస్పీ విజయ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం చీటింగ్ కేసులో స్టేషన్ బెయిల్ ఇచ్చేందుకు నిందితుల దగ్గర రూ.40 వేలు డిమాండ్ చేసినట్లు ఆడియో, విడియో రికార్డుల ప్రకారం శుక్రవారం అదుపులోకి తీసుకున్నామని మీడియా కు తెలిపారు. వారం రోజుల క్రితం స్టేషన్ బెయిల్ కోసం ఎస్సై డిమాండ్ చేసిన రూ.40 తీసుకొని పోలీస్ స్టేషన్ కు నిందితులు రాగా అనుమానం వచ్చి తిరిగి పంపించడం జరిగిందని తెలిపారు. తర్వాత నుండి పదే పదే చరవాణి ద్వారా ఫోన్ చేసి అడగడంతో వాటిని రికార్డు చేసి వాటి ఆధారంగా చేసుకొని ఎస్సై ని పట్టుకోవడం జరిగిందని ఇంచార్జ్ డిఎస్పీ విజయ్ కుమార్ తెలియజేశారు. ఏడు నెలల క్రితం ఇదే స్టేషన్లో సిఐ ని ఏసిబి రైడ్ చేసి పట్టుకోవడంతో మండల ప్రజలకు చర్చనీయాంశంగా మారింది. శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా విధి నిర్వహణలో బాధ్యతగా వ్యవహరించాల్సిన ఖాకీలు ఆమ్యామ్యాలకు చేతులు చాచడంతో అపకీర్తి మూటకట్టు కుంటున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నాడు సిఐ, నేడు ఎస్సై ఏసీబీకి పట్టుబడడంతో మండల ప్రజలు పోలీసులపై విశ్వసనీయత కోల్పోతున్నారు.

%కొబ్బరి పీచు పరిశ్రమని సందర్శించిన పటేల్ గూడ మహిళలు

సంగారెడ్డి, (భారత శక్తి ప్రతినిధి )సెప్టెంబర్ 26 :
సంగారెడ్డి జిల్లా అమీన్పూర్ మండలం పటేల్ గూడా లో కేంద్ర ప్రభుత్వ సంస్థ క్వాయర్ బోర్డ్ ద్వారా శిక్షణ పొందుతున్న మహిళలు
గుమ్మడిదల మున్సిపల్ కేంద్రంలోని శ్రీ సత్యనారాయణ కొబ్బరి పీచు పరిశ్రమను సందర్శించారు.ఈ పరిశ్రమ వ్యవస్థాపకులు చెన్నంశెట్టి మౌనిక ఉదయ్ కుమార్ వారికి తాగి పడేసే కొబ్బరి బొండాలతో పీచు మరియు కొబ్బరి పొట్టు తయారీ విధానాన్ని మహిళలకు వివరించారు. కొబ్బరి పీచుతో కొబ్బరి తాడు మరియు వివిధ రకాల బొమ్మలు తయారు చేయవచ్చని అదేవిధంగా కొబ్బరిపొట్టుతో డీకంపోస్ట్ చేసి మొక్కలకి ఎరువుగా వాడొచ్చని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో క్వాయర్ బోర్డ్ ప్రోగ్రాం మేనేజర్ ప్రసాద్ ట్రైనర్ మీనా మహిళలు పాల్గొన్నారు.

## గీతంలో ఘనంగా ప్రారంభమైన ప్రిన్సిపాల్స్ కొలోక్వియం

– పీఎస్ పీఏ సహకారంతో నిర్వహణ
– దేశవ్యాప్తంగా తరలి వచ్చిన 150 మంది ప్రధానోపాధ్యాయులు




సంగారెడ్డి, (భారత శక్తి ప్రతినిధి) సెప్టెంబర్ 26: జాతీయ పాఠశాల ప్రిన్సిపాల్స్ శిఖరాగ్ర సదస్సు ప్రిన్సిపాల్స్ కొలోక్వియం–2025 పేరిట హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో శుక్రవారం ప్రారంభమైంది. ప్రైవేటు పాఠశాలల ప్రధానోపాధ్యాయుల అసోసియేషన్ (పీఎస్ పీఏ) సహకారంతో నిర్వహిస్తున్న ఈ రెండు రోజుల సంగోష్ఠిలో పాల్గొనేందుకు గాను దేశవ్యాప్తంగా ఉన్న సీబీఎస్ఈ, ఐబీ, జాతీయ పాఠశాలలకు చెందిన 150 మంది ప్రిన్సిపాల్స్ తరలివచ్చారు. 'ఉన్నత విద్యను తిరిగి ఊహించుకోవడం: నాయకత్వం, విధానం, ఆచరణ' ఇతివృత్తంతో నిర్వహిస్తున్న ఈ సదస్సులో బలమైన విద్యా పర్యావరణ వ్యవస్థ కోసం పాఠశాలలు, ఉన్నత విద్య, పరిశ్రమలను అనుసంధానించే కార్యాచరణపై చర్చించనున్నారు.తొలుత, పీఎస్ పీఏ అధ్యక్షుడు రాజేంద్ర ప్రసాద్ స్వాగత ప్రసంగం చేయగా, గీతం అధ్యక్షుడు ఎం.శ్రీభరత్ ఈ రెండు రోజుల కార్యక్రమ వివరాలను తెలియజేశారు. హైదరాబాదులోని రామకృష్ణ మఠం అధ్యక్షుడు స్వామి బోధమయానంద ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై 'వేగంగా మారుతున్న ప్రపంచంలో నీతి, విలువలతో నడిచే నాయకత్వం' అనే అంశంపై ప్రసంగించారు. '2047కి అభివృద్ధి చెందిన భారత్ ను రూపొందించడం: పాఠశాలలు, విశ్వవిద్యాలయాలు, పరిశ్రమలను సమన్వయం చేయడం' అనే అంశంపై గీతం హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు ఉపన్యసించారు. తదుపరి తరం శాస్త్రవేత్తలను పెంపొందించడం: పాఠశాలల్లో ఉత్సుకత, ఆవిష్కరణలను ప్రోత్సహించడం' అనే అంశంపై ఐఐటీ ఢిల్లీ ప్రొఫెసర్ సయ్యద్ ఇ. హస్నైన్ ప్రసంగించారు. 'బలమైన పునాదులను నిర్మించడం: పాఠశాలలు, విశ్వవిద్యాలయాలు, పరిశ్రమల భవిష్యత్తును ఎలా రూపొందిస్తాయి' అనే అంశంపై లోక్ సత్తా వ్యవస్థాపకుడు డాక్టర్ జయప్రకాష్ నారాయణ్ మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సలహాదారు, ఎన్ఎస్ఏబీ సభ్యుడు డాక్టర్ జి. సతీష్ రెడ్డి 'జాతీయ అభివృద్ధి కోసం సైన్సు, టెక్నాలజీని ఉపయోగించడం'పై ఉపన్యసించారు. 'డిజిటల్ భవిష్యత్తు కోసం విద్యా నాయకులను శక్తివంతం చేయడం'పై పాన్ ఫిష్ సొల్యూషన్స్ ముఖ్య కార్యనిర్వహణాధికారి డాక్టర్ అనురాధరావు తన ఆలోచనలను పంచుకున్నారు. గ్రీస్ విద్యావేత్త, పరిశోధకురాలు డాక్టర్ రాయినా లాంపో 'స్టెమ్ విద్యలో సాంకేతికత, ఆవిష్కరణలు పెంచడం' అనే అంశంపై ప్రసంగించారు.

జ్యోతి ప్రజ్వలనతో ఆరంభమైన ఈ సంగోష్ఠిలో ఏర్పాటు చేసిన పలు సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్, డీన్–కోర్ ఇంజనీరింగ్ ప్రొఫెసర్ వీ.ఆర్. శాస్త్రి కూడా తన అనుభవాలను పంచుకున్నారు. పాఠశాల నుంచి స్థిరమైన ఉపాధి వరకు ప్రయాణంలో ఉన్న అవరోధాలపై ఆలోచింపజేసే చర్చ జరగ్గా, విద్యా ఆడిటర్ డాక్టర్ సవిత లక్ష్మణ్ సమన్వయం చేశారు. ఇక చల్లని సాయంత్రం ఆహ్లాదకరమైన సంగీతం, పలు కథనాలు, సంభాషణలతో ఒకరిని మరొకరు పరిచయడం చేసుకోవంతో తొలిరోజు సంగోష్ఠి ముగిసింది.

## యువతిని నమ్మించి మోసం చేసిన గణేష్ పై చర్యలు తీసుకోవాలి డిఎస్పీకి వినతిపత్రాన్ని అందించిన మహిళ సంఘాలు



మణుగూరు, సెప్టెంబర్ 26 (భారతశక్తి): మణుగూరుకు చెందిన వివాహితుడు మట్ట గణేష్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన యువతిని నమ్మించి మోసం చేశాడని బాధితురాలు మహిళ సంఘాలను ఆశ్రయించింది. శుక్రవారం మహిళ సంఘాల ఆధ్వర్యంలో బాధితురాలు విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళ సంఘాల నాయకురాలు మాట్లాడుతూ.. మణుగూరు మండలం, వాగు మల్లారం గ్రామంకు చెందిన మట్టా గణేష్, తండ్రి మట్టా రామారావు అనే వ్యక్తి బెంగుళూరులో యువతికి పరిచయమై ప్రేమిస్తున్నాను అనినమ్మించాడని తెలిపింది. 3 సంవత్సరాలుగా ఒకే దగ్గర పనిచేస్తూ.. బెంగుళూరులో 2 సంవత్సరాలు ఉండి 1 సంవత్సరం షేక్ పేట్లో హైదరాబాద్లో కలిసి సహజీవనం చేశామన్నారు. ఈక్రమంలో ఏదో సందర్భంలో అనుమానం కలిగి వివారాలు ఆరా తీయగా, గతంలోనే వివాహం జరిగిందని తెలిసి నిలదీయగా, మా ఆవిడకు విడాకులు ఇచ్చినని, నిన్నే పెళ్లి చేసుకుంటానని నమ్మబలికాడని రోదించింది. ఈ క్రమంలో అడపదడపా నా చేతి నుండి అకౌంట్ ద్వారా రూ. 10 లక్షలు వరకు తీసుకున్నాడని తెలిపింది. వివాహం ప్రస్థావన తరచూ తెస్తుండగా అతని భార్య అయిన మట్టా రాశి శుక్రియా చేత మాట్లాడుదాం అని పిలిపించారని తెలిపారు. 2025 జులై నెల 15న వాగు మల్లారంలో తన ఇంటి వద్దకు రాగా మట్టా రాశి శుక్రియా తల్లి, గణేష్ తండ్రి దాడికి పాల్పడి హత్యాయత్నం చేసి గాయపర్చారని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ విషయంపై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. మరో 2 నెలలు తరువాత కూడా పెళ్లి చేసుకుంటానని నమ్మించాడని వాపోయింది. అంతకుముందు బెంగుళూరులోని ఓ ప్రైవేట్ హాస్పిటల్లో గర్భం తీపించడం జరిగిందని తెలిపింది. నన్ను పెళ్లి చేసుకుంటానని, నమ్మించిమోసం చేసిన మట్టా గణేష్ పై చట్టపరమైన చర్యలు తీసుకొని కఠినంగా శిక్షించి, నాపై దాడి చేసిన మట్టా రాశిశుక్రియా, గొడుగు రమాదేవీలపై చర్యలు తీసుకోవాలని, అసభ్యంగా మాట్లాడిన మట్టా రామారావుల పై కేసు నమోదు చేయాలని మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డికి పిర్యాదు చేయడం జరిగిందని మహిళ సంఘాలు మీడియాకు తెలిపారు. ఆమెకు న్యాయం జరిగే వరకు మహిళ సంఘాలు అండగా వుంటాయని తెలిపారు. నమ్మించి మోసం చేసిన గణేష్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మహిళ సంఘాలు

## వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

కామారెడ్డి జిల్లా,(భారత శక్తి ప్రతినిధి) సెప్టెంబర్ 25: వీరనారి చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా కామారెడ్డి పట్టణంలోని ఆర్ అండ్ బి కార్యాలయం ఎదురుగా గలచాకలి ఐలమ్మ విగ్రహం బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ వీరనారి చాకలి ఇలమ్మ జయంతి ఘనంగా నిర్వహించబడిందిఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ముఖ్య అతిథిగా హాజరై చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. జిల్లా కలెక్టర్ తో పాటు జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) విక్టర్, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ చందర్లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, చాకలి ఐలమ్మ తెలంగాణ రైతాంగ పోరాటానికి ప్రతీక అని బహుజన సమాజానికి ధైర్యం, పోరాటస్ఫూర్తి నింపిన మహనీయురాలు. ఆమె త్యాగం, వీరస్వభావం తరతరాలకు ఆదర్శం" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ అభివృద్ధి అధికారి జయరాజ్ , సహాయ బీసీ అభివృద్ధి అధికారి చక్రధర్, బహుజన సంఘాల నాయకులు కొత్తపల్లి మల్లయ్య, రాజయ్య, శ్రీకాంత్, స్వామి, పవన్, అశ్వక్, నరేష్, టిఎన్ జిఓఎస్ జిల్లా అధ్యక్షులు వెంకటరెడ్డి, కార్యదర్శి నాగరాజు, బీసీ సంఘం నాయకులు శివరాములు, శంకర్, రజక సంఘం నాయకులు, జిల్లా అధికారులు, పలువురు ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొన్నారు.



## స్థానిక ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలి



నంగునూరు, సెప్టెంబరు 26(అవనివిలేకరి)
స్థానిక సంస్థల ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేందుకు ఎన్నికల అధికారులు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి వేణుగోపాల్ సూచించారు. సిద్ధిపేట జిల్లా నంగునూరు రైతు వేదికలో శుక్రవారం ఎన్నికల అధికారులకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి ఓటు కీలకంగా మారుతుందని చెప్పారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని ఎన్నికల అధికారులు జాగ్రత్తగా ఎన్నికల నిర్వహణకు చర్యలు తీసుకోవాలని చెప్పారు. మండల విద్యాధికారి తగిరెడ్డి దేశిరెడ్డి మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణ, ఓట్ల లెక్కింపు, ఉప సర్పంచ్ ఎన్నికలను ఎలాంటి పొరపాట్లు జరగకుండా తీసుకోవాలని చెప్పారు. వార్డు సభ్యుల ఎన్నిక కోసం తెలుపు రంగు బ్యాలెట్ పేపర్, సర్పంచ్ పదవికి గులాబీ రంగు బ్యాలెట్ పేపర్, ఎంపీటీసీ ఎన్నికకు గులాబీ రంగు, జెడ్పీటీసీ ఎన్నికకు తెలుపు రంగు బ్యాలెట్ పేపర్ ఉంటుందని చెప్పారు. ఛాలెంజ్ ఓట్లు, టెండర్ ఓట్ల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో వై.రాంగోపాల్ రెడ్డి, బాలరాజు ఎన్నికల నిర్వహణపై శిక్షణ ఇచ్చారు.

## కొబ్బరి పీచు పరిశ్రమని సందర్శించిన పటేల్ గూడ మహిళలు



సంగారెడ్డి, (భారత శక్తి ప్రతినిధి )సెప్టెంబర్ 26 :
సంగారెడ్డి జిల్లా అమీన్పూర్ మండలం పటేల్ గూడా లో కేంద్ర ప్రభుత్వ సంస్థ క్వాయర్ బోర్డ్ ద్వారా శిక్షణ పొందుతున్న మహిళలుగుమ్మడిదల మున్సిపల్ కేంద్రంలోని శ్రీ సత్యనారాయణ కొబ్బరి పీచు పరిశ్రమను సందర్శించారు.ఈ పరిశ్రమ వ్యవస్థాపకులు చెన్నంశెట్టి మౌనిక ఉదయ్ కుమార్ వారికి తాగి పడేసే కొబ్బరి బొండాలతో పీచు మరియు కొబ్బరి పొట్టు తయారీ విధానాన్ని మహిళలకు వివరించారు. కొబ్బరి పీచుతో కొబ్బరి తాడు మరియు వివిధ రకాల బొమ్మలు తయారు చేయవచ్చని అదేవిధంగా కొబ్బరిపొట్టుతో డీకంపోస్ట్ చేసి మొక్కలకి ఎరువుగా వాడొచ్చని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో క్వాయర్ బోర్డ్ ప్రోగ్రాం మేనేజర్ ప్రసాద్ ట్రైనర్ మీనా మహిళలు పాల్గొన్నారు.

## బి ఆర్ ఎస్ నగర శాఖ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మకు నివాళి



కరీంనగర్, సెప్టెంబర్ 26 (భారత శక్తి):
భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరీ విముక్తి కోసం తెలంగాణ తెగువను ప్రపంచానికి చాటి చెప్పి, మహిళా లోకానికి స్ఫూర్తిని నిచ్చిన ధీర వనిత చాకలి ఐలమ్మ అని బి ఆర్ ఎస్ నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్ కొనియాడారు. శుక్రవారం నగరంలోని కలెక్టరరేట్ రోడ్ లోని చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకొని ఆమె విగ్రహానికి పూలమాలవేసి ఘనగా నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో 37 వ డివిజన్
బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అరె రవి గౌడ్ 55వ డివిజన్ అధ్యక్షులు చేతి చెంద్రశేఖర్ గారు 39 వ డివిజన్ అధ్యక్షులు పటేల్ సుధీర్ రెడ్డి, పార్టీ నాయకులు అనుమల్ల ఉమశంకర్, శ్రీనివాస్, యువ నాయకులు చిలువేరి అఖిల్ పాల్గొన్నారు.

## తెలంగాణ బహుజనుల పోరాట స్పూర్తి ప్రదాత ఐలమ్మ

ఘనంగా నివాళ్లర్పించిన కేంద్ర మంత్రి బండి సంజయ్

కరీంనగర్, సెప్టెంబర్ 26 (భారత శక్తి):
తెలంగాణ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకుని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కరీంనగర్ లో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్లర్పించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ చాకలి ఐలమ్మ పోరాటం భూమి కోసమే కాదని, నిజాం పాలనలో మహిళలు, రైతులు, బహుజనులు ఎదుర్కొన్న అంతులేని వివక్షను ఎదురించిన వీరనారనీ కొనియాడారు. తెలంగాణ రైతాంగ, బహుజనుల, మహిళల ఆత్మగౌరవ పోరాటాన్ని భావి తరాలకు తెలియజేయడమేనని పేర్కొన్నారు.
బిజెపి జిల్లా శాఖ ఆధ్వర్యంలో..బిజెపి జిల్లా శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం తెలంగాణ వీర వనిత , ప్రజా పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ 130 వజయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ముందుగా చాకలి ఐలమ్మ కి పూలమాల వేసి, ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చాకలి ఐలమ్మ వీరత్వం , పోరాటస్ఫూర్తి మరువలేనివన్నారు.ఎన్నో ప్రజా పోరాటాలకు స్ఫూర్తిగా నిలిచిన గొప్ప పోరాట యోధురాలు ఐలమ్మ అని తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లా పాలకుర్తిలో పేద కుటుంబంలో ఐలమ్మ 1895 సెప్టెంబర్ 26న జన్మించిందని తెలిపారు.

# జాతీయ స్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు పారమిత హెరిటేజ్ విద్యార్థులు

కరీంనగర్, సెప్టెంబర్ 26(భారత శక్తి):



ఈ నెల 27 నుంచి 29 వరకు జాతీయ స్థాయి హ్యాండ్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ పట్టణంలోని నిజాం కాలేజ్ లో అండర్ 12 విభాగంలో జరగనున్న 17వ జాతీయ స్థాయి మినీ బాల బాలికల హండ్ బాల్ ఛాంపియన్షిప్ పోటీలకు పారమిత హెరిటేజ్ విద్యార్థులు ఎంపికయ్యారు. పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థి ఎ.హాస్య పటేల్ జాతీయ స్థాయి హ్యాండ్ బాల్ ప్రధానోపాధ్యాయులు గోపీకృష్ణ తెలిపారు. ఇటీవల హైదరాబాద్ లో జరిగిన రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ బాలికల ఎంపిక పోటీలలో అత్యంత ప్రతిభ కనబరచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారూ. జాతీయ స్టాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థిని పారమిత విద్యా సంస్థల అధినేత డాక్టర్ ఇనుగంటి ప్రసాద్ రావు, డైరెక్టర్స్ ప్రసూన, అనుకర్ రావు, రశ్మిత, రాకేష్, వి.యు.మం ప్రసాద్, హనుమంతరావు, సమన్వయకర్తలు, వ్యాయామ ఉపాధ్యాయులు ఎస్.అమరేందర్, ఎస్.రాజు లు వారిని అభినందించారు.

# బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా గుడిసె సదానందం



వేములవాడ, సెప్టెంబర్ 26 (భారత శక్తి) : వేములవాడ కోర్టు బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షునిగా శాత్రాజ్ పల్లికి చెందిన సీనియర్ న్యాయవాది గుడిసె సదానందం శుక్రవారం బార్ అసోసియేషన్ హాల్లో ప్రస్తుత అధ్యక్షులు గుండ రవి చేతుల మీదుగా బాధ్యతలు స్వీకరించారు. అక్టోబర్ 1 నుండి ఆయన పదవిలో కొనసాగనున్నారు. ఈ సందర్భంగా సదానందం మాట్లాడుతూ బార్ అసోసియేషన్ అభివృద్ధికి నా వంతు సహాయ సహకారాలు అందిస్తూ, అడ్వకేట్ల సమస్యలపై పోరాడుతానని తెలిపారు. 2025 మార్చిలో జరిగిన ఎన్నికల్లో గుండ రవి, గుడిసె సదానందం అధ్యక్ష స్థానానికి పోటీ పడగా ఇద్దరికీ చెరి సమానంగా ఓట్లు రావడంతో డ్రా పద్ధతిన చెరి ఆరు నెలలు అధ్యక్ష స్థానంలో కొనసాగాలని నిర్ణయం జరిగింది. ఆ నిర్ణయం మేరకు మొదటి ఆరు నెలలు గుండ రవి పదవిలో కొనసాగగా, 2025 అక్టోబర్ 1 నుండి 2026 మార్చి 31 వరకు గుడిసె సదానందం పదవిలో కొనసాగనున్నారు.

# ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

## నివాళులు అర్పించిన సందీప్ కుమార్ ఝా



రాజన్న సిరిసిల్ల,సెప్టెంబర్ 26 (భారత శక్తి) : చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వేడుకలు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో చేపట్టగా, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా హాజరై ముందుగా జ్యోతి ప్రజ్వలన చేశారు.అనంతరం ఐలమ్మ చిత్రపటానికి కలెక్టర్ పూల మాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. ఆమె సేవలను కొనియాడారు. కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి సౌజన్య, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం, డీవైఎస్ఓ రాందాస్, ఆయా శాఖల అధికారులు,రజక సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ జయంతి వేడుకలు



వేములవాడ, సెప్టెంబర్ 26 (భారత శక్తి) : వేములవాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా మన్మోహన్ సింగ్ జయంతి వేడుకలు నిర్వహించారు. మన్మోహన్ సింగ్ చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాగర వెంకటస్వామి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వస్తాది కృష్ణ, ఖమ్మం గణేష్ నాయకులు పుల్కం రాజు, అబ్దుల్ రజాక్, అక్కనపల్లి నరేష్, కొక్కుల రాజు, సాయిని అంజయ్య, మరిపెల్లి రాజు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగ సమస్యలపై సమరశీల పోరాటాలకు సిద్ధం

## ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు రజనీకాంత్, నాగరాజు

కరీంనగర్, సెప్టెంబర్ 26(భారత శక్తి):

విద్యార్థుల సమస్యలపై సమరశీల పోరాటాలకుఎస్ఎఫ్ఐ కరీంనగర్ జిల్లా శాఖ సిద్ధంగా ఉందని రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు శనిగరపు రజనీకాంత్, తాళ్ళ నాగరాజు లు స్పష్టం చేశారు. శుక్రవారం జిల్లా కమిటీ సమావేశం కోతి రాంపూర్ లోని ముకుందలాల్ మిశ్రా భవన్లో నిర్వహించారు.ఈ సందర్భంగా అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యారంగం అణచివేయబడుతుందని, ప్రదానంగా కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలే అన్నారు. ప్రభుత్వం అధికారంలోకి రాగానే విద్యారంగం పూర్తిగా వెనుకబడిపోయిందని, రోజు రోజుకు సమస్యలతోని స్వాగతాలు పలుకుతున్న పరిస్థితి రాష్ట్రవ్యాప్తంగా నెలకొందని ఆరోపించారు. ప్రాథమిక విద్య నుండి ఉన్నత విద్య వరకు ప్రతి దానిలో పూర్తిగా బడ్జెట్ కేటాయించకుండా అరకొర బడ్జెట్ కేటాయించడం దారుణమన్నారు.విద్యా వ్యవస్థ ఎలా అభివృద్ధి సాధ్యం అవుతుందని ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డి తన ప్రసంగాలతో విద్యార్థులని మభ్యపెట్టడం తప్ప విద్యార్థులకు చేసిందేమీ లేదని ఆగ్రహం వ్యక్తం చేసారు. ప్రజా పాలన ప్రజాపాలన అంటూ నిర్బంధ పాలన వ్యవహరిస్తూ ప్రశ్నించే గొంతుకలను అణిచివేయడంలో కేసీఆర్ ప్రభుత్వం కంటే నియంత్రత్వంగా వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు. రాష్ట్రంలో సాంప్రదాయ ట్రేడ్స్ కొనసాగించి ఏటిసి అడ్వాన్సుడ్ ట్రైనింగ్ సెంటర్స్ పేరుతో ప్రైవేటు సంస్థలకు ఐటిఐ కోర్సులను ఊడిగం చేసే రకంగా ప్రభుత్వం వ్యవహరిస్తుందని అన్నారు. ఖాళీగా ఉన్న సీట్ల భర్తీ వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఎల్ ఓ సి ఎఫ్ నీ వెనక్కి తీసుకోవాలి వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వ యూనివర్సిటీల దెబ్బ తీసేవిధంగా కేంద్ర ప్రభుత్వం కుట్ర పన్నుతుందనీ తెలియజేశారు. విద్యా వ్యతిరేక విధానాలకు కేంద్ర




ప్రభుత్వం పాల్పడితే విద్యార్థులు అందరూ పోరాటాలకు సిద్ధం అవుతారని హెచ్చరించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గజ్జెల శ్రీకాంత్ మాట్లాడుతూ నాలుగు రోజుల పాటు కరీంనగర్ జిల్లా వేదికగా రాష్ట్ర స్థాయి నాయకత్వ శిక్షణా తరగతులు ముకుందలాల్ మిశ్రా భవన్లో ఘనంగా జరిగాయని, ఈ తరగతులలో రాష్ట్ర నలుమూలల నుండి విద్యార్థి నాయకులు హాజరాయ్యారని చెప్పారు. రాష్ట్ర స్థాయి తరగతులకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. రాష్ట్రస్థాయి శిక్షణ తరగతుల స్ఫూర్తితో కరీంనగర్ జిల్లాలో మరిన్ని పోరాటాలు చేయడానికి ఉద్యమిస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు దామెర కిరణ్, రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ మక్కపల్లి పూజ, జిల్లా అధ్యక్షులు అరవింద్, జిల్లా ఉపాధ్యక్షులు వినయ్ సాగర్, నాగుల శ్రీజ, జిల్లా సహాయ కార్యదర్శిలు దుర్గం భోగేష్, ఎల్కటూరి ఇషాక్ , జిల్లా కమిటీ సభ్యులు రత్నం సురేష్ ,మానస, సందేశ్, రాకేష్,నాయకులు అక్షయ్,నరేష్,సాయి తదితరులు పాల్గొన్నారు.

# పండుగ పూట కార్మికులు పస్తులుండలా?

## - సిఐటీయూ ఆధ్వర్యంలో జీపి వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా

కరీంనగర్, సెప్టెంబర్ 26(భారత్ శక్తి):

గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ (సిఐటీయూ) ఆధ్వర్యంలో శుక్రవారం కరీంనగర్ కలెక్టరేట్ కార్యాలయం ముందు కార్మికులతో కలిసి ధర్నా చేపట్టారు. ధర్నానుద్దేశించి సిఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికులకు గత మూడు నెలలుగా జీతాలు ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. తెలంగాణ పెద్ద పండుగలైన బతుకమ్మ, దసరాలకు కార్మికులను పస్తులుంచుతారా అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. తెలంగాణ ప్రభుత్వం పంచాయితీ కార్మికుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే పీఎఫ్ ఈఎస్ఐ సదుపాయం కల్పించాలని, 51వ జీవోను సవరించి మల్టిపర్పస్ రద్దు చేయాలని కోరారు. ప్రమాదవశాత్తు డ్యూటీలో మరణించిన కార్మికులకు ప్రభుత్వమే 20లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. గ్రీన్ చానల్ ద్వారా వేతనాలు చెల్లించాలని, రెండవ పీఆర్సీ పరిధిలోకి పంచాయతీ సిబ్బందిని చేర్చాలని కోరారు. జీవో నంబర్ 60 ప్రకారం వేతనాలు కేటగిరి వారిగా చెల్లించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. వెంటనే ప్రభుత్వ ఎన్నికల మేనిఫెస్టో లో ప్రకటించిన పంచాయితి కార్మికులకు ఉద్యోగ



భద్రత కల్పించి కనీస వేతనం అమలు చేయాలని, లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా దశల వారీగా సమ్మె పోరాటానికి సిద్ధం అవుతామని హెచ్చరించారు. అనంతరం అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఉప్పునీటి శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు రాచర్ల మల్లేశం, జిల్లా సహాయ కార్యదర్శి వడ్లురి లక్ష్మీనారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు కాశిపాక శంకర్, నాయకులు ఎలుక పెల్లి సారయ్య, మహంకాళి కొమురయ్య, ఆకునూరి సుధాకర్, బండ సమ్మయ్య, రమేష్, కండే సదయ్య, గాజర్ల రాజు, లద్దునూరి కుమార్, బొజ్జ మదనమ్మ, లక్ష్మిలతో పాటు సుమారు 200 పైగా కార్మికులు పాల్గొన్నారు.

# ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

## అదనపు కలెక్టర్ చంద్రశేఖర్



సంగారెడ్డి, (భారత శక్తి ప్రతినిధి )సెప్టెంబర్ 26:

చాకలి ఐలమ్మ 130 వ జయంతిని పురస్కరించుకొని వీరనారి చాకలి ఐలమ్మ గొప్ప పోరాట యోధురాలు, ఆమె ఆశయాలను ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ అన్నారు.నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా భూమికోసం ,భుక్తి కోసం పోరాడిన దీర వనిత చాకలి ఐలమ్మ అని సంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ అన్నారు.శుక్రవారం సంగారెడ్డి కలెక్టరేట్లో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా ముందుగా కలెక్టరేట్ సమీపంలో ని చాకలి ఐలమ్మ విగ్రహానికి జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అంజయ్యతో కలిసి అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కలెక్టరేట్ లోని సమావేశ మందిరం లో చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి సంస్మరణ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన దీర వనిత చాకలి ఐలమ్మ అని ,రజాకర్ల ఆకృత్యాలను, ఆగడాలను నిరసిస్తూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం లో ముందు వరుసలో నిలిచిన మహనీయురాలు చాకలి ఐలమ్మ అన్నారు. సమాజంలోని బడుగు బలహీన వర్గాల ప్రజలను ఏకతాటిపైకి తీసుకువచ్చి నిజమైన కృషి పాలనపై పోరాటం చేసిన దీర వనిత గా ఐలమ్మను కొనియాడారు. ఆమెను స్ఫూర్తిగా తీసుకొని నేటి మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం మహిళా సంక్షేమం కోసం మహిళా శక్తి లాంటి అనేక కార్యక్రమాలు చేపట్టిందని వాటిని సద్వినియోగం చేసుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమం జిల్లా బిసి సంక్షేమ అధికారి జగదీష్, బీసీ సంఘాలు, రజక సంఘాల నాయకులు, వివిధ సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సదాశివనగర్ ఆదర్శ పాఠశాలలో ప్రిసైడింగ్ అధికారుల శిక్షణ కార్యక్రమాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్



కామారెడ్డి జిల్లా,(భారత శక్తి ప్రతినిధి) సెప్టెంబర్ 26: శుక్రవారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సదాశివనగర్ మండల కేంద్రంలో ఆదర్శ పాఠశాలలో జరుగుచున్న ప్రిసైడింగ్ అధికారుల శిక్షణ కార్యక్రమాన్ని సందర్శించడం జరిగింది. శిక్షణ కార్యక్రమం ఉద్దేశించి మాట్లాడుతూ, ఎన్నికలు సజావుగా జరగాలంటే పూర్తి అవగాహన ఉండాలని శిక్షణ కార్యక్రమం సద్వినియోగం చేసుకొని సందేహాలు ఉంటే నివృత్తి చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా ఎన్నికల ప్రక్రియలో పూర్తి బాధ్యతాయుతంగా ఉండాలని పొరపాట్లు జరుగుతే చట్టపరమైన చర్యలు ఉంటాయని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి మురళి, జిల్లా పరిషత్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి రమేష్ బాబు, డివిజనల్ పంచాయతీ అధికారి శ్రీనివాస్, ఎంపీడీవో సంతోష్ కుమార్ , తాసిల్దార్ సత్యనారాయణ, మండల విద్యాధికారి యోసఫ్, మండల పంచాయతీ అధికారి సురేందర్, మాస్టర్ శిక్షకులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు



సంగారెడ్డి,(భారత శక్తి ప్రతినిధి )సెప్టెంబర్ 26 :

చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకొని సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పాల్గొని ఐలమ్మ చిత్రాటానికి పూలు వేసి నివాళులర్పించారు. చాకలి ఐలమ్మ తెలంగాణ గర్వకారణం, ఆమె ధైర్యసాహసాలు, నిర్భయ పోరాటం ప్రతి తరానికి ప్రేరణ అని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పేర్కొన్నారు. సామాజిక సమానత్వం కోసం, బడుగు వర్గాల హక్కుల కోసం ఐలమ్మ చేసిన పోరాటం ఎప్పటికీ చరిత్రలో నిలుస్తుంది అని అన్నారు.ఐలమ్మ ధైర్యం, త్యాగం ప్రస్తుత తరానికి ప్రేరణనిస్తుందని చింతా ప్రభాకర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి నర్సింలు, జీవ శ్రీనివాస్, నావజ్ రెడ్డి, గొల్ల ఆంజనేయులు, పరశురామ్ తదితరులు ఉన్నారు.

# స్థానిక ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్, సెప్టెంబర్ 26 (భారత శక్తి):

ఎన్నికల నియమనిబంధనలు పాటిస్తూ స్థానిక సంస్థల ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలని కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ ఆడిటోరియంలో జడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికల ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారుల పాత్ర కీలకమన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సిద్ధంగా ఉండాలని తెలిపారు. ప్రతి అంశంపై అవగాహన పెంచుకొని అధికారులు, సిబ్బంది సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. ఎన్నికల నిర్వహణలో ఏవైనా అనుమానాలు, ఇబ్బందులు ఉంటే ఉన్నత అధికారుల దృష్టికి తీసుకురావాలని చెప్పారు. ఓటర్లకు ఇబ్బంది రాకుండా పోలింగ్ కేంద్రాల వద్ద సరిపడా స్ట్రాంగ్ రూములు, బ్యాలెట్ బాక్సులు, తాగునీరు, మరుగుదొడ్లు, వీల్ చైర్లు తదితర సౌకర్యాలతో పాటు ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామగ్రి ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎన్నికల వేళ పొరపాట్లకు తావివ్వకుండా ప్రతిక్షణం అప్రమత్తంగా ఉంటూ పారదర్శకంగా వ్యవహరించాలని పేర్కొన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ హ్యాండ్ బుక్ లో ఉన్న నిబంధనలు తప్పనిసరిగా పాటించాలన్నారు. సందేహాలు నివృత్తి చేసుకొని ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేలా కృషి చేయాలన్నారు. చెక్ లిస్ట్ తయారు చేసుకుని నిబద్ధతతో పనిచేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో జడ్పీ డిప్యూటీ సీఈవో, మాస్టర్ ట్రైనర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు. వీరనారి ఐలమ్మ ఆశయాలు కొనసాగించాలితెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన వీరనారి.. చాకలి ఐలమ్మ అని, ఆమె పోరాట స్ఫూర్తి ఆదర్శనీయమని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. శుక్రవారం చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా జిల్లా కేంద్రంలో ఉన్న ఐలమ్మ విగ్రహానికి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, నగర పాలిక కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ అధికారి అనిల్ ప్రకాష్ లు పాల్గొన్నారు.


# మున్నూరు కాపు కార్పొరేషన్ ను ఏర్పాటు చేయాలి-రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య పటేల్

ఖమ్మం బ్యూరో, (భారత శక్తి) సెప్టెంబర్ 26: జిల్లా మున్నూరు కాపు పటేల్ సంఘం ఆధ్వర్యంలో జిల్లా మున్నూరు కాపు సంఘం ముఖ్య నాయకుల సమావేశం శుక్రవారం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి తెలంగాణ మున్నూరు కాపు సంఘం పటేల్స్ రాష్ట అధ్యక్షులు డాక్టర్ కొండ దేవయ్య పటేల్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ...... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు కోసం ఫండ్స్ నిధులు సాధించకోవాలంటే మనం ఐక్యంగా ఉండాలని తెలంగాణ రాష్ట్రంలో మన జనాభా లెక్కల కోసం ప్రతి ఇంటిలో కుటుంబ సభ్యుల సభ్యత్వం నమోదు చేయాలి కాబట్టి రాష్ట కమిటీ సభ్యులు గా కొంత మంది సభ్యులను ఎంపిక చేయడం జరిగిందన్నారు. స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్గా శెట్టి రంగారావు పటేల్ ని ఎంపిక చేయడం జరిగిందన్నారు. స్టేట్ వైస్ ప్రెసిడెంట్ పసుపులేటి దేవేందర్ పటేల్, స్టేట్ సెక్రటరీ గోవిందు శ్రీనువాసురావు, రాష్ట సహాయ కార్యదర్శి సూరంశెట్టి కిషోర్ పటేల్, స్టేట్ ఆర్గనేజింగ్ సెక్రటరీ వేముల కృష్ణ ప్రసాద్ పటేల్ అందరికి నియామక పత్రాలు కొండ దేవయ్య పటేల్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడూతు.... ఉమ్మడి ఖమ్మం జిల్లాలో జనాభా లెక్కల సేకరణ కోసం పది వేల



మందికి సభ్యత్వం కోసం బుక్స్ నూతన కమిటీ సభ్యులకు అందజేశారు ఈ కార్యక్రమం కొత్త సీత రాములు సభ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మున్నూరు కాపు పటేల్స్ నాయకులు పోదిల రవికుమార్ పటేల్, కనకం జనార్దన్ పటేల్, సూరంశెట్టి నాగ భూషణం, జీ శ్రీదేవి కార్పరేటర్స్ రాపర్తి శరత్, చామకూరి వెంకట నారాయణ, మాదురీ పూర్ణ పటేల్, మదూరి సైదారావు, జే వి ల్ నరసింహరావు, నారాల నరేష్ చెరుకూరిపూర్ణ, మాదంశెట్టి హనుమంత రావు, విప్లవ కుమార్ పటేల్, సొడం నరసింహ రావు, దేవిశెట్టి వెంకటేశ్వర్లు, తాళ్లూరి సోమయ్య, సూరయ్య, ఆర్ కె నాయుడు, జయ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో సుస్థిర ఆదాయ మార్గాలను అభివృద్ధి చేయాలి: జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి




కడప, సెప్టెంబర్ 26(భారత శక్తి ప్రతినిధి) : స్థనిక వనరులను సద్వినియోగం చేసుకుని గ్రామాల్లో సుస్థిర ఆదాయ మార్గాలను అభివృద్ధి చేయాలని.. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి డ్వామా, ఉద్యాన, మండల అభివృద్ధి అధికారులను ఆదేశించారు. "ఎన్ఆర్ఈజీఎస్ పథకం ద్వారా నీటి భద్రత – గ్రామీణాభివృద్ధి" అనే అంశంపై.. కేంద్ర గ్రామీణాభివృద్ధి, వ్యవసాయ రైతు సంక్షేమ శాఖా మంత్రి శివరాజ్ సింగ్ చౌహన్, కేంద్ర జలశక్తి అభియాన్ శాఖ మంత్రి సి.ఆర్. పాటిల్ సంబందిత శాఖల కార్యదర్శులతో కలిసి.. అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కడప కలెక్టరేట్ లోని విసి హాలు నుండి జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి హాజరయ్యారు.కేంద్ర మంత్రుల వీసీ ముగిసిన అనంతరం డ్వామా, ఉద్యాన, మండల అభివృద్ధి అధికారులు, అనుబంధ శాఖల అధికారులతో ఎన్ఆర్ఈజీఎస్ %ఌ% జిల్లా నీటి యాజమాన్య సంస్థ ఆధ్వర్యంలో జిల్లాలో చేపడుతున్న, చేపట్టాల్సిన వివిధ రకాల పనుల పురోగతిపై.. జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... వాటర్ షెడ్లు, ఫారం పాండ్లు, ఇంకుడు గుంతలు, స్టార్మ్, రైన్ వాటర్ హార్వెస్టింగ్ నిర్మాణాల ద్వారా.. సమీప నీటి వనరులను సద్వినియోగం చేసుకుంటూ.. వ్యవసాయ, ఉద్యాన పంటల సాగుతో మెట్ట భూములను సాగులోకి తీసుకురావాలన్నారు. వ్యవసాయంలో అంతర్భాగమైన ఉద్యాన పంటలను గ్రామాల్లో అభివృద్ధి చేసే లక్ష్యంగా.. ప్రణాళికలు రూపొందించాలన్నారు. అందుకోసం డ్వామా, ఉద్యాన, మండల అభివృద్ధి అధికారులు, అనుబంధ శాఖల సమన్వయంతో క్షేత్రస్థాయిలో కృషి చేయాలన్నారు. జిల్లాలో ఈ ఆర్థిక సంవత్సరం లోపు ఒక్క లక్ష ఎకరాల్లో ఉద్యాన పంటలను సాగులోకి తేవాలని, అందులో భాగంగా ఈ ఏడాది చివరి నాటికి కనీసం 50 వేల ఎకరాల్లో ఉద్యాన పంటలను సాగులోకి తీసుకువచ్చే దిశగా చర్యలు చేపట్టాలన్నారు. అందుకోసం.. అనుబంధశాఖలన్నీ అభివృద్ధి కమిటీగా ఏర్పడి.. గ్రామాల్లో మొత్తం పచ్చదనంతో నింపాలన్నారు. డ్వామా, భూగర్భజల శాఖ అధికారుల సహకారంతో నీటి వనరులను పెంపొందిస్తూ.. ప్రణాళిక ప్రకారం వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. వ్యవసాయ సాగుతో పాటు... 60% పైగా ఉద్యానసాగును, మిగిలిన సూక్ష్మ శాతాన్ని పశు సంపదతో పునరుజ్జీవ కల్పన సాధించాలన్నారు. పశుసంవర్థక వైపు మళ్లించేందుకు.. సుస్థిరమయిన వనరులను సమకూర్చేందుకు ప్రణాళికలు రూపొందించాలన్నారు. దేశంలోని గ్రామీణ ప్రాంతాల్లో సుస్థిర ఆదాయాన్ని పెంపొందించే ఒక మైలురాయిగా ఎన్ఆర్ఈజీఎస్ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. ఈ పథకం ద్వారా.. ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాన్నైనా చేపట్టేందుకు మెండైన అవకాశాలు ఉన్నాయన్నారు. లేబర్ కంపోనెంట్, మెటీరియల్ కంపోనెంట్ తో పాటు... మన జిల్లాలోని వనరులను సద్వినియోగం చేసుకుంటూ.. పెట్టుబడి లేకుండానే.. ప్రభుత్వ నిధులతో పండ్లతోటల పెంపకాన్ని విస్తారంగా చేపట్టవచ్చన్నారు. ఆ దిశగా ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన భద్రత ఎంపీడీవోలు, ఏపివోల పైన ఉందన్నారు. మీటింగులు ఏర్పాటు చేసి సుస్థిర ఆదయనాన్నిచ్చే మార్గాలపై రైతుల్లో అవగాహన పెంచాలని సూచించారు.ముందుగా అన్ని గ్రామాల్లో సామాజిక స్థితిగతులు, ఆర్థిక స్థితిగతులు, అక్కడ అందుబాటులో ఉన్న వనరులు, నీటి వనరులను సద్వినియోగం చేసుకునేందుకు చేపట్టాల్సిన చర్యలకు సంబందించిన ప్రణాళికలు రూపొందించడం.. వంటి అంశాలపై దృష్టి సారించాలన్నారు. జిల్లాలోని అన్ని మండలాల్లో సుస్థిర అభివృద్ధి సాధనకు ఎన్ ఆర్ఈజీఎస్ ద్వారా అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు.భవిష్య తరాలకు ఉద్యాన సాగు యొక్క అవసరం, ఆవశ్యకత ఎంతో ఉందన్నారు. ప్రకృతి వ్యవసాయ సాగుబడి, అందులో లాభాలపై గ్రామీణ ప్రాంత ప్రజలకు విస్తృత స్థాయి అవగాహన పెంపొందించాల్సి అవసరం ఇంధన ఉందన్నారు.బయోడైవర్సిటీ విధానం ద్వారా అన్ని రకాల పంటలను పండించేలా రైతులను, యువతను ప్రోత్సహించాలన్నారు. ఇందులో క్యాటిల్ షెడ్ లు, టెర్రస్ గార్డెన్స్, కిన్నెర గార్డెన్స్, గోకులం న్యూట్రిషన్ కమ్యూనిటీ నర్సరీలు, గ్రీన్ మెన్యూర్ యూనిట్లను అభివృద్ధి చేయాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ అనుబంధ రంగాలైన ఉద్యాన పంటలను అభివృద్ధి చేసే దిశగా.. ఆయా ప్రాంతాల్లో వనరుల ఆధారంగా మైక్రో ఇరిగేషన్ ద్వారా పంటల సాగుకు రైతులు మొగ్గు చూపేలా వారిలో అవగాహన పెంపొందించాలన్నారు. ఈ సమావేశంలో డ్వామా పిడి అదిశేషారెడ్డి, భూగర్భ గనుల శాఖ డిడి మురళీధర్, ఇరిగేషన్ అధికారులు, అన్ని మండలాల ఎంపిడివోలు, డ్వామా.ఎపిడీలు, ఏ పివోలు, ఉద్యాన శాఖ అధికారులు, అనుబంధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జీఎస్టీ తగ్గింపుపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించండి: జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

కడప, సెప్టెంబర్ 26(భారత శక్తి ప్రతినిధి) : జీఎస్టీ పన్నుల తగ్గింపుపై ప్రజలకు పూర్తి అవగాహన కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన "సూపర్ జీఎస్టీ%-%సూపర్ సేవింగ్స్" కార్యక్రమాన్ని జిల్లాలో విస్తృతంగా ప్రచారం చేయాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు.

కడప కలెక్టరేట్ లోని విసి హాలులో "సూపర్ జీఎస్టీ%-%సూపర్ సేవింగ్స్", జీఎస్టీ 2.0 కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి. అన్ని శాఖకు అధికారులతో సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఈనెల 25 నుంచి అక్టోబర్ 19 వరకు "సూపర్ జీఎస్టీ%-%సూపర్ సేవింగ్స్" పై ప్రజల్లో అవగాహన, వివిధ రూపాల్లో ప్రచార కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. అందులో భాగంగా..

ఈ నెల 25 నుండి 29 వరకు స్వయం సహాయ సంఘాలు, గ్రామ సంఘాలు, గ్రామ/వార్డు సచివాలయం సమావేశాలు, వ్యాపార సంస్థల ద్వారా ఇంటింటికీ వెళ్ళి జీఎస్టీ పన్నుల తగ్గింపుపై మరియు నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించే అంశాలపై ప్రజలకు వివరించాలన్నారు.

ఈనెల 30 నుంచి అక్టోబర్ 6 వరకు వ్యవసాయం, ఇతర వృత్తులవారికి సంబంధించిన రైతుసేవ కేంద్రాల్లో ట్రాక్టర్ ర్యాలీలు, వ్యవసాయ యంత్రాల ప్రదర్శనల ద్వారా తగ్గింపుల ధరల గురించి అవగాహన కల్పించాలన్నారు.



అక్టోబర్ 7 నుంచి 13 వరకు మానవ వనరుల అభివృద్ధి, డిజిటల్ సాకారంలో భాగంగా పాఠశాలలు, కళాశాలల వ్యాసరచన, చిత్రలేఖనం, వక్తృత్వ పోటీలను నిర్వహించాలని సూచించారు.అక్టోబర్ 14 నుంచి 18 వరకు స్మార్ట్ సాకార (ప్రదర్శనలు), అక్టోబర్ 19న నిజమైన దీపావళి కార్యక్రమం నిర్వహించాలని అధికారులకు ఆదేశించారు. కార్యక్రమంలో ముందుగా జాయింట్ కమిషనర్ స్టేట్ టాక్సెస్ జి. సుమతి కొత్త జిఎస్టీ ప్రకారం వివిధ రంగాల వారీగా జిఎస్టీ వర్తింపు ఎలా జరుగుతుందనే వివరాలను క్లుప్తంగా వివరించారు. ఈ సమావేశంలో డిఆర్వో విశ్వేశ్వర నాయుడు, జడ్పీ సీఈఓ ఓబులమ్మ, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయంపై జిల్లా రైతుల్లో అవగాహన పెంచాలి: జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

కడప, సెప్టెంబర్ 26(భారత శక్తి ప్రతినిధి): ప్రకృతి వ్యవసాయంపై రైతుల్లో అవగాహన పెంపొందించి, ఔత్సాహిక రైతులకు అవసరమైన వనరులను సమకూర్చాల్సిన అవసరం ఉందని.. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులను ఆదేశించారు.

కలెక్టరేట్ లోని బోర్డు మీటింగ్ హాలులో.. "ప్రజల భాగస్వామ్యంతో ప్రకృతి వ్యవసాయం" (ఏపీ సీఎన్ఎఫ్) కార్యక్రమం జిల్లాలో అమలు తీరు, విస్తరణపై.. జిల్లా వ్యవసాయ, ప్రకృతి వ్యవసాయ అధికారులు, అనుబంధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రకృతి, సంప్రదాయ వ్యవసాయ సాగు, అందుకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించడంలో వైఎస్ఆర్ కడప జిల్లా రాష్ట్రంలోనే ప్రత్యేక దృష్టి ఉందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం జిల్లాకు నిర్దేశించిన లక్ష్యం మేరకు.. ఆయా గ్రామాల రైతు సేవా కేంద్రాల పరిధిలోని విలేజ్ అగ్రికల్చర్ సహాయకులు, వ్యవసాయ ధికారులు, విలేజ్ హార్టికల్చర్ సహాయకులు, హార్టికల్చర్ అధికారులు పూర్తి బాధ్యతలు నిర్వహించాలన్నారు.

సంప్రదాయ వ్యవసాయ సాగు పద్ధతులను అమలు చేసేందుకు.. ఆయా గ్రామాలను యూనిట్లుగా తీసుకుని.. వివోలు, స్వయం సహాయక సంఘాల సభ్యులను ఈ ప్రక్రియలో బాగా స్వామ్యం చేయాలన్నారు. టార్గెట్లు నిర్ణయించుకుని అన్ని యూనిట్ల మంజూరు పూర్తి చేసి.. జిల్లా లక్ష్యాన్ని ఛేదించాలన్నారు. ఇందుకోసం ఆయా విభాగాల అధికారులు అవసరమైన ఆబ్జెక్ట్స్ ను తయారు చేసి సమర్పించాలన్నారు.

జిల్లాలో స్థలం అనుకూలత ఉన్న అంగన్వాడీ కేంద్రాల్లో లేదా పాఠశాలల్లో... న్యూట్రీగార్డెన్స్ ఏర్పాటుకు మ్యాపింగ్ చేయాలన్నారు.



సంబందిత అంగన్వాడీ ఆయాలలో సంబందిత అంగన్వాడీ సిబ్బందితో.. అలాగే పాఠశాలల్లో పాఠశాల పేరెంట్స్ కమిటీలు ఏర్పాటు చేసి.. నిర్వహణ, సహకార బాధ్యతలు అప్పజెప్పాలన్నారు.

అంతేకాకుండా.. వ్యవసాయశాఖ, ఉద్యానవన శాఖ, పశుసంవర్ధక శాఖ, జిల్లా నీటి యాజమాన్య సంస్థ, ఎస్సి కార్పొరేషన్ సంస్థ మొదలైన అన్ని అనుబంధ శాఖలు వారి పరిధిలో నిర్వహించాల్సిన బాధ్యతలను సకాలంలో నిర్వహిస్తూ.. జిల్లాకు కేటాయించిన లక్ష్యం సాధనకు కృషి చేయాలన్నారు. స్వయం సహాయక సంఘాలు, వివోలు, ఎన్పీఎం (నాన్ పెస్టిసైడ్ మేనేజ్మెంట్) షాప్ నిర్వాహకులను కూడా.. న్యూట్రీ గార్డెన్ లకు నిర్వహణ, సహకారం అందించేలా ప్రొసీడింగ్స్ తయారు చేయలన్నారు.

బయోడైవర్సిటీ విధానం ద్వారా అన్ని రకాల పంటలను పండించేలా రైతులను, యువతను ప్రోత్సహించాలన్నారు. ఇందులో క్యాటిల్ షెడ్ లు, టెర్రస్ గార్డెన్స్, కిన్నెర గార్డెన్స్, గోకులం న్యూట్రిషన్ కమ్యూనిటీ నర్సరీలు, గ్రీన్ మెన్యూర్ యూనిట్లను అభివృద్ధి చేయాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ అనుబంధ రంగాల అభివృద్ధి చేసే దిశగా.. ఆయా ప్రాంతాల్లో వనరుల ఆధారంగా ప్రకృతి వ్యవసాయం, అనుబంధ పంటల సాగుకు రైతులు మొగ్గు చూపేలా వారిలో అవగాహన పెంపొందించాలన్నారు.

సేంద్రియ సాగుబడిలో పండించిన పంట దిగుబడులను ఇప్పుడిప్పుడే పట్టణ ప్రాంత ప్రజల నుండి ఆదరణ మరింత పెరుగుతోందన్నారు. భవిష్య తరాలకు ప్రకృతి వ్యవసాయం యొక్క అవసరం, ఆవశ్యకత ఎంతో ఉందన్నారు. ప్రకృతి వ్యవసాయ సాగుబడి, అందులో లాభాలపై గ్రామీణ ప్రాంత ప్రజలకు విస్తృత స్థాయి అవగాహన పెంపొందించాల్సి అవసరం ఉందన్నారు. ప్రకృతి వ్యవసాయ సిబ్బందితో అన్ని శాఖలు పూర్తి స్థాయిలో సహకరించి, క్షేత్ర స్థాయి సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ ఆరోగ్యకర దిగుబడులను ఉత్పత్తి చేసేందుకు సహకరించాలని అధికారులను ఆదేశించారు.

ఈ సందర్భంగా.. 5 అంతస్తుల పంటల విధానం, ఎస్సి, ఎస్టీ భూముల్లో ప్రకృతి వ్యవసాయం చేపట్టేలా చూడడం, సుస్థిర మెట్ట సేద్య పద్ధతి, స్వయం సహాయక సంఘ సభ్యులకు న్యూట్రీ గార్డెన్స్, అంగన్వాడీ కేంద్రాలలో న్యూట్రీ గార్డెన్స్, దేశీ ఆవుల కొనుగోలు, ఎన్.పి.ఎం. షాప్ ల నిర్వహణ, విత్తన బ్యాంకులు ఏర్పాటు, సీడ్ టు సీడ్ కిట్స్, నవధాన్య కిట్స్ తయారీ వంటి విషయాలపై సంబంధిత అధికారులకు దిశా నిర్దేశం చేశారు.

# భారత్ లో పేదరికం తగ్గేది ఎప్పుడో?

## ప్రగతి వెలుగుల్లో తగ్గని పేదరికం

78 సం" రాల స్వతంత్ర భారత్ లో కేంద్ర ప్రభుత్వం అవలంభించిన వ్యవసాయ' ఆర్థిక 'ప్రణాళిక' పారిశ్రామిక పెట్టుబడి 'ఉత్పత్తి ' మార్కెటింగ్ సమాచార ' విదేశీవర్తకం ' సాంకేతిక' పరిజ్ఞాన విధానాల వల్ల ధనికులు మరింత ధనవంతులై పేదవారు మరింత పేదరికంలోకి నెట్టి వేయబడి దేశంలో వివిధ వర్గాల ప్రజల ఆదాయాల్లో సంపదలో ఆర్థిక వ్యత్యాసాలు విపరీతంగా పెరిగాయి .

ప్రపంచంలో 5 పెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉన్న ఇండియా 2030 నాటికి మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ స్థానానికి చేరుకుంటుందని ఎస్' అండ్' పీ గ్లోబల్ రేటింగ్ సంస్థ తాజాగా ప్రకటించడం గమనార్హం.

దంద్వ ఆర్థిక వ్యవస్థ

3.6 లక్షల కోట్ల డాలర్ల స్థాయిలో వున్న భారత దేశ ఆర్థికవ్యవస్థపరిమాణం2046 నాటికి 8 రెట్లకు పెరుగు తుందన్న నివేదికల అధ్యయనాలు వెల్లడించడం వినడానికి గొప్పలు చెప్పుకునే పరిస్థితిలో ఉన్నప్పటికీ మరోవైపు దేశంలో అట్టడుగు స్థాయిలో జీవిస్తున్న పేదల సంఖ్య ఆశించిన స్థాయిలో తగ్గని విచిత్ర స్థితి నెలకొనడం విచారకరం. దేశంలో ధంద్వ ఆర్థిక వ్యవస్థ అమల్లో వుంది.

పేదలు ఉన్న జనాభా భారత్

ఐక్యరాజ్య సమితి ఇటీవల వెల్లడించిన తాజా నివేదిక ప్రకారం ప్రపంచ దేశాల్లో పేద ప్రజల జనాభా ఎక్కువగా భారతదేశంలోనే ఉన్నారని. ప్రపంచ వ్యాప్తంగా 110 కోట్ల మంది పేదలు ఉండగా అందులో 23.4 కోట్ల మంది భారతదేశంలోనే ఉన్నారనే విషయాన్ని తమ అధ్యయనంలో వెల్లడించింది. మన ప్రగతి వెలుగుల మాటున మగ్గిపోతున్న జీవితాలకు అద్దం పడుతుంది .ప్రజల ఆదాయాలు' జీవన ప్రమాణాల్లో మెరుగుదల అభివృద్ధికి సరైన కొల మాణాలు. జి' డి 'పిలో ఉన్నత స్థాయికి చేరుతున్న ఇండియా తలసరి ఆదాయం పరంగా 140 దేశాల కన్నా దిగువన ఉంది.

ఆక్స్ఫామ్ నివేదిక ప్రకారం

జనాభాలో ఒక శాతం చేతుల్లో40 శాతం దేశ సంపద కేంద్రీకృతమై ఉంది .ఆర్థిక ప్రగతి తో ప్రజ్వరిల్లుతున్న ఆర్థిక వ్యవస్థలో ఆర్థిక అసమానతలు 'పేదరికం నిరుద్యోగం 'రూపుమా పడంలోప్రభుత్వం విఫలమైంది.

తగ్గని దారిద్ర్యం

సమాజంలో ఉన్నత వర్గాల సంపద ఆదాయం పెరుగుతూ ఉంటే దిగువ శ్రేణిలో వున్న వారి పరిస్థితి నానాటికి దిగజారిపోతుంది. ధనికులు మరీ ధనికులై పేదలు మరింత పేదరికంలోకి కుంగి పోతున్నారు. దారిద్ర్య రేఖ కింద జీవించే ప్రజల శాతం ఆశించిన మేరకు తగ్గలేదు.

సంపదబికేంద్రీకరణ

ఆర్థిక వ్యవస్థలో మొత్తం జాతీయ సంపద 71% జనాభాలో పై 10 శాతం కలిగి ఉన్నారు. ఇండియాలో 119మంది బిలియనీర్లు వున్నారు. వీరి సంపద పది ఏళ్లలో 10 రెట్లు పెరిగింది.

మనదేశంలో రోజుకు 70 మంది కొత్తగా మిలియనీర్లు అవుతున్నారు. దేశంలో ఉత్పత్తి చేయబడిన73శాతం దేశంలో అత్యంత ధనవంతులైన1శాతంమందికి చేరింది.670మిలియన్ పేదల సంపదలో కేవలం1 శాతం మాత్రమే పెరుగుదల సూచిస్తుంది.

లి5వ ఆర్థిక శక్తి భారత్లి అమెరికా 'చైనా' జపాన్' జర్మనీ 'తర్వాత భారత్ జి'డి'పిలో దూసుకుపోతూ 5 వఆర్థిక శక్తిగా ఎదుగు తున్నప్పటికి ప్రజల ఆదాయాలు 'సంపద ' ఆర్థిక వ్యత్యాసాలు 'ద్రవ్యోల్బణం' ప్రాంతీయ అసమానతలు పెరుగుతున్నాయి.

హురూన్ ఇండియా వెల్లడి

ఇటీవల హురూన్ ఇండియా సంస్థ దేశంలోని అత్యంత సంపన్నుల జాబితా విడుదల చేసింది. జూలై31 నాటికి దేశంలో కుబేరుల సంఖ్య 1539కి పెరిగింది. వీరి వద్ద పోగైన సంపద రూ" 159లక్షల కోట్లు . వీరి ఆస్తులు ఈ ఏడాది 46% వృద్ధి చెందాయి. దేశంలో 140 కోట్ల జనాభాలో ఆదాయ అసమానతలు' సంపద అసమానతలు 'ఆర్థిక వ్యత్యాసాలు విపరీతంగా పెరుగుతున్నాయి. ఈ పరిస్థుతులు ఇలాగే కొనసాగితే సామాజిక అశాంతికి దారితీసే ప్రమాదం వుందని సామాజిక ఆర్థిక వేత్తలు అభిప్రాయ పడుతున్నారు.

స్వదేశీ పాలనబి ఆర్థిక అసమానతలు

బ్రిటిష్ కాలం నాటి కంటే స్వదేశీ పాలనలో కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ఆర్థిక 'ప్రణాళిక 'పారిశ్రామిక సేవల 'ఉత్పత్తి 'మార్కెటింగ్ ఉపాధి ' రవాణా ' సమాచార విధానాల వల్ల ఆర్థిక వ్యవస్థలో అసమానతలు పెరుగుతున్నాయి. వివిధ అభివృద్ధి నివేదికల ప్రకారం పరిశీలిస్తే దేశంలో1శాతం జనాభా చేతుల్లో40.01శాతం సంపద కేంద్రీకృతమై వుంది. వివిధ వర్గాల ఆదాయ' సంపద 'అసమానతలు పెరుగుతున్నాయి. వాస్తవిక ఆదాయం క్రమంగా పెరుగుతున్నపటికి ప్రజల ఆదాయాల మధ్య అంతరాలు పెరుగుతున్నాయి. దీనికి కారణం కేంద్ర ప్రభుత్వం అనుసరించిన1991 ఆర్థిక సంస్కరణలే.

1991 కిముందు మన దేశ జి'డి'పి లో3శాతం వద్ద వృద్ధి ఆగిపోయింది. సంస్కరణల తర్వాత మన దేశ జి'డి'పి 6-8శాతం వృద్ధి రేటు పెరిగింది. ఈ కాలంలో అతి తక్కువ శాతం జనాభాలో గరిష్ఠ సంపద పెరిగింది. ఇదే కాలంలో ప్రభుత్వం ఆర్థిక అంతరాలు తగ్గించే చర్యలు తీసుకోలేదు. ఆర్థిక వ్యవస్థలో ఉపాధి రహిత ఉత్పత్తి ఉత్పాదకత 'నిరుద్యోగం పెరిగి ఆర్థిక ఆదాయ అసమానతలను తీవ్రతరం చేశాయి.

దంద్వ ఆర్థిక విధానాలు

దేశంలో జరిగిన గణనీ యమైన ప్రగతి వల్ల సుమారు 25 కోట్ల మంది కఠిన పేదరికం నుండి విముక్తి పొందారని" నీతి అయోగ్" చర్చా పత్రం లో ప్రకటించడం జరిగింది. 5 శాతంకంటే తక్కువ మంది భారతీయులు పేదరికంలో ఉన్నారనినీతి ఆయోగ్ సి' ఇ 'ఓ పేర్కొన్నారు.ఒక వైపు 81కోట్ల మంది ప్రజలకు ప్రభుత్వమే ఉచితంగా ఆహారధాన్యాలు పంపిణి చేస్తుంది. ప్రభుత్వానికి వచ్చే రాబడి లెక్కల మీధ ఆధారపడి పేదరికాన్ని లెక్కించడం సరైంది కాదు.

నాణ్యమైన.విధ్య వైద్యం 'ఆరోగ్యం తాగునీరు పౌష్టికాహారం మున్నగు అంశాలు సామాన్యులకు అందుబాటులో ఉన్నాయా? లేదా అంశాల్ని పరిశీలించాలి.

అందుబాటులో లేని ప్రజారోగ్యం

ప్రభుత్వ ఆసుపత్రులు సిబ్బంది కొరత' మౌలిక వసతుల కొరత 'బెడ్స్ కొరత 'మందుల కొరతతో కునారిల్లుతున్నాయి. పేద వర్గాల ప్రజలకు కనీస వైద్య సేవలు అందుబాటులో లేక పోవడం వల్ల ప్రైవేటు కార్పొరేట్ ఆసుపత్రులకు ఆశ్రయించ వలసి వస్తుంది. ఖరీదైన వైద్య ఖర్చులు భరించలేక అప్పుల పాలై ఆర్థిక భారాన్ని మోయలేక ఉన్న ఆస్తులను అమ్ముకొని పేదలు పేదరికంలోకి నెట్టి వేయబడుతున్నారు.

లోపించిన సమతుల ఆహారం

దేశంలో 15బి 49 ఏళ్ల వయసులోనే స్త్రీలలో57 శాతం పురుషుల్లో 25 శాతం రక్త హీనతతో బాధపడుతున్నారని "జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే "పేర్కొంది. 5ఏళ్ల లోపు పిల్లలు పౌష్టికాహార లోపంతో ఆరోగ్యపరంగా ఎదుగుదల లోపించింది.

ఐ'రా'స ఆహార వ్యవసాయ సంస్థలి(ఎఫ్' ఎ 'వో') పరిశీలన ప్రకారం 74.1% భారతీయులు పోషకాహారాన్ని పొందలేని నిస్సహాయ పరిస్థితుల్లో బతుకులు వెల్లదీస్తున్నారని అధ్యయనాలు తెలియ చేస్తున్నాయి.

ఎఫ్ 'ఎ 'వో ఆహార భద్రత పోషణ 2023 నివేదిక ఈకఠోర వాస్తవాన్ని వెల్లడించింది. ఆహార ద్రవ్యోల్బణం' చాలీ చాలని ఆదాయాలు ' పేదరికం కోరల్లో చిక్కుకున్న కుటుంబాల దీన స్థితిని అద్దం పడుతుంది. పోషకాహార లోపం బాల భారతాన్ని శక్తిహీనం చేస్తూందనే వాస్తవాన్ని బయటపెట్టింది. దేశ వ్యాప్తంగా 6 నుంచి 23వ నెలల వయసు లోని చిన్నారుల్లో 77% వైవిధ్య భరితమైన పోషకాహారానికి నోచుకొని పరిస్థితులు ఉన్నాయని పరిశోధనల్లో తేలింది.

వ్యాధినిరోధక శక్తి బిలిశిశుమరణాలు

పోషకాహార లోపం వల్ల వ్యాధినిరోధక శక్తి తగ్గి 54 శాతం వ్యాధులు ప్రభులుతున్నాయని జాతీయ పోషకాహార సంస్థ నిపుణులు పేర్కొన్నారు.

ఎయిమ్స్ ప్రచురించిన మెడికల్ జర్నల్లో దేశంలో 6 నుండి 23నెలల పిల్లల్లో మూడోవంతు మంది మరణాల ముప్పును ఎదుర్కుంటున్నారని పేర్కొంది.

రాష్ట్రాలు బిపోషకాహారం కొరత

రాష్ట్రాల వారీగా చూస్తే మహారాష్ట్ర 'ఉత్తరప్రదేశ్' మధ్యప్రదేశ్ గుజరాత్ 'రాజస్థాన్ తో పాటు మొత్తం8 రాష్ట్రాల్లో80శాతం మంది పిల్లలకు నిర్దేశిత పోషకాహారం లభించడం లేదు.తెలంగాణ' ఎ'పితో సహా 12 రాష్ట్రాల్లో పోషకాహారం లభించని పిల్లలసంఖ్య 70బి80శాతంమధ్యలోఉంది.

ఆర్థిక సంఘం హెచ్చరికలిబిపాలకులకు కనువిప్పు

సమగ్ర శిశు అభివృద్ధి పథకం అమలౌతున్నప్పటికి పిల్లల్లో పోషకాహారం లోపం దేశ ప్రగతికి ప్రతిభంథకమన్న 15 వఆర్థిక సంఘం హెచ్చరిక పాలకులకు కనువిప్పు కావాలి.

ఐ'రా'సబి సుస్తిరాభివృద్ధి లక్ష్యాలుసాధించాలి

మానవ వనరుల అభివృద్ధి ఆశించిన మేరకు ప్రగతి లేదు. ఐక్యరాజ్య సమితి జనసంక్షేమానికి 17 సుస్థిరాభి వృద్ధి లక్ష్యాలను నిర్దేశించింది చాలా లక్ష్యాల సాధనలో భారత్ వెనుకబడి వుంది. పెరుగుతున్న వినియోగ వ్యయానికి తగినట్లు ఆదాయాలు పెరుగడం లేదు.

"ప్రదర్శన ప్రభావానికి" గురైన ప్రజలు ఎక్కువ ఖర్చులు చేస్తూ అప్పుల పాలవుతున్నారు. అనేక కుటుంబాలు అప్పుల ఊబిలోకి కూరుకు పోతున్నాయి. ఐ'రా'స'పేర్కొన్న సుస్తిరాభివృద్ధి లక్ష్యాల సాధనకు కార్యాచరణ ప్రణాళికలను అమలు చేయాలి.

వ్యవసాయ రంగంబి గిట్టుబాటు ధరలు

వ్యవసాయ రంగంలో పెట్టుబడికి తగిన గిట్టుబాటు లేక రైతులు వ్యవసాయ రంగం నుండి నిష్క్రమించి పట్టణాలకు వలస పోతున్నారు. కష్టపడి పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేక మధ్యవర్తుల దళారీల మోసాలకు బలై ఆర్థికంగా కుదేలై ఆత్మహత్యలకు పాల్పడే పరిస్థితులు రాజ్యమేలుతున్నాయి .రైతులకు మార్కెట్లో గిట్టుబాటు ధరలు కల్పించాలి. రైతులు తాము చేసిన ఉత్పత్తులకుతామే ధరలు నిర్ణయించుకునే వ్యవసాయ మార్కెటింగ్ సంస్కరణలు ప్రవేశపెట్టాలి.

గ్రామీణ ఆర్థిక బివ్యవస్థ బిచేతి వృత్తులుబి బిఆధునికీకరణ

గ్రామీణఆర్థికవ్యవస్థపరిపుష్టికి ఆర్థిక స్వాలంభనకు ఆయువు పట్టైన చేతి వృత్తుల ఉత్పత్తులకు గిరాకీ తగ్గడం వల్ల చేతివృత్తులు కుదేలైనాయి. చేతి వృత్తులు ఆధునీకీకరణకు నోచుకోక పోవడం వల్ల వీటిపై ఆధారపడి జీవించే వారు ఇతర రంగాలకు వలస వెళు ృచున్నారు. ప్రభుత్వం చేతి వృతుల ఆధునికీకరణకు అధునాతన 'సాంకేతికతను అందించి శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తే చేతివృత్తుల పై ఆధారపడిన వారి జీవితాలలో ఆర్థిక వెలుగులు తేవడానికి సమగ్ర కార్యాచరణ వ్యూహాలను అమలు చేయాలి.


యువత నైపుణ్యాభివృద్ధి

జనాభాలో 60 శాతంవున్న యువతలో చదువుకు తగిన నైపుణ్యాలు లేవు. ఉపాధి పొందే స్థితిలో లేకపోవడం వల్ల నిరుద్యోగం వారి పాలిట శాపంగా పరిణమించింది. ప్రభుత్వం విద్యార్థి దశ నుండే విద్యార్థులకు ఎర్న్ వైల్ లెర్న్ విద్యావిధానాన్ని అమలు చెయ్యాలి. చదువుకునే రోజుల్లోనే విద్యార్థుల్లో పని పట్ల శ్రద్ధ ఆసక్తి పెంచి స్వశక్తితో స్వయం ఉపాధి అవకాశాలు కల్పించుకునే పరిస్థితులు సృష్టించి యువత ఉపాధిని సృష్టించే శక్తిగా ఎదిగి ఆత్మగౌరవంతో జీవించే వ్యవస్థను నిర్మాణం చెయ్యాలి.

వనరుల అభిలషణీయ వినియోగం

దేశంలో లభించే సహజ వనరుల అభిలషణీయ వినియోగానికి ప్రభుత్వాలు పెద్దపీట వేయాలి. పర్యావరణ హిత 'పారిశ్రామిక అభివృద్ధికి దోహదపడే పరిశ్రమల స్థాపనకు పూనుకోవాలి.

పేదరికం 'నిరుద్యోగం ' ఆర్థిక అసమానతలు 'లింగ వివక్ష' వేతన వివక్ష 'ప్రాంతీయ అసమానతల కట్టడి 'విధ్య' వైద్య 'పోషకాహార సౌకర్యాల కల్పనకు బడ్జెట్లో ఎక్కువ నిధులు కేటాయించి సకాలంలో వ్యయం చేసి నైపుణ్యాల వృద్ధి యువత మహిళా సాధికారిత సంక్షేమ కార్యక్రమాలకు గ్రామీణ ఉపాధి కల్పన పథకాల సమర్థ అమలు. ప్రజల జీవన ప్రమాణాలను తలసరి ఆదాయాల పెరుగుదల' ఆహార ద్రవ్యోల్బణ కట్టడి' సమగ్ర శిశు అభివృద్ధి పథకంలో జరుగుతున్న లోపాలనుఅరికట్టాలి.మెరుగైన మానవ వనరుల అభివృద్ధికి ప్రాధాన్యతలు ప్రజ్వరిల్లితేనే 2030 నాటికి వికసిత భారత్ లక్ష్యంగా భారత్ ప్రగతి వెలుగుల్లో ప్రపంచంలో మూడో ఆర్థిక శక్తిగా ఎదుగుతుందని ఆశిద్దాం.



నేదునూరి కనకయ్య
రాష్ట్ర అధ్యక్షులు తెలంగాణ ఎకనామిక్ ఫోరం
సామాజిక ఆర్థిక అధ్యయన వేదిక కరీంనగర్
9440245771

## బ్యాంకులు ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 25 (భారతశక్తి):




గురువారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ అధ్యక్షతన ఆర్థిక సంవత్సరపు మొదటి త్రైమాసిక జిల్లా కన్సాలిటేటివ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే వివిధ రుణ పథకాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించడానికి బ్యాంకర్లు, అధికారులు కలిసి పనిచేయాలని సూచించారు. వెనుకబడిన తరగతుల ప్రజలు, మహిళా స్వయం సహాయక సంఘాలు, రైతులు, వీధి వ్యాపారులు, విద్యార్థులకు రుణ మంజూరులో ఆలస్యం చేయకుండా చూడాలని ఆదేశించారు. అర్హులైన దరఖాస్తుదారులకు తప్పనిసరిగా రుణాలు అందజేయాలని స్పష్టం చేశారు. సైబర్ నేరాలపై ప్రజలకు బ్యాంకు సిబ్బంది అవగాహన కల్పించాలని, విస్తృత అవగాహన ద్వారానే సైబర్ నేరాలను నియంత్రించవచ్చని పేర్కొన్నారు. ప్రజలకు ఇప్పటివరకు బ్యాంకుల ద్వారా అందజేసిన రుణాల వివరాలు, వివిధ అంశాలపై కలెక్టర్ సమీక్షించారు. బ్యాంకులకు వచ్చే ప్రతి ఒక్కరికీ సమయానుకూలంగా, మెరుగైన సేవలు అందించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ రామ్ గోపాల్, నాబార్డు డిడిఎం వీరభద్రుడు, ఆర్బీఐ ఏజీఎం శ్రీనివాస్, ఆయా శాఖల జిల్లా అధికారులు, బ్యాంకర్లు తదితరులు పాల్గొన్నారు.

## సీబీసీ, మైభారత్ ఆధ్వర్యంలో విజయ ఫార్మసీ కళాశాలలో అంత్యోదయ దివస్



విజయవాడ, సెప్టెంబర్ 26, (భారత శక్తి ప్రతినిధి):సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్,విజయవాడ ప్రాంతీయ కార్యాలయం, మేరా యువ భారత్ విజయవాడ సంయు క్తంగా, ఎనికేపాడు లోని విజయ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ ఫర్ ఉమెన్‌లో పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ్ జయంతి సందర్భంగా 'అంత్యోదయ దివస్' కార్యక్రమాన్ని నిర్వహించాయి.

తాత్వికుడు, సామాజిక కార్యకర్త మరియు రాజకీయ ఆలోచనాపరుడయిన పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ్ సమగ్ర మానవతా సిద్ధాంతాన్ని ప్రతిపాదించి, సమాజంలో అతి వెనుకబడ్డవారి అభ్యున్నతి కోసం కృషి చేసారు. సమాజంలోని చివరి వ్యక్తి యొక్క ఎదుగుదల స్వావలంబన, సమతుల అభివృద్ధి, సంక్షేమం ప్రాధాన్యాన్ని ఆయన "అంత్యోదయ"గా పేర్కొంటారు. ఆయన లక్ష్యం నేటికీ భారతదేశ సమగ్ర అభివృద్ధి లక్ష్యాలను ప్రేరేపిస్తుంది.విజయవాడ సీబీసీ అసిస్టెంట్ డైరెక్టర్ ఆర్. రమేశ్ చంద్ర మాట్లాడుతూ సామాజిక న్యాయం, సమగ్ర అభివృద్ధి పట్ల ప్రభుత్వ అంకితభావాన్ని, అంత్యోదయ మిషన్ లక్ష్యాలను విద్యార్థులకు వివరించారు. పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ్ విలువలను ఆచరించి, శుభ్రమైన మరియు సమగ్ర సమాజ నిర్మాణానికి క్రియాశీలకంగా సహకరించాలని, అలాగే భారత ప్రభుత్వం అమలు చేస్తున్న సామాజిక సంక్షేమ పథకాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలని ఆయన ఫార్మస్యూటికల్ విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థులు, అధ్యాపకులకు రమేశ్ చంద్ర స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు.విజయ ఫార్మస్యూటికల్ ఇన్‌స్టిట్యూట్ ప్రిన్సిపాల్ డా. కె. పద్మలత విద్యార్థులు సామాజిక బాధ్యతతో కూడిన నాగరిక పౌరులుగా ఎదగాలని సూచించారు. కళాశాల విద్యార్థులు భవిష్యత్తులోనూ ప్రజా అవగాహన కార్యక్రమాలలో పాల్గొంటారని హామీ ఇస్తూ, సీబీసీ మరియు మైభారత్ చేపట్టిన సంయుక్త కార్యక్రమాలను అభినందించారు.

# సామాజిక రుగ్మతలను సమూలంగా తొలగించడమే లక్ష్యం:

## జేసీ అదితి సింగ్, జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్

### -దళితులకు ఎక్కడా అన్యాయం జరగకూడదు.

కడప, సెప్టెంబర్ 26(భారత శక్తి ప్రతినిధి) : జిల్లాలో సామాజిక రుగ్మతలను సమూలంగా తొలగించడమే లక్ష్యంగా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు పారదర్శకంగా, నిబద్ధతతో విధులు నిర్వర్తించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్, జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్.. సంయుక్తంగా పేర్కొన్నారు.

కలెక్టరేట్ లోని బోర్డు మీటింగ్ హాలులో.. సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జేసీ అధితి సింగ్, జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ లతోపాటు డిఆర్వో విశ్వేశ్వర నాయుడు హాజరయ్యారు.ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ.. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీకి సంబందించిన కేసులలో బాధితులకు న్యాయంతో పాటు త్వరితగతిన పరిహారం అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతోందన్నారు. అలాగే వారికి సంబంధించిన భూ సమస్యలు ఏమైనా ఉంటే వాటిపై ప్రత్యేక దృష్టి సారించి త్వరితగతిన పరిష్కరించాలని కమిటీ సభ్యులైన అధికారులను ఆదేశించారు. ఈ కమిటీలో బాధితులకు పరిష్కారం అందించడం ఒక ఎత్తయితే.. భవిష్యత్తులో అట్రాసిటీ కేసులు నమోదు కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఆ దిశగా ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు. అలాగే నిమ్న వర్గాల ప్రజలపై వివక్ష, అఘాయిత్యాలు జరగకుండా పోలీసు, రెవెన్యూ యంత్రాంగం జరగకుండా చర్యలు చేపడుతోందన్నారు. దళితుల అభ్యున్నతికి.. రాష్ట్ర ప్రభుత్వం అన్ని



రకాల అవకాశాలను కల్పిస్తోందని.. ఎక్కడ వారు అన్యాయానికి గురి కాకుండా ఎస్సి ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు.. ప్రత్యేక పర్యవేక్షణ చేయడం జరుగుతోందన్నారు.

సామాజిక రుగ్మతలను దూరం చేసి.. అన్ని వర్గాల ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చేలా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ చేపడుతున్న చర్యలపై అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. విజిలెన్స్ మానిటరింగ్ సభ్యులు అన్ని మండలాల్లోని ఆయా ప్రాంతాల్లోని ప్రజాప్రతినిధులను సమన్వయం చేసుకుని అట్రాసిటీ కేసులు నమోదు కాకుండా అవగాహనా పెంచాలన్నారు. సమాజంలో నేరాలను తగ్గించేలా, అట్రాసిటీ చర్యలకు పాల్పడితే పడే శిక్ష, కేసులు, సెక్షన్లు తదితర అంశాలపై అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... జిల్లాలోని అన్ని సాంఘిక సంక్షేమ హాస్టళ్లపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అలాగే పోక్సో చట్టం, బాల్య వివాహాలు నిరోధక చట్టం పైన ప్రజల్లో అవగాహన సదస్సులు నిర్వహించేలా చర్యలు చేపట్టాలని పోలీసు, రెవెన్యూ అధికారులను ఆదేశించారు. గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు.. బాల్య వివాహాలను అరికట్టే చర్యల్లో విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. రెవెన్యూ డివిజన్ల వారీగా ఆర్డీవోలు, డిఎస్పీలు మండల స్థాయి అధికారులతో సమావేశాలు ఏర్పాటు చేసి.. ప్రజల్లో విస్తృత అవగాహన పెంచాలన్నారు. గత సమావేశంలో చర్చించిన విషయాలలో చాలా అంశాలను పరిష్కరించామని, పెండింగ్ కేసుల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ప్రస్తుత సమావేశంలో సభ్యులు లేవనెత్తిన అంశాలపై తదుపరి సమావేశం నాటికి పూర్తి స్థాయిలో పరిష్కరించే దిశగా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం గత సమావేశంలో సంబంధిత కేసుల యాక్షన్ టెకెన్ రిపోర్టును అంశాలను.. సోషల్ వెల్ఫేర్ డిడి సరస్వతి చదివి వినిపించగా..ఆయా శాఖల నుండి హాజరైన విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సభ్యులను జేసీ, ఎస్పీలు వివరంగా అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో అన్ని కడప, జమ్మలమడుగు, పులివెందుల డివిజన్ల ఆర్.డి.ఓ లు జాన్ ఇర్విన్, సాయిశ్రీ, చిన్నయ్య, డిఎస్పీలు వెంకటేశ్వర్లు (కడప), భావన (ప్రొద్దుటూరు), మురళి (పులివెందుల), రాజేశ్వర్ రెడ్డి (మైదుకూరు), ఎస్సి కార్పొరేషన్ ఈడి %ౘ% డీఆర్డీఏ పిడి రాజ్యలక్ష్మి,, పబ్లిక్ ప్రసిక్యూటర్లు బాలాజీ, శ్యాం సుందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కసిత్ భారత్ యువ నాయకుల ప్రసంగ పోటీల రిజిస్ట్రేషన్ ప్రారంభం

విజయవాడ, సెప్టెంబర్ 26(భారత శక్తి ప్రతినిధి):

వికసిత్ భారత్ యువ నాయకుల ప్రసంగ పోటీలో పాల్గొనాలని మై భారత్ నిర్వహిస్తున్న ఆన్లైన్ క్విజ్ ప్రోగ్రామ్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ మొదలైందని ఉమ్మడి కృష్ణా జిల్లా జిల్లా యువ అధికారి సుంకర రాము తెలిపారు. దేశ వ్యాప్తంగా పది వేల మంది యువతను క్విజ్ ద్వారా ఎంపిక చేసి వారికి వివిధ స్థాయిల్లో బహుమతులు ప్రధానం చేయనున్నట్లు ఆయన తెలిపారు. యువ నాయకుల ప్రసంగ పోటీల ద్వారా ఎంపికైన యువత భారత ప్రధాని నరేంద్ర మోదీని నేరుగా కలుసుకునే అవకాశం లభిస్తుందని అన్నారు. దేశాభివృద్ధి, అభివృద్ధి చెందిన దేశాన్ని సాధించడం కోసం తమ విలువైన ఆలోచనలు, సూచనలు ప్రధన మంత్రికి ఇచ్చే అద్భుతమైన అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలని రాము పిలుపునిచ్చారు. %https://myb-harat.gov.in/quiz/quiz_dashboard/UzZIZmhEeWt6bmtzcGg1ZHQ1dWc3QT09 లింక్ ద్వారా రిజిస్టర్ చేసుకోవాలని సూచించారు.

వికసిత భారత్ యువ నాయకుల ప్రసంగం 2026లో భాగంగా జిల్లా, రాష్ట్ర, దేశీయ స్థాయిలో అత్యు న్నత ప్రతిభ కనబర్చిన వారిని ప్రభుత్వ ఖర్చులతో ఢిల్లీకి తీసుకు వెళ్లనున్నట్లు తెలిపారు. చివరి అంకంలో దేశాభివృద్ధి, అభివృద్ధి చెందిన భారత్ కోసం దేశం అనుసరించాల్సిన వ్యూహం పై గౌరవ ప్రధాని తో చర్చించే అవకాశం ఉంటుందని అన్నారు. ఆంగ్లం సహా 12 భారతీయ భాషల్లో ఏదైనా ఒక భాష ద్వారా క్విజ్ లో పాల్గొన వచ్చునని తెలియజేశారు.

2025 సెప్టెంబర్ ఒకటవ తేదీ నాటికి 15 నుండి 29 ఏళ్ల వయస్సు గల యువతీ యువకులు ఈ పోటీకి అర్హులని అన్నారు. జనరల్ నాలెడ్జ్ సహా మన్ కీ బాత్ లో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రస్తావించిన అంశాలు క్విజ్ పోటీలో ప్రశ్నలుగా ఉంటాయని తెలిపారు. 2014 నుండి దేశం సాధించిన విజయాలు, ఘనత పట్ల



అవగాహన కలిగి ఉండాలని సూచించారు. అబ్బుతమైన ఈ అవకాశాన్నీ సద్వినియోగ పరుచుకోవాలని జిల్లా యువ అధికారి సుంకర రాము తెలిపారు.

## జీఎస్టీ తగ్గింపుపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించండి: జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి



కడప, సెప్టెంబర్ 26(భారత శక్తి ప్రతినిధి) : జీఎస్టీ పన్నుల తగ్గింపుపై ప్రజలకు పూర్తి అవగాహన కల్పించేం దుకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన "సూపర్ జీఎస్టీ%-%సూపర్ సేవింగ్స్" కార్యక్రమాన్ని జిల్లాలో విస్తృతంగా ప్రచారం చేయాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు. కడప కలెక్టరేట్ లోని విసి హాలులో "సూపర్ జీఎస్టీ%-%సూపర్ సేవింగ్స్", జీఎస్టీ 2.0 కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి. అన్ని శాఖకు అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఈనెల 25 నుంచి అక్టోబర్ 19 వరకు "సూపర్ జీఎస్టీ%-%సూపర్ సేవింగ్స్" పై ప్రజల్లో అవగాహన, వివిధ రూపాల్లో ప్రచార కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. అందులో భాగంగా.. ఈ నెల 25 నుండి 29 వరకు స్వయం సహాయ సంఘాలు, గ్రామ సంఘాలు, గ్రామ/వార్డు సచివాలయం సమావేశాలు, వ్యాపార సంస్థల ద్వారా ఇంటింటికీ వెళ్ళి జీఎస్టీ పన్నుల తగ్గింపుపై మరియు నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించే అంశాలపై ప్రజలకు వివరించాలన్నారు. ఈనెల 30 నుంచి అక్టోబర్ 6 వరకు వ్యవసాయం, ఇతర వృత్తులవారికి సంబంధించిన రైతుసేవ కేంద్రాల్లో ట్రాక్టర్ ర్యాలీలు, వ్యవసాయ యంత్రాల ప్రదర్శనల ద్వారా తగ్గింపుల ధరల గురించి అవగాహన కల్పించాలన్నారు.అక్టోబర్ 7 నుంచి 13 వరకు మానవ వనరుల అభివృద్ధి, డిజిటల్ సాకారంలో భాగంగా పాఠశాలలు, కళాశాలల వ్యాసరచన, చిత్రలేఖనం, వక్తృత్వ పోటీలను నిర్వహించాలని సూచించారు.అక్టోబర్ 14 నుంచి 18 వరకు స్మార్ట్ సాకార (ప్రదర్శనలు), అక్టోబర్ 19న నిజమైన దీపావళి కార్యక్రమం నిర్వహించాలని అధికారులకు ఆదేశించారు.కార్యక్రమంలో ముందుగా జాయింట్ కమిషనర్ స్టేట్ టాక్సెస్ జి. సుమతి కొత్త జీఎస్టీ ప్రకారం వివిధ రంగాల వారీగా జీఎస్టీ వర్తింపు ఎలా జరుగుతుందనే వివరాలను క్లుప్తంగా వివరించారు.

ఈ సమావేశంలో డిఆర్వో విశ్వేశ్వర నాయుడు, జడ్పీ సీఈఓ ఓబులమ్మ, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నిర్బంధ ఓటింగ్ విధానం తోనే ప్రజాస్వామ్యం వర్ధిల్లుతుంది

భిన్నత్వంలో ఏకత్వం కలిగిన భారత ప్రజాస్వామ్య వ్యవస్థ ప్రపంచానికే ఆదర్శం. ప్రజాస్వామ్యానికి మూల స్తంభం ఎన్నికల వ్యవస్థ. భారత రాజ్యాంగం 326 ఆర్టికల్ ద్వారా కుల 'మత' ప్రాంత 'లింగ 'జాతి బాషా 'అనే భేదం లేకుండా అక్షరాస్యులుకు' నిరక్షరాస్యులకు 18 సంవత్సరాల వయస్సు నిండిన భారత జాతీయ పౌరులకు వయోజన ఓటు హక్కును కల్పించింది .

ప్రపంచ రాజకీయ చరిత్రలో గొప్ప విప్లవాత్మకమైన మార్పు ఓటుహక్కు ప్రపంచ రాజకీయ చరిత్రలో ఓటు హక్కు గొప్ప విప్లవాత్మకమైన మార్పు. అభివృధి చెందిన దేశాల కంటే ముందే మన దేశంలో వయోజన ఓటు హక్కును భారత రాజ్యాంగం కల్పించి ప్రజాస్వామ్య వ్యవస్థకు పునాది వేసింది.ఓటు హక్కుతో ప్రజాస్వామ్యాయాన్ని పరిపుష్టం చేసే అవకాశం పౌరులందరికీ కల్పించింది . ఐదేళ్లకు ఒక సారి జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఓటు హక్కును వియోగించుకోవడం తో పాటు తాము కోరుకున్న పాలనను ప్రజలే తెచ్చుకోవచ్చు. మన భవిష్యత్తు మన చేతిలోనే ఉందిలి అన్న విషయాన్ని ఓటు చాటుతుంది . ఓటు రూపములో భవిష్యత్తుకు మనమే బాట వేసుకునే అవకాశాన్ని రాజ్యాంగం కల్పించింది.ఓటు అనే రెండు అక్షరాలు దేశ చరిత్రను మార్చి వేస్తుంది. ప్రభుత్వాలను కూలదొస్తుంది. ఓటు తూటా కంటే గొప్పది .ఓటు హక్కు వజ్రాయుధం .ఓటు హక్కును వినయోగించు కోవడం ప్రజల ప్రధాన కర్తవ్యం. ఓటు హక్కుపై విస్తృత ప్రచారంచెయ్యాలి. కుల మతాలకు అతీతంగా ఓటు హక్కును వినియోగించుకోవాలి.

**ఓటుహక్కు వినియోగం సార్వత్రిక ఎన్నికలు**

భారత దేశములో 2023 జనవరి 1 నాటికి నమోదైన మొత్తం ఓటర్ల సంఖ్య 95 '50 '25'694 చేరింది.

దేశంలో జనభాతో పాటు ఓటర్ల సంఖ్య పెరుగుతుంది. ఎన్నికల్లో పోలింగ్ శాతం పెంచటానికి ఎన్నికల కమిషన్ తీసుకున్న చర్యలు పోలింగ్ శాతం పెంచడంలో విఫలమైనాయి. .ఓటర్లలో 3 వ వంతు పోలింగ్ కు దూరంగా ఉంటున్న స్థితి కొనసాగుతుంది. దేశంలో1951 నాటికి నమోదైన ఓటర్ల సంఖ్య 68 కోట్లు' 2023 నాటికి 94.50 కోట్లకు పెరిగింది .

యువకులు' పట్టణ నగర ప్రాంతాలలో ఓటర్లు పోలింగులో పాల్గొనడం లేదు. గత లోకసభ సార్వత్రిక ఎన్నికల్లో 3 వవంతు ఓటర్లు పోలింగుకు దూరంగా ఉన్నారని ఎన్నికల కమిషన్ పేర్కోవడం గమనార్హం

దేశములో 1951 లో నమోదైన ఓటర్లు 17.32 కోట్లు వుండగా 45.57 శాతం ఓటర్లు మాత్రమే ఓటు హక్కు వినియోగించుకున్నారు. దశాబ్దాలుగా దేశంలో ఓటర్ల సంఖ్య గణనీయంగా పెరిగిన ఓటు హక్కు వినియోగించుకునే ఓటర్ల సంఖ్య పెరుగుక పోవడం శోచనీయం.

1957 లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఓటర్ల సంఖ్య19.37 కోట్లు ఉండగా అందులో 47.74 శాతం ఓటర్లు మాత్రమే ఓటు హక్కును వినియోగించుకున్నరు. ఓటర్ల పోలింగ్ శాతాన్ని 75 శాతానికి పెంచటానికి ఎన్నికల కమిషన్ కసరత్తు చేస్తుంది.

2014 లో దేశంలో నమోదైన ఓటర్ల సంఖ్య 83.4 కోట్లు పోలింగ్ శాతం 66.44 వుంది.2019 లో లోకసభకు జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో నమోదైన మొత్తం ఓటర్ల సంఖ్య 91.2 కోట్లు పోలింగ్ శాతం 67.4.శాతం మించలేదు. 2019 లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో 30 కోట్ల మంది పోలింగ్ బూతుకు వెళ్లలేదని ఓటు హక్కు వినియోగించుకోలేదని ఎన్నికల కమిషన్ నిర్ధారించింది.

పట్టణ నగర ప్రజలు యువకులు విద్యావంతులు వలస కార్మికులు ఓటువేయని వారిలో ఉన్నారని తేలింది.ఇటీవల హిమాచల్ ప్రదేశ్ గుజరాత్ అసెంబ్లీలకు జరిగిన ఎన్నికల్లో పట్టణ ప్రజలు పోలింగ్ లో పాల్గొనకుండా వున్న ఉదాసీన వైఖరిని ఎన్నికల కమిషన్ గుర్తించింది.

**ఉన్న చోటే ఓటు హక్కు వినియోగంలి లిరిమోట్ ఓటింగ్ విధానం**

,స్వరాష్ట్రములో ఓటరుగా నమోదైన వారు వివిధ కారణాల వల్ల వేరువేరు చోట్లకు వలస వెళ్లిన క్రమములో ఓటు హక్కు వినియోగించుకునే స్థితిలో లేరు. వారి కొరకు రిమోట్ ఓటింగ్ విధానం నూతన సాంకేతికతను ఎన్నికల కమిషన్ ప్రతిపాదించింది.

వినూతనమైన కమ్యూనికేషన్ వ్యూహాల మీద ఎన్నికల కమిషన్ దృష్టిపెట్టింది.

**రాజకీయ ఏకాభిప్రాయం**

రిమోట్ ఓటింగ్ విధానం మీద దేశములో వున్న జాతీయ ప్రాంతీయ పార్టీలు 'ఉప ప్రాంతీయ పార్టీల ఏకాభిప్రాయం కావాలి. ఎన్నికల కమిషన్ ప్రతిపాదించిన సంస్కరణలకు ఇచ్చిన సూచనలకు రాజకీయ పార్టీలు ఏకాభిప్రాయం వ్యక్తం చేసిన సంఘటనలు చాలా తక్కువగా ఉన్నాయి. 1962 లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో 55.42 శాతం ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకున్నారు 2009 లో జరిగిన ఎన్నికల్లో 71.70 శాతం ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకున్నారు. 2019 లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో మొత్తం ఓటర్లు 91.20 కోట్లు ఉండగా 67.40 శాతం ఓటు హక్కు వినియోగించుకున్నారు.

**ప్రస్తుతం తెలంగాణలో ఓటర్ల వివరాలు**

పురుషులు 15048250 స్త్రీలు ... 14924718 థర్డ్ జెండర్.1951ఎన్ ఆర్ ఐ 2740 రక్షణ రంగములో పనిచేసే సేవారంగం 15282 మొత్తం 2 99 92941 వున్నారు. ఓటర్లను తమ ఓటు హక్కు వినియోగం మీద పోలింగ్ బూతుల వారిగా అవగాహన చైతన్యం కలిగించాలి.

**ఎన్నారై ఓటర్లు ఆన్లైన్ ఓటింగ్**

ప్రపంచ వ్యాప్తంగా వివిధ దేశాలలో 2.2 కోట్ల మందికి పైగా ఎన్ 'ర్ ' ఐ ఓటర్లు ఉన్నట్లు అంచనా వీరికి త్వరలో ఒక చట్టం తేవడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి.ఆన్లైన్ ఓటింగ్ విధానం రిమోట్ ఓటింగ్ విధానం అమల్లోకి వస్తే ఎన్ 'ఆర్ 'ఐ లు తమ వోటు హక్కును వినియోగించుకునే అవకాశం కలుగుతుంది.

**ఓటింగ్ శాతం పెంచడానికి తీసుకోవలసిన చర్యలు**

ఎన్నికల కమిషన్ నిరంతరం ఓటర్ల నమోదు కొత్తవోటర్ల చేరికలు డూప్లికేటే ఓటర్ల ను దొంగఓటర్లను ఓతర్ల జాబితా నుండి తొలగించే కార్యక్రమాన్ని సమర్ధవంతంగా చేపట్టాలి.

కళాశాల స్థాయిలో ఓటర్ల నమోదు కేంద్రాలను ఏర్పాటు చెయ్యాలి, ఎలక్షన్ లిట్రిసీ క్లబ్ లను నిర్వహించాలి.

**ఎన్నికల అక్షరాస్యత**

బలమైన ప్రజాస్వామ్యం కొసం ఎన్నికల అక్షరాస్యత పరివ్యాప్తిలో యువజన 'మహిళా 'స్వశక్తి సంఘాలు' పౌర సమాజం స్వచ్ఛంధ ' సామాజిక సేవా సంస్థలు క్రియాశీలక పాత్ర పోషించాలి.

లినిర్బంధ ఓటింగ్ విధానం సంస్కరణలు చట్టాలులి ప్రభుత్వం నిర్బంధ ఓటింగ్ విధానం అమల్లోకి తేవాలి.అందుకు అవసరమగు బిల్లు లోకసభలో ప్రవేశ పెట్టి సమగ్ర ఎన్నికల చట్టాలను రూపొందించాలి.

భారత మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం పేర్కొన్నట్లు మొత్తం ఓటర్లలో 90శాతంఓటింగ్ జరిగితే దేశం అభివృధి పథంలో ముందుకు సాగుతుంది అన్న వాక్య యువతకు పట్టణ ఓటర్లకు కనువిప్పు కావాలి.

.యువత ఓటువే యడం మీద ఆసక్తి చూపడం లేదు. ఓటు విలువ మీద విస్తృత స్థాయిలో ప్రచారం చెయ్యాలి. ప్రజాస్వామ్యానికి ఓటు వజ్రాయుధం.

గ్రామ సభ' పురపాలక 'నగర పాలక సంస్థలు ప్రతి 3.నెలలకు ఒక సారి ఓటు హక్కు వినియోగం ఓటు నమోదు దొంగ ఓటర్ల గుర్తింపు తొలగింపు మీద సమావేశాలు నిర్వహించి ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వినియోగం పై అవగాహన చైతన్యం కలిగించాలి.

**ఓటు హక్కు వినియోగం మీడియా**

మీడియా టివి సినిమా ప్రచార ప్రసార సాధనాలు మాధ్యమాలు ఓటు హక్కు వినియోగం ఓటు విలువ ఓటింగ్ విధానం పట్ల ప్రచారం చెయ్యాలి.

ఓటరుగా వున్నందుకు గర్వపడుతున్నాను ఓటు వేయడానికి సిద్దంగా వున్న అనేది నినాదం కాకుండా ఓటర్ల విధానం కావాలి. లోకసభ' శాసన సభ 'స్థానిక సంస్థల ఎన్నికల్లో విధిగా ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకోవాలి.

ఎటువంటి ప్రలోభాలకు లోను కాకుండా సమర్ధులైన అభ్యర్థులకు ఓటువేసి ఉత్తమ అభ్యర్థులను ఎన్నుకుంటామని ప్రతిజ్ఞ చెయ్యాలి

అప్పుడే ప్రజలచేత ప్రజల కొరకు ప్రజలు ఏర్పరుచుకున్న ప్రభుత్వం ఏర్పడుతుంది. భలమైన ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రగతి పురోగతి' సంక్షేమం సిద్ధించి దేశ సర్వతోముఖాభివృద్ధి సాధ్యమౌతుంది.



నేదునూరి కనకయ్య
అధ్యక్షులు
తెలంగాణ ఎకనమిక్ ఫోరం
హైదరాబాద్9440245771



# మా నమ్మకాన్ని నిజం చేసిన 'ఓజీ'

"ఓజీ' కథకి ఇంతటి భారీతనం రావడానికి కారణమైన పవన్ కళ్యాణ్‌కి థ్యాంక్స్. నేను ఆయనకు వీరాభిమానిని. 'జానీ' సినిమా సమయం నుంచి ఆయన్ని కలిస్తే చాలు అనుకునే వాడిని. అలాంటిది ఇప్పుడు ఆయనతో సినిమా చేయడం, దానికి బ్లాక్ బస్టర్ టాక్ రావడం చాలా ఆనందంగా ఉంది. 'ఓజీ' దాదాపు మూడేళ్ళ ప్రయాణం. మొదటి రోజు నుంచి మమ్మల్ని సపోర్ట్ చేస్తూ, మా పక్కనే ఉంటూ మాకు కావాల్సినవన్నీ ఏర్పాటు చేసిన నిర్మాతలు దానయ్యకి, కళ్యాణ్‌కి కృతజ్ఞతలు. తమన్, నవీన్ నూలి, రవి చంద్రన్ ముగ్గురూ ఈ సినిమాకి మూడు పిల్లర్లు లాంటివారు. వారి వల్లే సినిమా ఇంత గొప్పగా వచ్చింది. ముఖ్యంగా తమన్ అందరికంటే ఎక్కువగా ఈ సినిమాని నమ్మారు' అని దర్శకుడు సుజీత్ అన్నారు.

పవన్ కళ్యాణ్ ఓజాస్ గంభీరగా నటించిన చిత్రం 'ఓజీ'. సుజీత్ దర్శకత్వంలో డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై డీవీవీ దానయ్య, కళ్యాణ్ దాసరి నిర్మించిన ఈ సినిమా బుధవారం రాత్రి నుంచి ప్రత్యేక షోలతో థియేటర్లలో అడుగుపెట్టింది. మొదటి షో నుంచే ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందన లభిస్తోంది. ఫ్యాన్స్, ప్రేక్షకుల నుంచి ప్రశంసల వర్షం కురుస్తున్న నేపథ్యంలో చిత్ర బృందం మీడియాతో తమ సంతోషాన్ని పంచుకుంది. సంగీత దర్శకుడు తమన్ మాట్లాడుతూ, 'విడుదలకు ముందు సినిమా పట్ల చాలా నమ్మకంగా ఉన్నాం. మా నమ్మకం నిజమై, విజయం సాధించిన తర్వాత.. భయం, బాధ్యత పెరిగాయి. ఈ విజయంతో భవిష్యత్‌లో మరింత బాధ్యతగా పని చేస్తాం. 'ఓజీ' సినిమా మాది కాదు. ప్రజలు దీనిని ఓన్ చేసేసుకున్నారు. ఎక్కడ చూసినా 'ఓజీ' హంగామానే కనిపిస్తోంది. పవన్ కళ్యాణ్‌కి ఉండే పవర్ అది' అని తెలిపారు.

'ఆనందంలో మాటలు కూడా రావడంలేదు. నేను మొట్ట మొదటిగా థ్యాంక్స్ చెప్పాల్సింది త్రివిక్రమ్ శ్రీనివాస్‌కి. ఆయన లేకపోతే ఈ ప్రాజెక్ట్ లేదు. పవన్ కళ్యాణ్‌తో సినిమా చేద్దాం అనుకున్నప్పుడు.. దర్శకుడు సుజీత్ పేరుని ఆయనే సూచించారు. ఆయన లేకపోతే ఈ సినిమా లేదు, నాకు ఇంత పెద్ద విజయం వచ్చేది కాదు. పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్‌కి నచ్చే సినిమా అందించాలనే ఉద్దేశంతో ఎంతో శ్రద్ధతో ఈ సినిమా చేశాం. సుజీత్ ఈ సినిమా కోసం ఎంత కష్టపడ్డాడో నాకు తెలుసు. 'ఓజీ' బ్లాక్‌బస్టర్ అవుతుందని తమన్ నమ్మకంగా చెప్పేవాడు. తమన్ అద్భుతమైన నేపథ్య సంగీతం అందించాడు. నటీనటులందరూ అద్భుతంగా నటించారు. నిర్మాత నాగవంశీకి ప్రత్యేక కృతజ్ఞతలు. నిజానికి 'ఓజీ' అనే టైటిల్‌ను ఆయన రిజిస్టర్ చేసుకున్నారు. కానీ, మా కోసం ఆ టైటిల్ ఇచ్చేశారు. ఈ టైటిల్ సినిమాకి ఎంతో హెల్ప్ అయింది. విడుదలకు ముందు అభిమానులు 'ఓజీ ఓజీ' అంటూ ఎంతో ఉత్సాహంగా ఎదురు చూశారు. ఇప్పుడు సినిమా విడుదలై, వారి ఉత్సాహాన్ని రెట్టింపు చేయడం సంతోషంగా ఉంది. నిర్మాత డీవీవీ దానయ్య

# 'కాంతార చాప్టర్ 1' ఆ సన్నివేశాల సమయంలో నియమాలు పాటించా: రిషబ్‌శెట్టి

: 'కాంతార'కు ప్రీక్వెల్‌గా తెరకెక్కుతున్న సినిమా 'కాంతార 2' (2). 'కాంతార చాప్టర్ 1' పేరుతో ఇది రానుంది. తాజాగా ఈ సినిమా గురించి రిషబ్ శెట్టి కొన్ని ఆసక్తికర విషయాలు పంచుకున్నాడు. కాంతార క్లైమాక్స్ కంటే ఇది ఇంకా శక్తిమంతంగా ఉంటుందన్నారు.



"కాంతార చాప్టర్ 1'లో కొన్ని సన్నివేశాలు ఎప్పటికీ మర్చిపోలేరు. ముఖ్యంగా ఒక సీన్ మీకు జీవితాంతం గుర్తుంటుంది. కచ్చితంగా చిత్ర పరిశ్రమలోని వారికి నన్ను ) చూసినప్పుడు ఆ సన్నివేశం గుర్తుకువస్తుంది. భాషతో సంబంధం లేకుండా తెలుగు, తమిళ, హిందీ, మలయాళ పరిశ్రమలోని వారు కూడా దాని గురించి మాట్లాడుకుంటారు. దర్శక నిర్మాతలు, సాంకేతిక నిపుణులు అందరూ దీన్ని ప్రేరణగా తీసుకుంటారు. కాంతార చిత్రం తర్వాత నా జీవితం మారిపోయింది. ప్రేక్షకుల నుంచి వచ్చిన ఆదరణను ఎప్పటికీ మర్చిపోలేను. కొత్తగా అనిపించింది. ఈ విజయం నా టీమ్ అందరికీ చెందుతుంది" అని తెలిపారు.

"ఈ సినిమాలో దేవుడికి సంబంధించిన సన్నివేశాలు తీసే సమయంలో నేను నియమాలు పాటించాను. మాంసాహారం తీసుకోలేదు. చెప్పులు వేసుకోలేదు. నేను భగవంతుడిని బాగా నమ్ముతాను. అందుకే ఆ సన్నివేశాలు తెరకెక్కించేటప్పుడు నాకు నేను పరిమితులు విధించుకున్నా. నేను ఇతరుల నమ్మకాల గురించి మాట్లాడను. ఎవరి నమ్మకం వారిది" అని రిషబ్ అన్నారు.

రిషబ్ శెట్టి స్వీయ దర్శకత్వంలో ఇది రానుంది. రుక్మిణీ వసంత్ కథానాయిక. ఈ చిత్రం అక్టోబరు 2న థియేటర్లలోకి రానుంది. తాజాగా విడుదల చేసిన ట్రైలర్ సినిమాపై అంచనాలు పెంచింది. "నాన్న ఇక్కడే ఎందుకు మాయమయ్యాడు" అంటూ ఓ కుర్రాడు వేసే ప్రశ్నతో మొదలైన ట్రైలర్.. అందులో కనిపించిన సరికొత్త ప్రపంచం, ఓ అసాధారణ ప్రేమకథ, ఈశ్వరుడి నేపథ్యం, భారీ యుద్ధాలు.. అన్నీ ఆసక్తి రేకెత్తించేలా ఉన్నాయి. ఆఖర్లో ఈశ్వర అవతారంలో త్రిశూలంతో రిషబ్ కనిపించిన తీరు ఆకర్షణగా నిలిచింది.



# అకీరాతో ఓజీ 2!

పవన్ కళ్యాణ్ ( హీరోగా తెరకెక్కిన గ్యాంగ్‌స్టర్ చిత్రం 'ఓజీ' . ఈ సినిమా గురువారం విడుదలై బ్లాక్‌బస్టర్ హిట్‌ను సొంతం చేసుకుంది. ఈ చిత్రానికి సీక్వెల్ ఉన్నట్లు ఇప్పటికే అధికారికంగా ప్రకటించిన సంగతి తెలిసిందే. తాజాగా ఓ ఇంటర్వ్యూలో దర్శకుడు సుజీత్ 'ఓజీ 2'పై స్పందించారు. 'ఓజీ2'ను అకీరాతో తెరకెక్కిస్తారా అనే ప్రశ్నకు సమాధానమిచ్చారు."ఓజీ2'ను అకీరాతో తీస్తానా.. లేదా అనే విషయాన్ని మీరు పవన్‌కల్యాణ్‌ను అడగాలి. అకీరాతో తీస్తే హ్యాపీనే కదా. ప్రస్తుతానికి అందరూ ఓజీ హైప్‌లో ఉన్నారు. దీన్ని అందరూ ఎంజాయ్ చేసిన తర్వాత సీక్వెల్‌కు సంబంధించిన విషయాలు బయటకు వస్తాయి. 'ఓజీ' సెట్స్‌కు అకీరా కూడా వచ్చాడు. తనలో ఓ స్పార్క్ ఉంది. ఇంతకుమించి ఏం చెప్పలేను. ఇప్పుడు నేనేం చెప్పినా అది ఎక్కడెక్కడికో వెళ్తుంది. అందుకే దాని గురించి ఎక్కువ మాట్లాడను" అని తెలిపారు. దీంతో దీని సీక్వెల్‌లో 2) అకీరా కనిపిస్తాడని అభిమానులు భావిస్తున్నారు.

సుజీత్ సినిమాటిక్ యూనివర్స్...


'సాహో', 'ఓజీ'లను కలుపుతూ సుజీత్ సినిమాటిక్ యూనివర్స్‌ను ప్రారంభించడం గురించి దర్శకుడు స్పష్టతనిచ్చారు. ఉద్దేశపూర్వకంగా అలాంటి ఒక యూనివర్స్‌ను సృష్టించాలని తనకు లేదని అన్నారు. "సుజీత్ సినిమాటిక్ యూనివర్స్ అనే పేరును మా టీమ్ ప్రకటించింది.

# గోట్ ఫైట్ నేపథ్యంలో 'జాకీ'



%భారతీయ సినిమాలో తొలిసారిగా మట్టి రేసింగ్ నేపథ్యంలో రూపొందిన 'మడ్డీ' చిత్రం ఎంతటి ఘన విజయం సాధించిందో తెలిసిందే. అదే విజయోత్సాహంతో మరింత ఆసక్తికరమైన కథాంశంతో, ప్రేక్షకులకు థ్రిల్‌ను పంచడానికి డా.ప్రగభల్ దర్శకత్వంలో వస్తున్న తాజా చిత్రం 'జాకీ'. పీకే7 స్టూడియోస్ సమర్పణలో డైరెక్టర్ డా.ఎం ప్రగభల్ తెరకెక్కిస్తున్న పాన్ ఇండియా చిత్రమిది. ఈ మూవీకి సంబంధించిన ఫస్ట్ లుక్ విడుదల అయింది. 'వినుత్నమైన కథతో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో గోట్స్ ఫైట్ ఆసక్తికరంగా ఉంటాయి. ముఖ్యంగా మధురైలో సాంప్ర దాయంగా కొనసాగుతున్న ఈ గోట్ ఫైట్ చుట్టూ అల్లుకున్న కథతో దీన్ని తెరకెక్కించాం. కేవలం ఫైట్స్ మాత్రమే కాదు అద్భుతమైన భావోద్వేగాలతో ప్రేక్షకులను కట్టిపడేసేలా ఈ సినిమా ఉంటుంది. రియల్ లోకేషన్స్‌లో చిత్రీకరించడమే కాకుండా 2022 నుంచి అక్కడి సాంస్కృతి సాంప్రదాయాలను అర్థం చేసుకోవడానికి అదే ప్రాంతంలో ఉన్నాను. సహజ సిద్ధంగా చిత్రీకరించేందుకు అక్కడి ప్రజలతో మమేకమై, ప్రతీదీ తెలుసుకొని జాగ్రత్తగా షూట్ చేశాం' అని దర్శకుడు ప్రగభల్ చెప్పారు. యువన్ కృష్ణ, రిధాన్ కృష్ణన్, అమ్ము అభిరామి, మధు సుధన్ రావు తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి రచన-దర్శకత్వం : డాక్టర్ ప్రగభల్, నిర్మాత: ప్రేమ కృష్ణదాస్, సీ దేవదాస్, సినిమాటోగ్రఫీ: ఉదయకుమార్, సంగీతం: సక్తి బాలాజీ, ఆర్ట్ డైరెక్షన్: సి.ఉదయకుమార్, సౌండ్: రాజా కృష్ణన్, ఫైట్ మాస్టర్: జాకీ ప్రభు.

# 'గోదారి గట్టుపైన'



'మేమ్ ఫేమస్' తరువాత హీరో సుమంత్ ప్రభాస్ 'గోదారి గట్టుపైన' సినిమాతో అలరించబోతున్నారు. ఈ చిత్రం రెడ్ పప్పెట్ ప్రొడక్షన్స్‌కు ఫస్ట్ వెంచర్. ఎంఆర్ ప్రొడక్షన్స్ షార్ట్ ఫిల్మ్‌లతో పాపులరైన సుభాష్ చంద్ర దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. నిధి ప్రదీప్ కథానాయికగా అరంగేట్రం చేస్తుండగా, జగపతి బాబు కీలక పాత్ర పోషిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన టైటిల్ గ్లింప్స్‌కి మంచి రెస్పాన్స్ వచ్చింది. గురువారం మేకర్స్ ఈ చిత్ర ఫస్ట్ బ్రీజ్‌ని రిలీజ్ చేశారు. 'లైట్ హౌస్‌పైకి తన ప్రేమికురాలిని తీసుకెళ్లిన హీరో.. గోదావరి సముద్రంలో కలిసిపోయే అద్భుత దృశ్యం చూపించే సన్నివేశంతో వీడియో ప్రారంభమ వుతుంది. 'ఇదే సంగమం.. ఇక్కడే గోదారి సముద్రంలో కలుస్తుంది. ప్రకృతి ఎంత విచిత్రమైందో కదా. మంచినీరు, ఉప్పునీరు వేరువేరు తత్వాలు అయినప్పటికీ రెండు ఒకటిగా కలిసిపోతున్నాయి. మనుషులు కూడా ఇలా బేధాభిప్రాయాలు లేకుండా ఒకటిగా కలిసిపోతే ఈ మత భేదాలు అనేవి ఉండవు కదా' అని సుమంత్ ప్రభాస్ చెప్పిన డైలాగ్ అందరినీ అలరిస్తోంది. గ్లింప్స్ చాలా ఫ్రెష్ అండ్ సోల్‌ఫుల్‌గా ఉంది. రచన, దర్శకత్వంతో సుబాష్ చంద్ర ఆకట్టుకున్నారు. సుమంత్ ప్రభాస్ తన పాత్రలో ఇమిడిపోయారు, నిధి ప్రజెన్స్ కట్టిపడేసింది. జగపతి బాబు పాత్రకి ఇచ్చిన పరిచయం ఆసక్తి కలిగించేలా ఉంది.హృదయాన్ని హత్తుకునే కథా నేపథ్యం, సహజమైన నటన, క్రియేటివ్ టచ్‌తో ఈ సినిమా ప్రేక్షకులకు మర్చిపోలేని అనుభూతి అందించబోతోంది అని చిత్ర యూనిట్ తెలిపింది.




# ఇండస్ట్రీలో పరిస్థితులు మారిపోయాయి.. వారంతా మహిళలనే టార్గెట్ చేస్తున్నారు

బాలీవుడ్ యంగ్ బ్యూటీ భూమి పడ్నేకర్ ఇటీవల 'మేరే హస్బెండ్‌కి బీవీ' )సినిమాతో ప్రేక్షకులను అలరించింది. ప్రస్తుతం ఓ వైపు వరుస సినిమాల్లో నటిస్తూనే మరోవైపు వెబ్‌సిరీస్‌ల్లోనూ రాణిస్తోంది. 'దల్దాల్' సిరీస్‌తో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. తాజాగా, ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న భూమి ఆసక్తికర కామెంట్స్ చేసింది. మహిళలపై జరుగుతున్న ట్రోలింగ్‌పై స్పందిస్తూ.."సోషల్ మీడియాలో ముఖ్యంగా కొంతమంది మహిళలనే టార్గెట్ చేస్తూ ట్రోలింగ్ చేస్తున్నారు. వాటిని ఎదుర్కోవడంలో స్త్రీలు ఇబ్బందులు పడుతున్నారు. ట్రోలింగ్.. బెదిరింపులు దీన్ని మీరు ఏ విధంగా పిలిచినా.. మనం దాటిని అలవాటు పడ్డాం అని నాకు అనిపిస్తోంది.

మహిళలనే లక్ష్యంగా చేసుకున్నప్పుడు.. వాటిని ఎలా ఎదుర్కోవాలో నాకు తెలియదు. ఎందుకంటే నాకు అంత ధైర్యం లేదు. ఇంకో మార్గం లేనందున నాకు నేనే సర్ది చెప్పుకుంటా. కానీ ఇండస్ట్రీలో పరిస్థితులు మారిపోయాయి. నేను నాపై వచ్చే ట్రోల్స్‌ను ఎలాగైనా తట్టుకోలగలనని తెలుసుకున్నాను. ఎవరు ఎమన్నా పట్టించుకోవడం మానేశాను.

నా పని నేను చేసుకుంటూ ముందుకు సాగిపోతున్నాను. సోషల్ మీడియాలో ఆధిపత్యం చెలాయించే ఈ రోజుల్లో జీవించడం నిరంతరం భిన్నమైన అభిప్రాయాలను తీసుకొస్తుంది.

నా జీవితంలో పరిస్థితులు నాకు చాలా నేర్పించాయి. టీనేజ్‌లో నేను హీరోయిన్ అవ్వాలనే కోరికతో ఈ ప్రయాణాన్ని స్టార్ట్ చేశాను. ఒకప్పుడు అవకాశం ఎప్పుడెప్పుడు వస్తుందా అని ఎదురు చూశాను. కానీ ఇప్పుడు నా లక్ష్యంతో పాటు ఒక వ్యక్తిగా అభివృద్ధి చెందాను. వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ నా ప్రయాణాన్ని కొనసాగిస్తున్నాను" అని చెప్పుకొచ్చింది. ప్రస్తుతం ఈ కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి.

# 41 ఏళ్ల ఆసియా కప్ చరిత్రలో అలా 'తొలిసారి'

17వ ఆసియా కప్ జరుగుతోంది. ఈసారి ఎనిమిది జట్లు బరిలోకి దిగాయి. ఫైనల్‌కు భారత్, పాకిస్థాన్ వచ్చాయి. ఇందులో పెద్ద వింతేముంది? ఆసియాలో ఇవే కదా టాప్ టీమ్‌లు అని మీకు అనుమానం రాకమానదు. కానీ, ఇక్కడే అసలైన ట్విస్ట్ ఉంది. భారత్ - పాక్ తొలిసారి ఆసియా కప్ ఫైనల్‌లో తలపడనుండటం గమనార్హం. ఒకే ఎడిషన్‌లో మూడుసార్లు ఢీకొట్టుకోవడమూ ఇదే తొలిసారి. ఇప్పటివరకు జరిగిన ఆసియా టోర్నీల్లో 2025 ఎడిషన్ స్పెషాలిటీ ఇదే.



ఎప్పుడో 41 ఏళ్ల కిందట 1984లో ఆసియా కప్ (%గూంఖు జబజూ%) తొలిసారి జరిగింది. అప్పుడు మూడు జట్లతో మొదలైన మినీ కప్ ఇప్పుడు 8 టీమ్‌లకు చేరింది. అయితే, ఎక్కువగా టీమ్‌ఇండియా (8) ఛాంపియన్‌గా నిలవగా.. శ్రీలంక (6) తర్వాత స్థానంలో ఉంది. ఇక బంగ్లాదేశ్ ఒక్కసారి కూడా విజేతగా అవతరించలేదు. పాకిస్థాన్ మాత్రం రెండుసార్లు టైటిల్‌ను అందుకొంది. ఆసియా కప్ చరిత్రలో తొలిసారి భారత్ %జం% పాకిస్థాన్ మ్యాచ్‌ను చూడబోతున్నాం. భారత్ 10 సార్లు ఫైనల్‌కు చేరుకోగా.. ఎనిమిదిసార్లు విజేతగా నిలిచింది. ఒక్కసారి కూడా పాక్ మనకు టైటిల్ పోరులో ఎదురుకాలేదు. ఇప్పుడు ఆ సమయం వచ్చింది.హ్యాట్రిక్ కొడతామా?ఆసియా కప్‌లో ఇప్పటివరకూ పాకిస్థాన్‌తో ఒకే ఎడిషన్‌లో భారత్ మూడు మ్యాచులు ఆడలేదు. నాలుగు సందర్భాల్లోనే రెండుసార్లు తలపడ్డాయి. ఇప్పుడు ముచ్చటగా మూడోసారి సై అంటూ సిద్ధమయ్యాయి. గత రెండు మ్యాచుల్లోనూ పాక్‌పై భారత్ (%×అఎఖు జం్ఖుఎఱర్ఖుఅ%) విజయం సాధించింది. పహల్గాం ఉగ్రదాడి తర్వాత పాక్‌తో ఎలాంటి సంబంధాలు పెట్టుకోకూడదని కేంద్రం ఆదేశాలు జారీ చేసింది. అయితే, ఐసీసీతోపాటు ఏసీసీ నిబంధనలను పాటిస్తూ పాక్‌తో క్రికెట్ మ్యాచ్‌లు ఆడేందుకు భారత్ వచ్చింది. గ్రూప్ స్టేజ్లో 'కరచాలనం' వివాదం, సూపర్ -4లో హారిస్ రవూఫ్, ఫర్హాన్ వెకిలి చేష్టలు హైలైట్‌గా నిలిచాయి. దీంతో ఫైనల్‌లోనూ పాక్‌ను చిత్తు చేసి భారత్ హ్యాట్రిక్ కొట్టాలనేది అభిమానుల ఆకాంక్ష. సెప్టెంబర్ 28న ఆదివారం దుబాయ్ వేదికగా ఫైనల్ జరగనుంది.

ఎలా వచ్చారంటే?గ్రూప్ స్టేజ్‌లో భారత్, పాకిస్థాన్‌తోపాటు యూఏఈ, ఒమన్ తలపడ్డాయి. తొలి రెండు స్థానాల్లో నిలిచిన భారత్, పాక్ సూపర్ 4కి చేరాయి. అక్కడ తొలి మ్యాచ్‌లోనే పాక్‌ను టీమ్‌ఇండియా చిత్తు చేసింది. ఇక రెండో మ్యాచ్‌లోనూ బంగ్లాపై విజయం సాధించింది. ఇవాళ శ్రీలంకతో భారత్ ఆడనుంది. మరోవైపు గ్రూప్ స్టేజ్ నుంచి తడబడుతూ వచ్చిన పాక్ సూపర్-4లోనూ అలాగే కొనసాగింది.

## ఎందుకో సెలక్టర్లనే అడగండి: కరుణ్ నాయర్



వెస్టిండీస్‌తో స్వదేశంలో రెండు టెస్టుల సిరీస్‌ను టీమ్ ఇండియా ఆడనుంది. సెలక్షన్ కమిటీ చీఫ్ అజిత్ అగార్కర్ కమిటీని ఎంపిక చేసింది. అనుకున్నట్లుగానే కరుణ్ నాయర్‌కు చుక్కెదురైంది. దాదాపు ఎనిమిదేళ్ల తర్వాత వచ్చిన ఛాన్స్‌ను సద్వినియోగం చేసుకోవడంలో విఫలం కావడం అతడికి ప్రతికూలంగా మారింది. గత ఇంగ్లాండ్ పర్యటనలో అంతగా ప్రభావం చూపించలేదు. దీంతో ఈసారి విండీస్‌తో టెస్టు సిరీస్‌కు ఎంపిక చేయలేదు. తాను ఎంపిక కాకపోవడంపై కరుణ్ నాయర్ స్పందించాడు.

"టెస్టులకు ఎంపిక అవుతానని భావించా. అయితే, అలా జరగలేదు. ఏం మాట్లాడాలో కూడా తెలియడం లేదు. దీనిపై ఎక్కువ కామెంట్లు చేయలేను. సమాధానం ఇవ్వడం కూడా చాలా కష్టమే. సెలక్టర్లు ఏం ఆలోచించారో వారినే అడగాలి. ఇంగ్లాండ్‌పై చివరి మ్యాచ్‌లో ఎవరూ ఆడనప్పుడు నేను హాఫ్ సెంచరీ చేశా. జట్టు కోసం కంట్రిబ్యూట్ చేశానని భావించా. ఆ మ్యాచ్‌లో మనం గెలిచాం. కానీ, అవేవీ ఇక్కడ పరిగణనలోకి తీసుకోలేదు" అని కరుణ్ వెల్లడించాడు.

అగార్కర్ ఏమన్నాడంటే? "కరుణ్ నుంచి భారీగా ఆశించాం. కానీ, ఫలితం వేరేలా ఉంది. నాలుగు టెస్టులు ఆడాడు. కేవలం ఒక్క ఇన్నింగ్స్‌లోనే కాస్త ఫర్వాలేదనిపించాడు. దీంతో స్వదేశంలో టెస్టు సిరీస్‌కు దేవదుత్ పడిక్కల్ వైపు చూశాం. ప్రతిఒక్కరికీ కనీసం 15 నుంచి 20 టెస్టుల వరకూ ఆడే అవకాశం ఇవ్వాలని మేం భావిస్తాం. కానీ, దురదృష్టవశాత్తూ కొన్నిసార్లు జరగకపోవచ్చు" అని సెలక్షన్ కమిటీ చీఫ్ అగార్కర్ వ్యాఖ్యానించారు.

## ఉత్సాహంగా భారత్




దుబాయ్ జోరుమీదున్న టీమ్‌ఇండియా మరో పోరుకు సిద్ధమైంది. నామమాత్రమైన ఆఖరి సూపర్-4 మ్యాచ్‌లో శుక్రవారం శ్రీలంకను ఢీకొంటుంది. భారత జట్టు ఇప్పటికే ఆసియాకప్ ఫైనల్ చేరగా.. సూపర్ ఫోర్‌లో ఆడిన రెండు మ్యాచ్‌ల్లోనూ ఓడడంతో లంక పోటీ నుంచి నిష్క్రమించింది. వరుసగా విజయాలతో దూసుకెళ్తున్న సూర్యకుమార్ బృందాన్ని నిలువరించడం లంకకు కష్టమైనపనే. ఫీల్డర్లు క్యాచ్‌లు చేజారుస్తుండడం భారత్‌కు పెద్ద సమస్య మారింది. టోర్నీలో మన ఫీల్డర్లు ఇప్పటికే పది క్యాచ్‌లు నేలపాలు చేశారు. మరోవైపు బ్యాటింగ్ ఆర్డర్లో సంజు శాంసన్ స్థానాన్ని ఖరారు చేయడమూ భారత్‌కు ఇబ్బందిగా మారింది. బంగ్లాదేశ్‌తో మ్యాచ్‌లో శాంసన్ టాప్-7లో కూడా ఆడించలేకపోయారు. అక్షర్ పటేల్ కంటే ముందు కూడా సంజును పంపలేకపోతే అతడు జట్టులో ఉండి ఏం లాభం అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. బంగ్లాదేశ్‌పై దూబెను మూడో స్థానంలో పంపడం కూడా సత్ఫలితాన్నివ్వలేదు. ఈ నామమాత్ర మ్యాచ్‌లో శాంసన్‌ను మూడో స్థానంలో బ్యాటింగ్‌కు పంపే అవకాశముంది. గిల్ కంటే ముందు అతడు అభిషేక్‌తో కలిసి ఓపెనింగ్ చేసిన సంగతి తెలిసిందే. ఆ స్థానంలో అతడు మెరుగైన ప్రదర్శనే చేశాడు. ఈ టోర్నీలో పాకిస్థాన్‌పై అయిదో స్థానంలో శాంసన్ పరుగుల కోసం కష్టపడ్డాడు.




## ప్రపంచ పారా అథ్లెటిక్స్ షురూ

దిల్లీ: ప్రపంచ పారా అథ్లెటిక్స్ మొదలయ్యాయి. క్రీడల మంత్రి మన్సుఖ్ మాండవీయ గురువారం ఈ పోటీలు ప్రారంభించారు. 104 దేశాల నుంచి 2200 మంది అథ్లెట్లు బరిలో దిగుతున్నారు. 186 పతక ఈవెంట్లలో క్రీడాకారులు పోటీపడనున్నారు. భారత్ నుంచి 73 మంది ఈ క్రీడల్లో ఆడనున్నారు. 400 మీటర్ల పరుగులో 'లక్ష్య' అథ్లెట్లు జీవాంజి దీప్తి, బానోతు అకీరా నందన్ (తెలంగాణ) పోటీపడనున్నారు. అనకాపల్లికి చెందిన రొంగలి రవి (షాట్‌పుట్) కూడా బరిలో ఉన్నాడు. సుమిత్ అంటిల్, సుందర్‌సింగ్ గుర్జార్ (జావెలిన్), నిషధ్‌కుమార్ (హైజంప్) తదితరులు పతక రేసులో ఉన్నారు. "ప్రపంచ పారా అథ్లెటిక్స్‌కు ఆతిథ్యం ఇస్తున్నందుకు గర్వంగా ఉంది. భారత్ క్రీడా దేశంగా గుర్తింపు పొందుతున్న దశలో ఈ పోటీలను నిర్వహిస్తున్నాం" అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు.

## నాకంటే మీకే ఎక్కువ తెలిసి ఉండొచ్చు: పాక్ క్రికెటర్ల హావభావాలపై కోచ్



భారత్‌తో జరిగిన ఆసియా కప్ సూపర్ -4 మ్యాచ్)లో పాకిస్థాన్ క్రికెటర్ల రెచ్చగొట్టే హావభావాలు విమర్శలకు దారితీశాయి. ఇదే విషయాన్ని ఐసీసీ దృష్టికి బీసీసీఐ తీసుకెళ్లిన సంగతి తెలిసిందే. మరోసారి భారత్ - పాకిస్థాన్ ఆసియా కప్ ఫైనల్‌లో తలపడనుంది. బంగ్లాదేశ్‌ను ఓడించిన పాక్ టైటిల్ పోరుకు సిద్ధమైంది. ఈ క్రమంలో తమ ఆటగాళ్ల రెచ్చగొట్టే చేష్టలపై పాక్ కోచ్ మైక్ హెస్సెన్ సమాధానాన్ని దాటవేసే ధోరణిలో మాట్లాడాడు. తన పని కేవలం క్రికెట్ ఆడించడమేనని వ్యాఖ్యానించాడు. "నేనెప్పుడూ చెప్పే మాట ఒకటే.. క్రికెట్‌పై దృష్టిపెట్టడమే నా పని. ఇలాంటి విషయాలు నాకంటే మీకే (రిపోర్టర్స్‌ను ఉద్దేశించి) ఎక్కువ తెలుసని అనుకుంటున్నా. నేను కేవలం క్రికెట్ సంబంధిత విషయాలనే చూస్తా. వారు అలా చేయడం వెనక ఆటపై ప్యాషన్ ఉండొచ్చు. అలా అనిపించలేదా? ఇలాంటి అధిక ఒత్తిడి మ్యాచుల్లో మెరుగైన క్రికెట్ ఆడేందుకే చూస్తాం. అగ్రస్థానంలోని టీమ్‌ను ఒత్తిడికి గురిచేయాలంటే ఇంకాస్త రాణించాలి. ఆసియా కప్‌లో మాకు అదే పెను సవాల్. ఈ టోర్నీలో తొలి మ్యాచ్‌తో పోలిస్తే సూపర్ 4 పోరు కాస్త నయం. గ్రూప్ స్టేజ్‌లో పెద్దగా పోటీనివ్వలేకపోయాం. కానీ, రెండో మ్యాచ్‌లో మాత్రం చాలాసేపు కంట్రోల్ చేయగలిగాం. అయితే, అభిషేక్ శర్మ మా నుంచి మ్యాచ్‌ను లాగేశాడు. ఇప్పుడు మరోసారి భారత్‌ను ఎదుర్కోబోతున్నాం. ఫైనల్‌కు చేరుకొనేందుకు మాకు అర్హత ఉందని నిరూపించాం. ట్రోఫీని నెగ్గేందుకు కచ్చితంగా ప్రయత్నిస్తాం" అని హెస్సెన్ వెల్లడించాడు.

ఎవరినైనా ఓడించగలం: సల్మాన్ అఘాబంగ్లాదేశ్‌తో మ్యాచ్ అనంతరం పాక్ కెప్టెన్ సల్మాన్ అఘా మాట్లాడుతూ "ఇలాంటి కీలకమైన మ్యాచుల్లో గెలిచామంటే మా జట్టు ప్రత్యేకమైందని భావించాలి. ప్రతిఒక్కరూ అద్భుతంగా ఆడారు. బ్యాటింగ్‌లో ఇంకాస్త మెరుగైన ప్రదర్శన చేయాలి. తప్పకుండా దానిపై శ్రమిస్తాం. మేం ఎవరినైనా ఓడించగలం. ఆదివారం (భారత్‌తో ఫైనల్) కమ్‌బ్యాక్ చేసి విజయం సాధించగలమని భావిస్తున్నా. బంగ్లాదేశ్‌పై తొలుత బ్యాటింగ్‌లో మేం 15 పరుగుల వరకూ తక్కువ చేశామనిపించింది. అయితే, షహీన్ అద్భుతంగా బౌలింగ్ చేశాడు. ప్రత్యర్థిపై ఒత్తిడి తెచ్చాడు. ఫీల్డింగ్‌లోనూ మేం చాలా బాగా చేశాం. అందుకోసం ఎక్స్‌ట్రా సెషన్స్‌కు హాజరయ్యాం. మా కోచ్ ఒకటే చెబుతాడు. నాణ్యమైన ఫీల్డింగ్ చేయకపోతే జట్టులో ఉండొద్దని చెబుతాడు" అని సల్మాన్ వ్యాఖ్యానించాడు.

## ఆటకు తగ్గట్లుగా మెరుగయ్యాం: సాత్విక్- చిరాగ్



దిల్లీ: బ్యాడ్మింటన్ ఆటలో వేగం పెరిగిపోయిందని.. అందుకు తగ్గట్లుగా మెరుగయ్యామని భారత స్టార్ షట్లర్లు సాత్విక్ సాయిరాజ్, చిరాగ్ శెట్టి అన్నారు. గత 16 నెలల్లో శైలి, సర్వీస్ వైవిధ్యాలపై దృష్టిసారించడం వల్లే పుంజుకోగలిగామని తెలిపారు. నిరుడు గాయాలు, అనారోగ్యంతో ఇబ్బందిపడిన సాత్విక్, చిరాగ్.. ఈ ఏడాది అద్భుతమైన ప్రదర్శనతో ఆకట్టుకుంటున్నారు. పారిస్ ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో కాంస్య పతకంతో మెరిసిన భారత క్రీడాకారులు.. హాంకాంగ్ ఓపెన్, చైనా మాస్టర్స్‌లో ఫైనల్ చేరుకుని సత్తాచాటారు.

"అటాకింగ్ మా ప్రధాన బలం. కాని డిఫెన్స్‌లో కాస్త మెరుగవ్వాలి. కీలక సమయాల్లో ప్రశాంతంగా, దృఢంగా ఉండాల్సినప్పుడు డిఫెన్స్‌కు బదులు అటాకింగ్ చేస్తున్నాం. ఒత్తిడిలో మంచి డిఫెన్స్ ఆడలిగితే మరింత ముందుకు వెళ్లగలం. ర్యాలీలతో ఆటను ప్రారంభిస్తున్నాం. మ్యాచ్ వేడెక్కగానే అటాకింగ్ ఆడుతున్నాం. కాబట్టి ఒత్తిడిలో డిఫెన్స్‌ను మెరుగుపరుచుకోవడం కీలకం" అని సాత్విక్ తెలిపాడు.

"కోచ్ టాన్ కిమ్ హెర్ (మలేసియా) సూచన మేరకు సర్వీస్‌లో మార్పులు చేసుకున్నాం. ఒకరు సర్వ్ చేయగానే మరొకరు ముందు కోర్టులోకి వెళ్లి ప్రత్యర్థిని ఎదుర్కొంటాడు. గత రెండు, మూడు టోర్నీల్లో ఈ వ్యూహం బాగా పనిచేసింది. నిరుటితో పోల్చుకుంటే గత కొన్ని టోర్నీల్లో సర్వీస్ చాలా మెరుగైంది. ఆటలో బాగా వేగం పెరిగింది. ఒక్క శైలిపైనే ఆధారపడలేం. భిన్నమైన వ్యూహాలు అవసరం. ఆ దిశగానే ప్రయత్నిస్తున్నాం" అని చిరాగ్ చెప్పాడు.

## ఈ కథ మలుపు తిరుగుతుందా?

జూన్ 25 1983.. భారత క్రికెట్ చరిత్రలో అత్యంత కీలకమైన రోజు. దేశంలో క్రికెట్ విప్లవానికి పునాది పడిన దినం. సంచలన ప్రదర్శనతో కపిల్ డెవిల్స్ ఆ రోజు వన్డే ప్రపంచకప్‌ను సొంతం చేసుకోవడంతో భారత క్రికెట్ ముఖ చిత్రమే మారిపోయింది. తమ కథను మలుపు తిప్పే అలాంటి గొప్ప సందర్భం కోసమే ఎప్పట్నుంచో ఎదురు చూస్తోంది భారత మహిళల జట్టు. కానీ అవకాశం అందినట్లే అంది చేజారుతోంది. మరి ఈసారైనా కథ మారుతుందా? కల నెరవేరుతుందా?

వాళ్లు ఆడేదే అప్పుడప్పుడూ. అప్పుడు కూడా స్టేడియాలు ఖాళీ. స్పాన్సర్‌షిప్‌ల ఊసే ఉండేది కాదు. మ్యాచ్ ఫీజులు నామమాత్రం. పేరుకు అంతర్జాతీయ క్రికెటర్లు వసతి, ప్రయాణ ఖర్చులకు కూడా ఇబ్బంది పడే పరిస్థితి! అలాంటి స్థితి నుంచి దేశంలో మహిళల క్రికెట్ ఎంతో ఎదిగింది. బీసీసీఐ గొడుగు కిందికి వచ్చాక పురుషులతో సమానంగా వారికి మ్యాచ్ ఫీజులు అందుతున్నాయి. స్పాన్సర్‌షిప్‌లకు లోటు లేదు. వాళ్లాడుతుంటే చూసేందుకు జనాలూ బాగానే వస్తున్నారు. ఇలా ఎన్ని మార్పులు చూసినప్పటికీ.. పురుషుల క్రికెట్‌తో పోలిస్తే అమ్మాయిల ఆట కింది స్థాయిలోనే ఉంటోంది.

ప్రపంచ క్రికెట్‌పై భారత అమ్మాయిలు బలమైన ముద్ర వేయలేకపోతున్నారు. తమ ఆధిపత్యాన్ని చాటలేకపోతున్నారు. మహిళల క్రికెట్‌ను ఓ గొప్ప మలుపు తిప్పే సందర్భం కోసం నిరీక్షణ కొనసాగుతూనే ఉంది. అది ప్రపంచకప్ విజయంతోనే సాధ్యం అన్నది స్పష్టం. దీని కోసం దశాబ్దాలుగా భారత జట్లు ప్రయత్నిస్తూనే ఉన్నాయి. కానీ ఫలితం ఉండట్లేదు.



1973 నుంచి మొదలుపెడితే మహిళల క్రికెట్లో ఇప్పటిదాకా 12 వన్డే ప్రపంచకప్‌లు జరిగాయి. టీ20 ఫార్మాట్లో జరిగిన ప్రపంచకప్‌లు 9. కానీ ఒక్కసారీ భారత అమ్మాయిలు విజేతగా నిలవలేదు. పురుషుల జట్టు వన్డేల్లో రెండు, టీ20ల్లో రెండు చొప్పున ప్రపంచకప్‌లు సాధించింది. ప్రపంచ మేటి జట్లలో ఒకటిగా కొనసాగుతోంది. కానీ మహిళల జట్టు మాత్రం ఆ ఒక్క విజయం కోసం ఎదురు చూస్తూనే ఉంది.

ఆ రెండుసార్లు..: మహిళల వన్డే ప్రపంచకప్‌లో భారత జట్టు రెండుసార్లు ఫైనల్ చేరింది. కానీ కప్పు గెలవలేకపోయింది. 2005లో దిగ్గజ క్రికెటర్ మిథాలి రాజ్ సారథ్యంలో పెద్దగా అంచనాల్లేకుండా బరిలోకి దిగిన మహిళల జట్టు ఫైనల్ చేరింది. కానీ బలమైన ఆస్ట్రేలియా చేతిలో 98 పరుగుల తేడాతో ఓడిపోయింది. 2017లో భారత్‌కు మెరుగైన అవకాశాలే కనిపించాయి. హర్మన్‌ప్రీత్ సంచలన ఇన్నింగ్స్ (171 నాటౌట్)తో సెమీస్‌లో ఏకంగా ఆస్ట్రేలియాను ఓడించి ఫైనల్ చేరింది భారత్. కానీ తుది పోరులో బాగానే పోరాడినప్పటికీ.. 9 పరుగుల స్వల్ప తేడాతో ఇంగ్లాండ్ చేతిలో ఓటమి తప్పలేదు. హర్మన్‌ప్రీత్ తుది పోరులోనూ అర్ధశతకంతో జట్టును గెలిపించడానికి గట్టిగా ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. ఈసారి హర్మన్ నాయకత్వంలోనే భారత జట్టు ప్రపంచకప్ వేటకు సిద్ధమైంది.

మరి ఈసారి?: ఇప్పటిదాకా ప్రపంచకప్ బరిలో నిలిచిన అన్ని జట్ల కంటే ఈసారి ఆడుతున్న జట్టు మెరుగు అన్నది విశ్లేషకుల అభిప్రాయం. బ్యాటింగ్, బౌలింగ్‌లో జట్టు సమతూకంతో కనిపిస్తోంది. హర్మన్‌ప్రీత్, స్మృతి మంధాన, దీప్తి శర్మ, రిచా ఘోష్, రేణుక సింగ్ లాంటి మ్యాచ్ విన్నర్లు అందుబాటులో ఉన్నారు. ఇటీవలి ఫామ్ కూడా బాగుంది. భీకర ఆస్ట్రేలియాతో వన్డే సిరీస్‌లో జట్టు సత్తా చాటింది. కంగారూల చరిత్రలోనే అతి పెద్ద వన్డే ఓటమిని మిగిల్చింది హర్మన్‌ప్రీత్ సేన. సిరీస్ ఓడినప్పటికీ.. కంగారూలకు దీటుగా స్పందించి, తన బలాన్ని చాటింది. సొంతగడ్డపై ప్రపంచకప్ ఆడుతుండటం అతి పెద్ద సానుకూలత. ఒకప్పుడు మహిళల జట్టు ఆడుతున్నా పెద్దగా జనం వచ్చేవారు కాదు. ఇప్పుడు ఇండియా మ్యాచ్‌లకు స్టేడియాలు నిండుగా కనిపిస్తే ఆశ్చర్యం లేదు. జట్టు మెరుగ్గా ఉంది. అభిమానుల అండా ఉంటుంది. ఆత్మవిశ్వాసంతో ఆడితే కల నెరవేర్చుకోవడం కష్టమేమీ

# అట్టహాసంగా ప్రారంభమైన 17వ హెచ్ఎఫ్ఐ మినీ హ్యాండ్‌బాల్ పోటీలు

హైదరాబాద్, సెప్టెంబర్ 26 (భారత శక్తి): జాతీయ స్థాయి 17వ హెచ్ఎఫ్ఐ మినీ బాల, బాలికల హ్యాండ్‌బాల్ ( అండర్ 12) పోటీలు శుక్రవారం హైదరాబాద్‌లోని నిజాం కాలేజీ మైదానంలో రాష్ట్ర రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ & తెలంగాణ హ్యాండ్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షులు మల్‌రెడ్డి రాంరెడ్డి అధ్యక్షతన అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ పోటీలు నెల 29వ తేదీ వరకు జరగనున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రవాణా & బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి హాజరై పోటీలను ప్రారంభించారు. కార్యక్రమంలో ఫైనాన్స్ కమిషన్ సభ్యులు సంకేపల్లి సుధీర్ రెడ్డి, నిజాం కాలేజ్ ప్రిన్సిపాల్ డా. రాజశేఖర్, హెచ్ఎఫ్ఐ టెక్నికల్ కమిటీ చైర్మన్ ఖుర్షీద్ ఖాన్, హ్యాండ్‌బాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జనరల్ సెక్రటరీ ప్రీత్‌పాల్ సింగ్, హెచ్ఎఫ్ఐ రిఫరీస్ బోర్డ్ చైర్మన్ రామశంకర్ శర్మ, తెలంగాణ హ్యాండ్‌బాల్ జనరల్ సెక్రటరీ పవన్ కుమార్, ఖజాంచి సంజీవ్ కుమార్, రిటైర్డ్





హ్యాండ్‌బాల్ కోచ్ దేవేందర్, రంగారెడ్డి జిల్లా హ్యాండ్‌బాల్ అధ్యక్షులు వెంకట్రాం రెడ్డి, కార్యదర్శి తిరుమల్ రెడ్డి ఆదిలాబాద్ కార్యదర్శి రమేష్ పాల్గొన్నారు.

*** కాంగ్రెస్ నాయకుల ప్రసంగంలో ముఖ్యాంశాలు**

- విద్యతో పాటు క్రీడల్లో రాణించడం ద్వారా యువత ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవాలని సూచించారు.
- క్రీడలు మానసిక, శారీరక వికాసానికి ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు.
- గత ప్రభుత్వం క్రీడలను నిర్లక్ష్యం చేయడంతో యువత చెడు వ్యసనాల బారిన పడ్డారని విమర్శించారు.
- ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ రూ. 460 కోట్లు కేటాయించిందని తెలిపారు.
- యువతను చెడు వ్యసనాల నుండి దూరంగా ఉంచి, క్రీడలలో ముందుకు నడిపించేందుకు వినూత్న కార్యక్రమాలు చేపడుతున్నామని వివరించారు.
- "క్రీడలలో దేశానికే తెలంగాణ మోడల్" అని పేర్కొన్నారు.
- 22 రాష్ట్రాల నుండి వచ్చిన క్రీడాకారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్లు జిన్నం వెంకటేశ్వర్లు, పన్యాల జైపాల్ రెడ్డి, మెగావత్ గణేష్ నాయక్, టెంపుల్ డైరెక్టర్ తోకటి కిరణ్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుర్రం శ్యామ్ చరణ్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు మతిన్ షరీఫ్, మల్లారపు శాలిని, అస్లాం, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.



## అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన కమీషనర్

బడంగ్ పేట్, సెప్టెంబర్ 26 (భారత శక్తి): బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 30వ డివిజన్ ఏజీఆర్ కాలనీలో కనకదుర్గ అమ్మవారి దేవాలయంలో దసరా ఉత్సవాల్లో భాగంగా నాలుగో రోజు కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ పుష్పల సరస్వతి పాల్గొని దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కాలనీవాసులు కమిషనర్ పుష్పల సరస్వతిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు



## ఎర్రకుంట నాలాను పునరుద్ధరిస్తున్న హైడ్రా

హైదరాబాద్, సెప్టెంబరు 26 (భారత శక్తి): రంగారెడ్డి జిల్లా హయత్‌నగర్ మండలం తొర్రూర్ గ్రామంలో ఎర్రకుంట చెరువు నాలాను హైడ్రా పునరుద్ధరిస్తోంది. ఎర్రకుంట నుంచి పొల్కంకుంటకు వెళ్లే నాలాతో పాటు చెరువు అలుగును కూడా మూసేశారంటూ హైడ్రా ప్రజావాణిలో స్థానికులు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుల మేరకు సంబంధిత శాఖల అధికారులతో క్షేత్ర స్థాయిలో విచారించిన అనంతరం నాలాను పునరుద్ధరించేందుకు హైడ్రా చర్యలు తీసుకుంది. శుక్రవారం నాలాను పునరుద్ధరిస్తోంది. చెరువు అలుగుకు నాలాకు అనుసంధానం చేయడానికి మధ్యలో 10 మీటర్ల మేర బండ రాయి ఉండడంతో దానిని తొలగించి అనుసంధానం చేస్తామని హైడ్రా అధికారులు తెలిపారు. మొత్తం 300ల మీటర్ల మేర నాలాను పునరుద్ధరిస్తే ఈ రెండు చెరువుల అనుసంధానం పూర్తి అవుతుందన్నారు.

## మహాలక్ష్మీ దేవి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన చిలుక ఉపేందర్ రెడ్డి

ఎల్బీనగర్,సెప్టెంబర్ 26 (భారత శక్తి): మహేశ్వరం నియోజకవర్గం ఆర్కేపురం డివిజన్ పరిధిలోని గ్రీన్ హిల్స్ కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీదేవి శరన్నవ రాత్రి ఉత్సవాలలో భాగంగా ఐదవ రోజు శ్రీ మహా లక్ష్మీ దేవి అవతారంలో దర్శనం ఇచ్చిన అమ్మవారు తల్లికి గ్రీన్ హిల్స్ కాలనీ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక పూజలో పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో రేగట్టె నరసింహారెడ్డి, రాఘవ రెడ్డి, నరసింహారావు, దయాకర్ రెడ్డి, మదన్ మోహన్



గుప్తా, లింగస్వామి గౌడ్, నారాయణరెడ్డి, సతీష్ గౌడ్, వేణుగోపాల్, జంగారెడ్డి, సత్యనారాయణ, ప్రకాష్, శేఖర్ రావ్, వెంకటేశ్వర్ రావు, మామిడి రామకృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## "పేద పిల్లల విద్యా హక్కు రక్షణలో కాంగ్రెస్ ప్రభుత్వం

**– డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి...!"**

హైదరాబాద్, సెప్టెంబర్ 26 (భారత శక్తి): విజయ్ డైరీ క్వార్టర్స్ పరిధిలో ఉన్న గవర్నమెంట్ గర్ల్స్ ప్రైమరీ స్కూల్ భవనం శిథిలావస్థకు చేరుకోవడంతో, విజయ్ డైరీ యాజమాన్యం ఈ పాఠశాలను వేరే చోటుకు తరలించాల్సిందిగా స్కూల్ యాజమాన్యానికి ఉత్తర్వులు జారీ చేసింది. ఈ పరిణామం నేపథ్యంలో స్కూల్‌లో చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు, స్కూల్ మేనేజ్మెంట్ సభ్యులు కలిసి గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డిని, టిటియుసి రాష్ట్ర అధ్యక్షులు మోతే శోభన్ రెడ్డిని తార్నాకలోని డిప్యూటీ మేయర్ క్యాంప్ కార్యాలయంలో కలిసి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి మాట్లాడుతూ, విజయ్ డైరీ క్వార్టర్స్‌లోని ఈ గవర్నమెంట్ ప్రైమరీ స్కూల్ దశాబ్దాలుగా స్థానిక పేద ప్రజల పిల్లలకు విద్యను అందిస్తూ వస్తోందని పేర్కొన్నారు. ఈ పాఠశాలను ఒకవేళ తరలిస్తే, వందలాది పేద విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడే అవకాశం ఉందని, తల్లిదండ్రులు ప్రైవేట్ పాఠశాలల్లో పిల్లలను చేర్పించే స్తోమత లేనందున అనేక చిన్నారులు చదువు మానేసి చైల్డ్ లేబర్ వైపు వెళ్లే ప్రమాదం ఉన్నదని ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే, విద్యా హక్కు రాజ్యాంగపరమైన హక్కు అని, ప్రతి పేద పిల్లవాడి భవిష్యత్తు రక్షించడానికి ప్రభుత్వం బాధ్యత వహించాల్సి ఉంటుందని ఆమె



గుర్తు చేశారు. "పేద ప్రజల కష్టాలు, బలహీన వర్గాల సమస్యలు తెలుసుకోవడం, వారికి పరిష్కారం చూపించడం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ధ్యేయం. అందుకే ఈ అంశాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలియజేసి తక్షణ చర్యలు తీసుకునేలా చూస్తాను" అని డిప్యూటీ మేయర్ స్పష్టం చేశారు.

*** కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా రంగంలో చేస్తున్న కృషి:**

డిప్యూటీ మేయర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని పేర్కొన్నారు. ముఖ్యంగా, ప్రభుత్వ పాఠశాలల భవనాల నిర్మాణం, మరమ్మత్తులకు ప్రత్యేక నిధులు కేటాయించడం,డిజిటల్ క్లాస్‌రూమ్‌లు, లైబ్రరీలు, సైన్స్ ల్యాబ్‌లతో పాఠశాలలను ఆధునికీకరించడం,పేద, బలహీన వర్గాల పిల్లలకు ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్‌లు, మిడ్‌డే మీల్స్ అందించడం, ఉన్నత విద్యను అందరికీ అందుబాటులోకి తేవడానికి విద్యా వౌచర్లు, స్కాలర్షిప్ పథకాలు,పేద విద్యార్థులకు విద్యా రుణ మాఫీ పథకాలు, లాంటివి అమలు చేస్తూ ప్రతి పిల్లవాడికి సమాన విద్యా అవకాశాలు కల్పిస్తున్నారని వివరించారు. డిప్యూటీ మేయర్ ఇంకా పేర్కొంటూ, "ప్రభుత్వ పాఠశాలలు బలపడితేనే పేద పిల్లల భవిష్యత్తు వెలుగులు నిండుతుంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ లక్ష్యాన్ని సాధించడానికి కట్టుబడి ఉంది. పేద పిల్లలకు విద్యా అవకాశాలు కల్పించడం ద్వారానే సమాజం ముందుకు వెళ్తుంది. దేశ అభివృద్ధి కోసం విద్యా రంగాన్ని బలోపేతం చేయడం మా లక్ష్యం" అని హైలైట్ చేశారు.ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు, విద్యార్థులు, స్థానిక ప్రజలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## "ఈఎంఎస్" అప్లికేషన్ తో గ్రేటర్ వ్యాప్తంగా లీజు చెల్లింపులు ఇక సులభతరం

హైదరాబాద్, సెప్టెంబర్ 26 (భారత శక్తి): పురపాలక మార్కెట్లు, షాపింగ్ కాంప్లెక్సులు, మోడల్ మార్కెట్లు, లీజు భూములు వంటి ఆస్తుల నిర్వహణను మరింత ప్రభావవంతంగా నిర్వహించడానికి జీహెచ్ఎంసీ ఆధునిక డిజిటల్ ప్లాట్‌ఫార్మ్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. 'ఎస్టేట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ (ఈఎంఎస్)' పేరుతో రూపొందించిన ఈ యాప్‌ను సెప్టెంబర్ 24న జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సమావేశంలో మేయర్ గద్వాల్ విజయలక్ష్మి ప్రారంభించారు. జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్వీ కర్ణన్, కమిటీ సభ్యులు, అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈఎంఎస్ ద్వారా లీజుదారులు తమ లీజు చెల్లింపులు, అద్దె మొత్తాలను ఆన్‌లైన్‌లోనే సులభంగా చెల్లించవచ్చు.దీనివల్ల పారదర్శకత, జవాబుదారీతనం, వ్యవస్థలో సమర్థత పెరగనుంది. మానవ జోక్యం తగ్గి,



ప్రజలకు ఇబ్బందులు లేకుండా సేవలు అందుతాయి.వినియోగదారుల ఫ్రెండ్లీగా రూపొందించిన ఈ యాప్‌లో డిమాండ్, కలెక్షన్, బ్యాలెన్స్ (డీసీబీ) వివరాలు రియల్ టైమ్‌లో కనిపిస్తాయి. ఫీల్డ్ స్థాయి నుంచి హెడ్ ఆఫీస్ వరకు మానిటరింగ్‌కు ఇది దోహదపడుతుంది. పురపాలక ఆస్తుల నిర్వహణను బలోపేతం చేయడం, ప్రభావంతంగా నిర్వహించడంలో ఈ డిజిటల్ వేదిక కీలకంగా నిలవనుందని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ తెలిపారు.

## హిమాయత్‌సాగర్, ఉస్మాన్‌సాగర్ జలాశయాల గేట్లు ఎత్తివేతతో మూసీ నదిలో పెరిగిన నీటి ప్రవాహం

హైదరాబాద్, సెప్టెంబర్ 26 (భారత శక్తి): ఎడతెరిపి లేకుండా పడుతున్న వర్షాలకు మూసీ నదిలో పెరిగిన నీటి ప్రవాహంతో అప్రమత్తమైన జీహెచ్ఎంసీ అధికారులు.శివాజీ బ్రిడ్జి కింద భూలక్ష్మి ఆలయం సమీపంలోని లోతట్టు ప్రాంతాల్లో నివసిస్తున్న 55 మంది ప్రజలను గోడెకి- ఖబర్ ప్రాంతంలోని కమ్యూనిటీ హాల్‌కు తరలించిన జీహెచ్ఎంసీ.క్షేత్ర పరిస్థితిపై ఎప్పటికప్పుడు అధికారులతో సమీక్షిస్తున్న జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్ వి కర్ణన్. గ్రేటర్ హైదరాబాద్ వ్యాప్తంగా వ ర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా



ఉండాలని క్షేత్ర అధికారులకు కమిషనర్ ఆర్ వి కర్ణన్ ఆదేశం. వర్షాల నేపథ్యంలో మూసీ నదిలో నీటి ఉధృతి పెరుగుతున్న దృష్ట్యా నది పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్ వి కర్ణన్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# ఏపీలో ఉద్యోగాల జాతర... మౌలిక వసతుల్లో మేం నంబర్ 2: అసెంబ్లీలో చంద్రబాబు ప్రసంగం

అమరావతి, సెప్టెంబర్ 26 (భారత శక్తి) : రాష్ట్రంలో పెట్టుబడులు, మౌలిక సదుపాయాల కల్పన, ఉపాధి అవకాశాలపై నేడు శాసనసభలో ఏపీ సీఎం చంద్రబాబు ప్రసంగించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కేవలం 15 నెలల కాలంలోనే రాష్ట్రంలోని వివిధ రంగాల్లో మొత్తం 4,71,574 మందికి ఉద్యోగాలు కల్పించినట్లు వివరించారు. మెగా డీఎస్సీ ద్వారా 15,941 మంది ఉపాధ్యాయులను, ప్రభుత్వంలోని ఇతర శాఖల్లో 9,093 మందిని, పోలీస్ విభాగంలో 6,100 మందిని నియమించినట్లు తెలిపారు. వీటితో పాటు స్కిల్ డెవలప్‌మెంట్, జాబ్ మేళాల ద్వారా 92,149 మందికి, వర్క్ ఫ్రం హోం అవకాశాల ద్వారా మరో 5,500 మందికి ఉపాధి లభించిందన్నారు. ప్రైవేట్ రంగంలో పరిశ్రమలు, ఐటీ, పర్యాటకం, ఫుడ్ ప్రాసెసింగ్ వంటి రంగాల ద్వారా అత్యధికంగా 3,48,891 మందికి ఉద్యోగాలు వచ్చాయని పేర్కొన్నారు. ఎవరు, ఎక్కడ, ఏ రంగంలో ఉద్యోగం పొందారనే పూర్తి వివరాలతో త్వరలోనే ఒక పోర్టల్ ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా తొలి తరం యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పించడమే తమ లక్ష్యమని పునరుద్ఘాటించారు.

**మౌలిక వసతుల్లో దూకుడు**

రాష్ట్ర సమగ్రాభివృద్ధికి మౌలిక సదుపాయాల కల్పనే కీలకమని ముఖ్యమంత్రి అన్నారు. హైవేల నిర్మాణంలో దేశంలోనే ఆంధ్రప్రదేశ్ రెండో స్థానంలో ఉందని, ప్రస్తుతం రాష్ట్రంలో రూ.1.5 లక్షల కోట్ల విలువైన పనులు జరుగుతున్నాయని తెలిపారు. స్థానిక అవసరాలు, ట్రాఫిక్ పరిస్థితులను బట్టి రోడ్ల నిర్మాణం చేపడుతున్నామన్నారు. రైల్వే రంగంలో రాష్ట్రంలో 145 రకాల పనులు పురోగతిలో ఉన్నాయని, హైదరాబాద్ బెంగళూరు, హైదరాబాద్ చెన్నై మధ్య హైస్పీడ్ ఎలివేటెడ్ కారిడార్ల ఏర్పాటుపై చర్చలు జరుగుతున్నాయని వెల్లడించారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే విశాఖపట్నం రైల్వే జోన్‌ను ప్రారంభించి, ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించామని గుర్తుచేశారు.

**పోర్టులు, ఎయిర్‌పోర్టులతో ఆర్థిక ప్రగతి**

లాజిస్టిక్స్ రంగంలో రూ.2.5 లక్షల కోట్ల పెట్టుబడులకు అవకాశం ఉందని చంద్రబాబు తెలిపారు. కార్గో రవాణాలో గుజరాత్ తర్వాత మన రాష్ట్రమే ఉందని, కొత్తగా రానున్న నాలుగు పోర్టుల నిర్మాణంతో ఈ సామర్థ్యం మరింత పెరుగుతుందని ధీమా వ్యక్తం చేశారు. పోర్టుల నిర్మాణానికి నిర్దిష్ట లక్ష్యాలు పెట్టుకుని పనిచేస్తున్నామని చెప్పారు. మత్స్యకారుల కోసం ఫిషింగ్ హార్బర్లు, ఫిష్ ల్యాండింగ్ కేంద్రాలు నిర్మిస్తున్నామని, జల రవాణా కోసం ఇన్‌లాండ్ మార్గాలను అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. విమానయాన రంగం గురించి మాట్లాడుతూ, భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయాన్ని 2026 ఆగస్టు నాటికి పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. ప్రయాణికుల డిమాండ్‌కు అనుగుణంగా రాష్ట్రంలోని ఇతర ఎయిర్‌పోర్టులలో టెర్మినళ్లు, రన్‌వేలను విస్తరిస్తామని ఆయన సభకు వివరించారు. నియోజకవర్గాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులపై ఎమ్మెల్యేలు ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన సూచించారు. దసరా ఉత్సవాల విషయంలో విజయవాడ నగరాన్ని దేశంలోనే ప్రఖ్యాతి గాంచిన కోల్‌కతా, మైసూరు నగరాల సరసన నిలబెడతామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. రాష్ట్ర పర్యాటక రంగంలో విజయవాడ దసరా వేడుకలను ఒక ముఖ్యమైన ఆకర్షణగా తీర్చిదిద్దుతామని, ఇందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని ఆయన స్పష్టం చేశారు.

## దసరా ఎఫెక్ట్... హైదరాబాద్‌విజయవాడ హైవేపై పెరిగిన రద్దీ

హైదరాబాద్, సెప్టెంబర్ 26 (భారత శక్తి) : దసరా పండుగ సెలవుల నేపథ్యంలో హైదరాబాద్ నగరం నుంచి ప్రజలు పెద్ద ఎత్తున తమ సొంతూళ్లకు పయనమయ్యారు. దీంతో హైదరాబాద్‌విజయవాడ జాతీయ రహదారిపై శుక్రవారం వాహనాల రద్దీ విపరీతంగా పెరిగింది. పండుగను కుటుంబ సభ్యులతో జరుపుకునేందుకు వెళ్తున్న ప్రయాణికులతో రహదారి కిక్కిరిసిపోయింది. ముఖ్యంగా యాదాద్రి భువనగిరి జిల్లాలోని పంతంగి టోల్ ప్లాజా వద్ద వాహనాలు కిలోమీటర్ల మేర బారులు తీరాయి. వాహనాలు నెమ్మదిగా కదలడంతో ప్రయాణ సమయం పెరిగిపోతోంది. చౌటుప్పల్, పెద్దకాపర్తి, చిట్యాల వంటి ప్రాంతాల్లోనూ అధిక రద్దీ కనిపిస్తోంది. సొంత కార్లు, ఇతర ప్రైవేట్ వాహనాల్లో ప్రజలు భారీగా బయలుదేరడమే ఈ రద్దీకి ప్రధాన కారణంగా కనిపిస్తోంది. మరోవైపు, నగరంలోని ప్రధాన బస్ స్టేషన్లు కూడా ప్రయాణికులతో కిటకిటలాడుతున్నాయి. పండుగ కోసం ప్రభుత్వం ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసినప్పటికీ, ప్రయాణికుల సంఖ్య అధికంగా ఉండటంతో బస్టాండ్లన్నీ జనంతో నిండిపోయాయి. సొంత వాహనాల్లో వెళ్లేవారు, బస్సుల్లో ప్రయాణించేవారితో హైదరాబాద్ నుంచి బయటకు వెళ్లే అన్ని మార్గాల్లోనూ పండుగ సందడితో పాటు ట్రాఫిక్ రద్దీ నెలకొంది.

## రాష్ట్ర హోదా కోసం లడఖ్‌లో అల్లర్లు.. సోనమ్ వాంగ్‌చుక్ అరెస్టు

లడఖ్, సెప్టెంబర్ 26 : లడఖ్ రాష్ట్రాన్ని సాధించేందుకు ఉద్యమిస్తున్న కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్‌ను పోలీసులు అరెస్టు చేశారు. లడఖ్‌లో చోటుచేసుకున్న అల్లర్లకు కారకుడిగా సోనమ్‌ను పేర్కొంటున్నారు. యువతను ఆయన రెచ్చగొట్టారని ఆరోపణలు ఉన్నాయి. రెండు రోజుల క్రితం వాంగ్‌చుక్ చేసిన ప్రకటనల వల్లే లేహ్ ప్రాంతంలో హింసాత్మక ఘటనలు చోటుచేసుకున్నాయని కేంద్ర ప్రభుత్వం ఒక ప్రకటనలో తెలిపింది. ప్రభుత్వ వర్గాల సమాచారం ప్రకారం, ఆయనపై బెయిలుకు అవకాశం లేని జాతీయ భద్రతా చట్టం (ఎన్‌ఎస్‌ఏ) కింద అభియోగాలు మోపారు. లడఖ్‌లో జరిగిన అల్లర్లలో నలుగురు మృతి చెందగా, సుమారు 90 మందికి పైగా గాయపడ్డారు. ఈ నేపథ్యంలో పోలీసులు ఆయనను అదుపులోకి తీసుకున్నారు. వాంగ్‌చుక్ రెచ్చగొట్టే వ్యాఖ్యలే ఈ ఘర్షణలకు కారణమని కేంద్ర హోంమంత్రిత్వ శాఖ ఒక ప్రకటన విడుదల చేసింది. 24 గంటలు గడవకముందే 'ది స్టూడెంట్స్ ఎడ్యుకేషనల్ అండ్ కల్చరల్ మూవ్‌మెంట్ ఆఫ్ లడఖ్' రిజిస్ట్రేషన్‌ను హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ రద్దు చేసింది. ఆ తర్వాత రోజే ఆయన అరెస్టు జరిగింది. మరోవైపు, లడఖ్ ఆందోళనలకు తానే కారణమని కేంద్ర హోంమంత్రిత్వ శాఖ పేర్కొనడాన్ని వాంగ్‌చుక్ ఖండించారు. అసలు సమస్యను పక్కనపెట్టి తనను బలిపశువును చేశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇది ఏమాత్రం సమంజసమైన నిర్ణయం కాదని ఆయన వ్యాఖ్యానించారు.

## ముఖ్యమంత్రి మహిళా రోజ్‌గార్ యోజన.. బటన్ నొక్కి నిధులు విడుదల చేసిన ప్రధాని మోదీ

ఢిల్లీ, సెప్టెంబర్ 26 (భారత శక్తి) : బీహార్‌లో మహిళా సాధికారతే లక్ష్యంగా ఎన్డీయే ప్రభుత్వం ఓ కొత్త పథకానికి శ్రీకారం చుట్టింది. 'ముఖ్యమంత్రి మహిళా రోజ్‌గార్ యోజన'ను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు వర్చువల్ విధానంలో ప్రారంభించారు. ఈ పథకం కింద తొలి దశలో రాష్ట్రవ్యాప్తంగా 75 లక్షల మంది మహిళల బ్యాంకు ఖాతాల్లోకి నేరుగా రూ. 10,000 చొప్పున జమ చేశారు. ఈ కార్యక్రమం ద్వారా ఒకేసారి మొత్తం రూ. 7,500 కోట్లను లబ్ధిదారులకు బదిలీ చేశారు. ఈ పథకం ప్రారంభోత్సవ కార్యక్రమం పాట్నాలో జరగ్గా, ప్రధాని మోదీ ఢిల్లీ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు. పాట్నాలోని కార్యక్రమంలో ముఖ్యమంత్రి నితీశ్ కుమార్, ఉప ముఖ్యమంత్రులు సామ్రాట్ చౌదరి, విజయ్ కుమార్ సిన్హా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ కొందరు లబ్ధిదారులతో ముచ్చటించారు. మహిళల సాధికారత కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇంత పెద్ద కార్యక్రమాన్ని చేపట్టడం అభినందనీయమని కొనియాడారు. గత పదేళ్లలో దేశవ్యాప్తంగా 30 కోట్లకు పైగా జన్ ధన్ ఖాతాలు తెరవడం వల్లే ఇప్పుడు ఎలాంటి అవినీతికి ఆస్కారం లేకుండా నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకి నిధులు జమ చేయగలుగుతున్నామని ప్రధాని మోదీ గుర్తుచేశారు. "ఒకప్పుడు కేంద్రం 100 రూపాయలు పంపిస్తే, ప్రజలకు చేరేసరికి 15 రూపాయలే మిగిలేవని ఓ మాజీ ప్రధాని చెప్పారు. కానీ ఈ రోజు, ప్రతి రూపాయి నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకి వెళుతోంది" అని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ మాట్లాడుతూ, మహిళల అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. "ఇప్పుడు అందించిన రూ. 10,000 సాయంతో వ్యాపారంలో రాణించిన మహిళలకు భవిష్యత్తులో రూ. 2 లక్షల వరకు ఆర్థిక సహాయం అందిస్తాం" అని ఆయన హామీ ఇచ్చారు. పంచాయతీరాజ్ సంస్థల్లో మహిళలకు 50% రిజర్వేషన్లు, కోటికి పైగా జీవికా దీదీలతో గ్రామీణ ప్రాంతాల్లో మహిళల జీవితాలను మార్చామని నితీశ్ కుమార్ వివరించారు. ఇదే సమయంలో ఆయన ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్‌పై పరోక్ష విమర్శలు చేశారు. 2005కు ముందు రాష్ట్రాన్ని పాలించిన వారు, పదవి పోగానే తమ భార్యను ముఖ్యమంత్రి కుర్చీలో కూర్చోబెట్టారని ఎద్దేవా చేశారు. మొత్తం 3.06 కోట్ల దరఖాస్తులు రాగా, తొలి దశలో 75 లక్షల మందిని ఎంపిక చేసినట్లు ఉప ముఖ్యమంత్రి సామ్రాట్ చౌదరి తెలిపారు. 2025లో బిహార్ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో, మహిళా ఓటర్లను ఆకట్టుకునేందుకు ఎన్డీయే ప్రభుత్వం ఈ భారీ పథకాన్ని ప్రారంభించడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది.

## రేపు దేశవ్యాప్తంగా బీఎస్ఎన్ఎల్ 4జీ సేవలు ప్రారంభం


హైదరాబాద్, సెప్టెంబర్ 26 (భారత శక్తి) : ప్రభుత్వ రంగ టెలికం సంస్థ బీఎస్ఎన్ఎల్ స్వదేశీ 4జీ సేవలు రేపు అందుబాటులోకి రానున్నాయి. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఈ సేవలను శనివారం ప్రారంభించనున్నారు. దీంతో దేశవ్యాప్తంగా ఈ సేవలు అందుబాటులోకి వస్తాయి. పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో ఈ 4జీ సేవలను అందుబాటులోకి తీసుకురావడం గమనార్హం. ఇది క్లౌడ్ ఆధారిత నెట్‌వర్క్ అని, భవిష్యత్ అవసరాలకు తగినట్లు 5జీకి సులువుగా అప్‌గ్రేడ్ అవ్వొచ్చని టెలికాం మంత్రి జ్యోతిరాదిత్య సింధియా తెలిపారు. సెప్టెంబర్ 27న బీఎస్ఎన్ఎల్ 4జీ సేవలను దేశవ్యాప్తంగా సుమారు 98 వేల సైట్లలో అందుబాటులోకి తీసుకురానున్నట్లు మంత్రి వెల్లడించారు. పలు రాష్ట్రాల్లో ఒకేసారి ప్రారంభోత్సవం జరగనుందని ఆయన తెలిపారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఒడిశాలోని జార్సుగూడా నుంచి ఈ నెట్‌వర్క్‌ను ఆవిష్కరించనున్నారు. గౌహతిలో జరిగే కార్యక్రమంలో మంత్రి జ్యోతిరాదిత్య సింధియా పాల్గొంటారు.

## వర్క్ ఫ్రమ్ హోమ్ ఇవ్వండి.. హైదరాబాద్ ఐటీ కంపెనీలకు పోలీసుల సూచన

హైదరాబాద్, సెప్టెంబర్ 26 (భారత శక్తి) : బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో హైదరాబాద్ నగరాన్ని భారీ వర్షం ముంచెత్తింది. నిన్న రాత్రి నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న కుండపోత వానకు నగర జీవనం స్తంభించిపోయింది. ఈ నేపథ్యంలో హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు నగరంలోని ఐటీ కంపెనీలకు కీలక సూచనలు జారీ చేశారు. భారీ వర్షాల కారణంగా నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా ఉద్యోగులకు 'వర్క్ ఫ్రమ్ హోమ్' ప్రకటించాలని కోరారు. నగరంలోని అమీర్‌పేట్, కూకట్‌పల్లి, మియాపూర్, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, పంజాగుట్టతో పాటు సికింద్రాబాద్, ఉప్పల్, ఎల్బీనగర్, దిల్‌సుఖ్‌నగర్, ఖైరతాబాద్ వంటి అన్ని ప్రధాన ప్రాంతాల్లోనూ ఏకధాటిగా వర్షం కురుస్తోంది. దీంతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. ప్రధాన రహదారులన్నీ చెరువులను తలపిస్తుండటంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. పలుచోట్ల కిలోమీటర్ల మేర ట్రాఫిక్ నిలిచిపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ పరిస్థితుల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు హెచ్చరించారు. అత్యవసర పనులు ఉంటే తప్ప ఎవరూ ఇళ్ల నుంచి బయటకు రావొద్దని విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా ఐటీ కారిడార్లలో ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు కంపెనీలు సహకరించాలని, ఉద్యోగులకు ఇంటి నుంచి పనిచేసే వెసులుబాటు కల్పించాలని తెలిపారు. ఉత్తర, మధ్య బంగాళాఖాతంలో అల్పపీడనం కేంద్రీకృతమవడం వల్లే తెలంగాణ వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు పడుతున్నాయని వాతావరణ శాఖ వెల్లడించింది.

## జూబ్లీహిల్స్‌లో మనం భారీ మెజార్టీతో గెలుపొందే అవకాశం: కేసీఆర్

హైదరాబాద్, సెప్టెంబర్ 26 (భారత శక్తి) : త్వరలో జరగనున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భారీ మెజార్టీతో విజయం సాధించే అవకాశాలున్నాయని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అన్నారు. అన్ని నివేదికలు పార్టీకి అనుకూలంగా ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. శుక్రవారం ఎర్రవెల్లిలోని తన వ్యవసాయ క్షేత్రంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రులు హరీశ్ రావు, మహమూద్ అలీ, సబితా ఇంద్రారెడ్డి, పద్మారావు గౌడ్‌తో పాటు పలువురు నాయకులతో ఆయన సమావేశమయ్యారు. జూబ్లీహిల్స్‌లో ప్రతి అంశం పార్టీకి అనుకూలంగా ఉందని నివేదికలు సూచిస్తున్నాయని ఆయన అన్నారు. క్షేత్రస్థాయిలో కిందిస్థాయి కార్యకర్తలను అప్రమత్తం చేసి, ఓటర్లలో అవగాహన కల్పించాలని సూచించారు. ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమై ప్రజల విశ్వాసం కోల్పోయిందని కేసీఆర్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పేందుకు జూబ్లీహిల్స్ ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆయన అన్నారు. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో పార్టీ శ్రేణులను సమాయత్తం చేయాలని ఆయన సూచించారు.





## బడంగ్ పేట్ మున్సిపల్ కార్యాలయంలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు..

* **కార్యక్రమంలో పాల్గొన్న కమిషనర్ పీ. సరస్వతి.. ఇతర సిబ్బంది..**

బడంగ్పేట్, సెప్టెంబర్ 26 (భారత శక్తి) : బడంగ్ పేట్ నగరపాలక సంస్థ కార్యాలయంలో శుక్రవారం రోజు చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా బడంగ్ పేట్ నగర పాలక సంస్థ కార్యాలయంలో కమిషనర్ పీ. సరస్వతి చేతులమీదుగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు జరిగాయి.. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ జాన్ కృపాకర్, మేనేజర్ శ్రీధర్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ మమతా, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ గ్రాండ్ సక్సెస్

ఎల్బీనగర్, సెప్టెంబర్ 26 (భారత శక్తి): ప్రభుత్వ జూనియర్ కళాశాల సరూర్ నగర్ (రంగారెడ్డి జిల్లా)లో ఇంటర్ విద్యా సంచాలకుడు కృష్ణ ఆదిత్య ఆదేశానుసారంతో మెగా పేరెంట్స్ టీచర్ మీటింగ్ శుక్రవారం భారీ ఎత్తున నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ (సీఓఈ) జయప్రద భాయ్, రంగారెడ్డి జిల్లా ఇంటర్మీడియట్ విద్య పర్యవేక్షణ అధికారి వెంక్యా నాయక్ విచ్చేసి మేగా పేరెంట్ టీచర్ మీటింగ్ లో పాల్గొని పలు సూచనలు/సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో తల్లిదండ్రులు హాజరై, ప్రధాన ఆచార్యుల కళాశాల నిర్వహణ తీరును, ఉపన్యాసకుల బోధన పద్ధతులను అభినందించి, ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు. ఈ కార్యక్రమం కోసం ఎంతో సమయం వెచ్చించి, ప్రతి విద్యార్థి తల్లిదండ్రులతో ఇంటరాక్ట్ అయిన సిఓఇకి ప్రభుత్వ కాలేజీ ప్రిన్సిపాల్ అనురాధ, అధ్యాపక బృందం ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. తదుపరి కళాశాల మైదానంలో విద్యార్థిని విద్యార్థులతో, వారి తల్లిదండ్రులతో కలిసి ఉపాధ్యాయ బృందం బతుకమ్మ పండుగను ఆటపాటలతో ఉత్సాహంగా జరుపుకున్నారు.

# రోడ్లపై పరుగులు తీస్తున్న దోపిడీ చక్రాలు..

- సామాన్యుల గుండెల్లో రగులుతున్న ఆవేదనా మంటలు
- పూర్తిగా విఫలమవుతున్న ప్రభుత్వ రవాణా వ్యవస్థ
- ప్రజా రవాణా వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్న దౌర్భాగ్యం
- పండుగల సీజన్ మొదలైంది.. ప్రజలు దోపిడీకి బలౌతున్నారు
- ప్రైవేట్ ట్రావెల్ యాజమాన్యంతో అంటకాగుతున్న ప్రభుత్వ యంత్రాంగం
- ప్రైవేట్ ట్రావెల్స్ లో వంద రూపాయల టికెట్ 500 వందల పైమాటే
- పూర్తిగా బద్రతాప్రమాణాలను పాటించని వైనం
- తరచుగా ప్రమాదాలకు గురౌతున్న ప్రవేట్ వాహనాలు
- అమాయకుల ప్రాణాలంటే ప్రభుత్వానికి, ప్రైవేట్ యాజమాన్యాలకు లెక్క లేదు
- ప్రైవేట్ లో పెరిగిన వ్యాపార దాహం.. అధికారుల్లో అక్రమార్జన దాహం
- ఏకంగా ఆర్.టి.సి.ని ప్రైవేట్ పరం చేసే కుట్ర జరుగుతోందా..?
- వందల కోట్ల విలువైన ఆర్.టి.సి. ఆస్థులను అమ్ముకునే భయంకర వ్యూహం..
- ప్రభుత్వ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ప్రజానీకం..
- ప్రైవేట్ ట్రావెల్స్ దోపిడీపై పోరాటం సాగిస్తోంది " ఫోరం ఫర్ యాంటీ కరప్షన్ అండ్ హ్యూమన్ రైట్స్ సంస్థ "..



**(స్పెషల్ కరస్పాండెంట్)**

హైదరాబాద్, సెప్టెంబర్ 26 (భారత శక్తి) : ఈరోజుల్లో నగరాలనుంచి గ్రామాల దాకా ప్రయాణం ప్రజల జీవితంలో భాగమైపోయింది. అయితే ప్రజా రవాణా వ్యవస్థ బలహీనపడటంతో, ఆ అవసరాన్ని ప్రైవేట్ ట్రావెల్స్ సంస్థలు తమ వ్యాపార దాహంతో వినియోగించుకుంటున్నాయి. ప్రయాణికుల అవసరాలను కాకుండా లాభాలను మాత్రమే లక్ష్యంగా పెట్టుకుని పనిచేస్తున్న ఈ సంస్థలు, కొన్నిసార్లు చట్టాలను కూడా తుంగలో తొక్కుతూ సామాన్యుడిని దోచుకుంటున్నాయి అన్నది వాస్తవం..

*** ప్రభుత్వ రవాణా వ్యవస్థ బలహీనమైపోయింది :**

ప్రభుత్వ బస్సు సంస్థలు అంటే ఆర్.టి.సి. లాంటివి ఒకప్పుడు ప్రజల కోసం చవకగా, సురక్షితంగా సేవలందించేవి. కానీ ఇప్పుడు అవి పలు కారణాలతో బలహీనమయ్యాయి.. ఎప్పుడు చూసినా నష్టాల్లో ఆర్.టి.సి. అనే మార్థాలు వినిపిస్తూ ఉంటాయి.. కాగా ప్రభుత్వాలు సరిపడ నిధులు కేటాయించకపోవడం వల్ల వాహనాలు పాతబడి పోయాయి, సాంకేతిక సదుపాయాలు వెనుకబడ్డాయి.

ఇక డ్రైవర్లు, కండక్టర్లు తక్కువగా ఉండటం వల్ల ప్రయాణ రూట్లు తగ్గిపోయాయి. దీనికి తోడు అవినీతి, లంచాలు తీసుకుని అక్రమ నియామకాలు, ఆడిటింగ్ లోపాలు తదితరాలు సంస్థల ఆర్థిక పరిస్థితిని మరింత క్షీణింపజేశాయి. మరీ ముఖ్యంగా రాక్షస రాజకీయ ప్రభావంతో ప్రభుత్వాలు ఆర్.టి.సి. లో ప్రైవేట్ వాహనాల కొనుగోలుకు మార్గం సుగమం చేస్తూ ఉద్దేశపూర్వకంగా బలహీనపరిచాయి.



*** ప్రైవేట్ ట్రావెల్స్ పెరుగుదల :**

ఈ రకంగా ప్రభుత్వ రవాణా వెనుకబడిన క్రమంలో, ప్రైవేట్ ట్రావెల్స్ వాహనాలు మార్కెట్‌లో దూసుకుపోయాయి. కానీ ఇవి ప్రజా సేవ కంటే లాభాల కోసం పరిగెడుతున్న వ్యాపార యంత్రాలు మాత్రమే.

ప్రైవేట్ రంగ దోపిడీ పలురకాలుగా ఉంటుంది.. పండుగలు, సెలవులు, వారాంతాలు వచ్చినప్పుడు సాధారణ టికెట్ రేటుకు 3-5 రెట్లు వసూలు చేస్తున్నారు. ఆన్‌లైన్ టికెటింగ్ ప్లాట్‌ఫార్మ్‌లలో తప్పుడు సీట్లు చూపించి, చివరి నిమిషంలో వాహనాలను మార్చడం జరుగుతోంది. ఇదిలా ఉంటే అనేక వాహనాలు పర్మిట్ లేకుండా నడుస్తున్నాయి. ప్రమాదం జరిగినప్పుడు బాధ్యత వహించడానికి ఎవరూ ముందుకు రావడం లేదు. చట్టం నిర్దేశించిన రేట్లను ఉల్లంఘించి తమ ఇష్టం వచ్చినట్లుగా ధరలు నిర్ణయిస్తున్నారు.

అంతే కాదు వాహనాల పరిస్థితి దారుణంగా ఉండడం జరుగుతోంది.. డ్రైవర్ల నిర్లక్ష్యం, భద్రతా ప్రమాణాలు లేకపోవడం వంటి సమస్యలు విస్తృతంగా ఉన్నాయి. ప్రైవేట్ బస్సుల నిర్లక్ష్య డ్రైవింగ్ వల్ల దేశవ్యాప్తంగా రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్నాయి. తగిన భద్రతా ప్రమాణాలు లేకపోవడం, అతివేగం, డ్రైవర్లకు తగిన విశ్రాంతి ఇవ్వకపోవడం వంటి కారణాల వల్ల ప్రయాణికుల ప్రాణాలు ప్రమాదంలో పడుతున్నాయి. కానీ ఇలాంటి ఘటనల్లో బాధ్యత ఎవరు వహించాలో స్పష్టంగా ఉండదు.. ట్రావెల్స్ యజమానులు తప్పించుకుంటారు, ప్రభుత్వం మాత్రం పక్కన నిలబడుతుంది.

*** ప్రభుత్వ నిర్లక్ష్యం కొట్టొచ్చినట్టుగా కనిపిస్తోంది**

**నియంత్రణ లేకుండా దోపిడీ జరుగుతోంది :**

ప్రైవేట్ ట్రావెల్స్ నియంత్రణ కోసం పలు చట్టాలు ఉన్నప్పటికీ వాటి అమలు మాత్రం చాలా బలహీనంగా ఉంది. ఎందుకంటే ప్రైవేట్ యాజమాన్యాలతో రాజకీయ పెద్దల సంబంధాలు కొనసాగుతున్నాయి.. మరీ ముఖ్యంగా ఎంతోమంది రాజకీయ పెద్దలే ప్రైవేట్ బస్సులను నడుపుతున్నారు.. ప్రభుత్వంలో భాగస్వాములు అవడం వల్ల చట్టాలు, నిబంధనలు వీళ్ళు పాటించడం లేదు.. అలాగే సంబంధిత అధికారులను సైతం కొనేస్తున్నారు.. దీంతో ట్రాన్స్‌పోర్ట్ శాఖ సకాలంలో తనిఖీలు చేయడం లేదు. అవినీతి అలవాటుపడ్డ అధికారులు అనుమతులు సులభంగా ఇచ్చేస్తున్నారు.. ఇంకా ఎవరైనా ఎదురుదిరిగి ప్రశ్నిస్తే దాడులకు కూడా వెనుకాడటం లేదు..

దీనికి తోడు ప్రయాణికుల ఫిర్యాదులను పట్టించుకునే వ్యవస్థ అనేది అసలు లేదు. దీంతో ప్రైవేట్ ఆపరేటర్లు "మనమే చట్టం" అన్నట్టుగా వ్యవహరిస్తున్నారు. ఈ వ్యవహారం ప్రజలపై తీవ్రమైన ప్రభావం చూపుతోంది.. నేరుగా సామాన్యుడిపైనే పడుతోంది..

ఎలాగ అంటే చవకగా ప్రయాణం సాధ్యం కావడం లేదు.. సురక్షితం లేకుండా ఉన్న పరిస్థితుల్లో ప్రయాణం కొనసాగించి రావడం..

గ్రామీణ, దూర ప్రాంతాలకు రవాణా అందుబాటులో లేకపోవడం.. విద్యార్థులు, కార్మికులు, చిన్న వ్యాపారులపై ఆర్థిక భారాలు పెరగడం

*** పరిష్కార మార్గాలు లేవా అంటే ఉన్నాయి :**

ముఖ్యంగా ప్రజా రవాణా పునరుద్ధరణ జరగాలి.. ఆర్.టి.సి. లకు నిధుల మంజూరు చేసి ఆధునీకరించడం. గ్రామీణ ప్రాంతాల వరకు విస్తృత రవాణా నెట్‌వర్క్ ఏర్పాటు చేయాలి.. ప్రైవేట్ వాహనాలపై కఠిన నియంత్రణ, రేట్లపై పర్యవేక్షణ జరగాలి.. ప్రయాణికుల హక్కుల కోసం ప్రత్యేక చట్టాలు, ఫిర్యాదు వ్యవస్థ ఏర్పాటు జరగాలి.. పబ్లిక్, ప్రైవేట్ భాగస్వామ్యాన్ని కేవలం ప్రజా ప్రయోజనాలకే పరిమితం చేయాలి..

ఎందుకంటే ప్రభుత్వ రవాణా వ్యవస్థ బలహీనంగా ఉండటం వల్ల ప్రజల హక్కులపై దాడి జరుగుతోంది.. రవాణా వ్యాపార మాఫియా రెచ్చిపోతోంది.. ప్రజల కనీస అవసరమైన రవాణా సదుపాయాన్ని ఆసరాగా చేసుకుని దోపిడీ జరుగుతోంది.. ప్రజలకు అందుబాటు,



భద్రత, న్యాయమైన ధరలు కల్పించడం ప్రభుత్వ బాధ్యత. అది జరగకపోతే, రోడ్లపై పరిగెడుతున్న ఈ బస్సులు కేవలం చక్రాలమీద తిరిగే లాభ యంత్రాలు మాత్రమే అవుతాయి అని మేధావులు వాపోతున్నారు..

పైగా ఆర్.టి.సి. కి సంబంధించిన కోట్లవిలువైన స్థిరాస్తులపై ప్రభుత్వ, రాజకీయ కీచకుల కన్ను పడిందని, ఆ ఆస్తులను కొల్లగొట్టడంకోసం సంస్థను ప్రైవేట్ పరం చేస్తే సులువు అవుతుందనే కుట్రలు ప్రభుత్వాలు చేస్తున్నాయని విశ్లేషకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.. ఇప్పటికే ఇలాంటి చర్యలు జరిగిన దాఖలాలు ఉన్నాయి.. ఆర్.టి.సి. కి సంబంధించిన ఆస్థులను ప్రైవేట్ వాళ్లకి కారు చౌకగా అప్పగించిన దుశ్చర్యలు కూడా చూశాం.. ఇక మీదట ఇలాంటివి జరగకూడదని, కృంగిపోయిన ఆర్.టి.సి. జవసత్వాలను తిరిగి తీసుకురావాలని.. అదే విధంగా ప్రైవేట్ ట్రావెల్స్ మాఫియాను కూకటివేళ్లతో సహా పెకిలించి వేయాలని, ఆర్.టి.సి.కి సంబంధించిన కోట్ల విలువైన ఆస్థులను పరిరక్షించాలని కోరుతూ ఒక ఉద్యమానికి పూనుకుంది " ఫోరం ఫర్ యాంటీ కరప్షన్ అండ్ హ్యూమన్ రైట్స్ సంస్థ "..





## మహిళా బ్లూ కోల్ట్స్ పోలీసుల సేవలు ప్రారంభం

*** లాంఛనంగా ప్రారంభించిన సిపి గౌస్ అలం**

కరీంనగర్, సెప్టెంబర్ 26 (భారత శక్తి): మహిళా పోలీసుల భాగస్వామ్యాన్ని పెంచే ముఖ్య ఉద్దేశ్యంతో చేపట్టిన ఈ కార్యక్రమంలో, పోలీసు కమీషనర్ జెండా ఊపి బ్లూ కోల్ట్స్ విధులను కరీంనగర్ పోలీస్ కమిషన్ గౌస్ అలం శుక్రవారం లాంఛనంగా ప్రారంభించారు. ఎంపిక చేసిన మహిళా పోలీసులకు ప్రభుత్వ స్కూటీలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో మహిళా పోలీసుల పాత్ర అత్యంత కీలకంగా మారుతోందని తెలిపారు. వీరు బ్లూ కోల్ట్స్ సేవల్లో భాగస్వామ్యం కావడం ద్వారా, వారు బీట్ పెట్రోలింగ్, వాహన తనిఖీలు, డయల్ 100 కాల్స్ అటెండ్ చేయడం వంటి విధులను మరింత వేగంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. కరీంనగర్ కమీషనరేట్ వ్యాప్తంగా త్వరలోనే అన్ని ప్రాంతాలలో మహిళా బ్లూ కోల్ట్స్ పోలీసుల సేవలు అందుబాటులోకి రానున్నాయని సీపీ వెల్లడించారు. మహిళల భద్రతకు, ప్రజలకు మరింత చేరువగా పోలీసులు ఉండటానికి ఈ సేవలు ఎంతగానో ఉపయోగపడతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కమీషనరేట్ లో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు తెలంగాణ వీర వనిత, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు కరీంనగర్ పోలీసు కమీషనరేట్ కార్యాలయములో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కరీంనగర్ కమిషనరేట్ కేంద్రంలోని అస్త్ర కన్వెన్షన్ హాలు నందు ఏర్పాటు చేసిన చాకలి ఐలమ్మ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భముగా సీపీ మాట్లాడుతూ నిరంకుశంగా వ్యవహరించిన రజాకార్లకు, జమీందార్లకు, దొరలకు వ్యతిరేఖంగా మొక్కవోని ధైర్యంతో ఐలమ్మ ఎదిరించిన తీరు అందరికీ ఆదర్శమని ఆమె చేసిన పోరాటాలను కొనియాడారు. ఈ సమావేశంలో అడిషనల్ డీసీపీలు వెంకటరమణ, ఏసీపీలు మాధవి, యాదగిరిస్వామి, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి

సంగారెడ్డి, సెప్టెంబర్ 26 (భారత శక్తి ప్రతినిధి) : సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరువు సాకి చెరువు ఆవరణలో చాకలి ఐలమ్మ జయంతి నిర్వహించారు. అనంతరం బిఆర్ఎస్ పార్టీ నాయకులు, ఎం డి ఆర్ ఫౌండేషన్ కోఫౌండర్ మాదిరి పృథ్వీరాజ్ ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రిథ్వీరాజ్ మాట్లాడుతూ చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి సమాజంలో ఎప్పటికీ నిలిచిపోతుంది. రైతాంగం, కూలీలు, బలహీన వర్గాల కోసం ఆమె చేసిన త్యాగాలు స్ఫూర్తిదాయకం. యువతరం ఆమె ఆలోచనలతో ముందుకు సాగితేనే సమాజంలో నిజమైన సమానత్వం, న్యాయం సాధ్యమవుతుంది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, గ్రామ పెద్దలు పాల్గొని చాకలి ఐలమ్మ జ్ఞాపకాలను స్మరించుకున్నారు.



Printed, Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publications, Printed and Published from Sri Muktheswara Publications, Plot No.31, Road No.5, Mallikarjunanagar Colony, Sagar Ring Road Bairamalguda,Hyderabad - 500079, Telangana. Tel: 040-24044446, Fax: 040-24054446, Cell: 9440265569 Email: bharathasakti@gmail.com, RNI No. APTEL/2006/17880, Editor: Kesaram Penta Reddy.